ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 101 పేజీలు: 10+4 వెల: 6.50




# ఉగ్రవాదుల్ని ఊడ్చేశాం

## వారు ఊహించని దెబ్బకొట్టాం

## సైన్యానికి నా సెల్యూట్



మన త్రివిధ దళాలు ఎప్పుడూ సర్వసన్నద్ధం

ఇది యుద్ధాలకు, ఉగ్రవాదానికి కాలం కాదు..

మహిళల సిందూర రక్షణే 'ఆపరేషన్ సిందూర్'

పాక్ క్షిపణులు భారత్‌లోకి రాలేకపోయాయి

ఉగ్ర అంశంపైనే పాక్‌తో చర్చలు

**జాతినుద్దేశించిన ప్రసంగంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, మే 12:** ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనివిధంగా భారత సైన్యం దెబ్బతీసిందని, భారత మహిళల నుదుట సింధూరాన్ని దూరంచేస్తే మూల్యం ఎలా ఉంటుందో కూడా వారికి తెలిసొచ్చేలా చేసామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారత్‌పాక్‌లమధ్య కాల్పుల విరమణ అనంతరంసోమవారం ఉదయంనుంచి విస్తృత స్థాయిలో రక్షణరంగ సమీక్షలునిర్వహించిన ప్రధానిమోడీ రాత్రి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సింధూర్ అనేది ఒక ఆపరేషన్ కంటే మన భారత మహిళల ఆవేదన అని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని వీడకపోతే పాకిస్తాన్‌కు మనుగడ అనేదే ఉండదని, ఉగ్రవాదులు భవిష్యత్తులో దాడిచేస్తే ఆపరేషన్ సింధూర్‌కు రెట్టింపుస్థాయిలో జవాబిస్తామని హెచ్చరించారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా తుద ముట్టిస్తామన్నారు. అణ్వాయుధాలను బూచిగా చూపించి ఉగ్రకార్యకలాపాలకు పాల్పడతామంటే సహించేదిలేదని, సమూలంగా పెకలించివేస్తామన్నారు. భారత్‌నిర్ణయాలకు అనుగుణంగానే పాకిస్థాన్‌తో చర్చలుంటాయని ఆయన స్పష్టంచేసారు. పాకిస్థాన్‌తో చర్చలు అంటూ జరిగితే కేవలంఉగ్రవాదంపైనే ఉంటాయని ప్రధానిమోడీ స్పష్టం చేసారు.గడచిన నాలుగురోజులుగా మన సైన్యం సామర్థ్యాన్ని మనం చూసామని, నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్ర సాంకేతిక సామర్థ్యాన్ని దేశంచూసిందని మనదేశ అసమాన వీరత్వం ప్రదర్శించిందని మోడీ ఈసందర్భంగా వారికి శెల్యూట్‌చేసారు. పహల్గాంలో ఉగ్రవాదులు మతంపేరు అడిగి మరీ కుటుంబసభ్యులముందే, భర్తలను దారుణంగా కాల్చిచంపారని, వ్యక్తిగతంగా ఇదితనకెంతో బాధాకరం అనిపించిందని అన్నారు. చనిపోయిన ఉగ్రవాదులనుచూసి పాకిస్థాన్ అధికారులు కన్నీళ్లుపెట్టుకోవడంమనం

>>2

## పాకిస్థాన్‌తో 'హాట్'లైన్..

### కాల్పుల విరమణపై చర్చించిన ఉభయ డిజిఎంఒలు



**న్యూఢిల్లీ, మే 12:** భారత్-పాకిస్థాన్ దేశాల డీజీఎంవోల చర్చలు ముగిశాయి. రెండు దేశాల డీజీఎంవోలు హాట్‌లైన్ ద్వారా చర్చలు జరిపారు. వాస్తవానికి ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం డీజీఎంవోలు ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉంది. కానీ అనివార్యంగా చర్చలను

>>2



## మళ్లీ ఉల్లంఘన

### జమ్ము సరిహద్దుల్లో రాత్రి కాల్పులు జరిపిన పాక్


### డ్రోన్లను కూల్చివేసిన భద్రతాదళాలు

### జలంధర్, ఫిరోజ్‌పూర్‌లో బ్లాకౌట్

**న్యూఢిల్లీ, మే 12:** కాల్పుల విరమణ ఉల్లంఘనను పాకిస్థాన్‌నిస్సిగ్గుగా ఉల్లంఘించింది. రెండుదేశాల డిజిఎంఒల చర్చల అనంతరం కూడా పాకిస్తాన్ ఈ నిర్వాకానికి పాల్పడింది. రెండురోజులపాటు తీవ్రస్థాయి దాడులు చవిచూసిన తర్వాతకూడా పాక్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. జమ్ముకాశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖ

>>2

## భారత్, పాక్ అణుయుద్ధాన్ని నేనే ఆపా..



### అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, మే 12:** భారత్ పాకిస్థాన్‌లమధ్య అణుయుద్ధాన్ని తానే ఆపానని, అణుయుద్ధంజరిగి ఉంటే లక్షలాదిమందిప్రాణాలు కోల్పోయేవారని అమెరికా అధ్యక్షుడుడొనాల్డ్‌ట్రంప్ పేర్కొన్నారు. అందుకే తాను అణుయుద్ధాన్ని ఆపేలా భారత్ పాక్‌లపై ఒత్తిడి తెచ్చానన్నారు. యుద్ధం కొనసాగిస్తామంటే మీతో వ్యాపారంచేయనని చెప్పానన్నారు. దీనితో రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని దాయాది దేశాలు కాల్పుల విరమణ క్రెడిట్ నాదే అని ట్రంప్ వ్యాఖ్యలు చేసారు. అంతేకాకుండా యుద్ధం విషయంలోప్రస్తుతం భారత్‌తో చర్చలు జరుపుతున్నట్లు ట్రంప్ చెప్పారు. త్వరలో పాక్‌తోకూడా మాట్లాడతానని వివరించారు. కాల్పుల విరమణపరంగా గతంలో ఎన్నడూ వాణిజ్య అంశాలనను ప్రస్తావించిన దాఖలాలు లేవని, తాను మాత్రమే వాణిజ్యం ప్రాతిపదికగా కాల్పుల విరమణకు ఒత్తిడితెచ్చానని ట్రంప్ అన్నారు.



## నాలుగు రోజులు వర్ష సూచన

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే రెండో రోజు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్,

>>2

# మరిన్ని ప్రపంచస్థాయి ఈవెంట్లు

## మిస్‌వరల్డ్ తరహాలో భారీగా నిర్వహణకు ప్లాన్

## జిసిసి హబ్‌గా మారిన హైదరాబాద్

## రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

## సొనాటా సాఫ్ట్‌వేర్‌సెంటర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నానక్ రామ్ గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరు పొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని, ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లను తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందన్నారు. ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు.హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని పిలుపిస్తూ.. మన విజయాలను ప్రపంచానికి చూపాలని సిఎం కోరారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెసిఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు.డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు.దేశీయంగా,అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం పోలీసింగ్, శాంతి భద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్‌గా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 66 లక్షల మంది మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత,

>>2




సోమవారం హైదరాబాద్‌లో సొనాటా సాఫ్ట్‌వేర్ సెంటర్‌ను ప్రారంచిన అనంతరం ప్రసంగిస్తున్న సిఎం రేవంత్



## ఢిల్లీలో పివి విగ్రహం త్వరలో..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** దివంగత మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు విగ్రహాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేయనున్నారు. పివి నరసింహారావు విగ్రహ ఏర్పాటు ప్రతిపాదనకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ కీలక ఆమోదం తెలిపింది. ఇక కేంద్రం నిర్ణయమే తరువాయిగా మారింది. తెలంగాణ భవన్‌లో పీవీ విగ్రహం ఏర్పాటుకు న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదన చేసింది. ఇటీవల జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ ఆమోదం తెలిపింది. ఎన్డీఎంసీ ప్రతిపాదన మేరకు తెలంగాణ భవన్‌లోని విగ్రహ ఏర్పాటు ప్రతిపాదిత స్థలంలో తగు ఏర్పాట్లకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ పలు సూచనలు చేసింది. ఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రస్తుతం తెలంగాణ భవన్ ఆంధ్రభవన్‌తో కలిసి ఉన్నందున ఇక్కడ ఏర్పాటు సాధ్యం

>>2

# ధాన్యం కొనుగోళ్లలో రైతు కన్నీళ్లు..



## అటు సివిల్ సప్లయ్ జాప్యం

## ఇటు అకాల వర్షం హెచ్చరికలు

## ఆలస్యంగా ట్రాక్‌షీట్ తయారు

## ఖాతాల్లో జమకాని నగదు

## అనిశ్చితిలో తల్లడిల్లుతున్న అన్నదాతలు

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు జాప్యంగా ఒక ప్రహసనంగా కొనసాగుతోన్నది. మరో వైపు అకాలవర్షం హెచ్చరికలతో అన్నదాతలు అనిశ్చితికి గురవుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ట్రాక్‌షీట్ తయారీ,సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఒపిఎంస్ పోర్టల్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు, మిల్లుకు వెళ్లిన ధాన్యం దించుకోవటం వంటి కీలక అంశాలు జాప్యం కొనసాగుతోంది. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో కనిష్ఠ మద్దతు ధరను జమ చేస్తున్నామని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వోత్కర్షలు చెప్పుకొంటున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉంది. మిల్లుల వద్ద హమాలీల కొరతతో పాటు అన్నదాతలు అనేక "అత్తింటిఆరళ్లు" ఎదుర్కొంటున్నారు. కొనుగోళ్ల చివరి దశకు చేరుకున్న ఈ క్రమంలో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ వ్యాప్తంగా 3,32,347 రైతులు మే 3వ తేది వరకు 28.58లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు విక్రయానికి తీసుకొచ్చారు. ఇందులో సన్నాలు 10.32లక్షల మెట్రిక్‌టన్నులు, దొడ్డురకం 14.11వేలు సేకరించారు. కానీ మిల్లు వద్ద హమాలీలు కొరత కారణంగా రైతులు కొనుగోలు కోసం ఎంత సేపు పడిగాపులు కాసారో ఇప్పుడు మిల్లుల వద్ద దిగుమతి కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. మిల్లు వద్ద హామాలికి క్వింటాకు రూ.5 ఇస్తుండటంతో వారు మిల్లుల వద్ద పనిచేయడం లేదు. కొనుగోలు కేంద్రం వద్ద హమాలీకి క్వింటా లారీలోకి ఎక్కిస్తే రూ.14 నుంచి రూ.15 చెల్లిస్తున్నారు. దీంతో హమాలీలు జిల్లా సరిహద్దులు దాటుకొనైనా ధాన్యం కొనుగోళ్ల వద్దకు వెళ్తున్నారు. దీంతో లారీల్లోంచి ధాన్యం మిల్లుల వద్ద ఆన్ లోడింగ్ ఆలస్యమవుతోంది. ఇది సదరు మిల్లరు ట్రక్ట్ షీట్ తయారీపై పడుతోంది. కాంటా వేశాక మిల్లుకు తరలించటంలో ఆలస్యం,ఆన్‌లోడింగ్ జాప్యం జరుగుతున్నాయి.

>>2

## సరస్వతి పుష్కరాలకు సర్వం సిద్ధం

**హైదరబాద్,మే 12,ప్రభాతవార్త:** నదులను దేవతలుగా భావించి, పూజించే సంస్కృతి మన దేశానిది మన జీవఅవసరాలను తీర్చే నదులకు కృతజ్ఞతలు తెలుపుకొనే సాంప్రదాయాన్ని పుష్కరాల రూపంలో పూర్వికులు నిర్దేశించారు. తదనుగుణంగా ఒక్కొక్క రాశిలో బృహస్పతి ప్రవేశించినప్పుడు.. ఒక్కొక్క నదికి పుష్కరాలు జరుగుతాయి. పన్నెండు ప్రధాన నదులకు.. పన్నెండేళ్లకు ఒక్కసారి పుష్కరాలు వస్తాయి.ఆ పుష్కర నదుల్లో సరస్వతి ఒకటి. మిగిలిన నదుల్లా కాకుండా అంతర్వాహినిగా ప్రవహించడం ఈ నది యెక్క ప్రత్యేకత, రుగ్వేదం, పురాణాల్లో సరస్వతీ నది ప్రస్తావన ప్రముఖంగా ఉంది. పవిత్రమైన సప్తనదుల్లోనూ సరస్వతికి విశిష్టస్థానం ఉంది. అందుకే, స్నానం చేసినప్పుడు... గంగే చయమునే చైవ గోదావరీ సరస్వతీ నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు... అంటూ ఈ నదులను తలచుకోవడం పుణ్యప్రదమని చెప్పారు పెద్దలు. బృహస్పతి మిధున రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఈనెల 15 నుంచి 26 వరకూ

>>2

## ఆర్టీఐ కమిషనర్లుగా శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, భూపాల్, అయోధ్యరెడ్డి నియామకం

2



సోమవారం నాగార్జునసాగర్ తీరాన బుద్ధవనాన్ని సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారుల బృందం

## బుద్ధవనంలో వరల్డ్ 'మిస్'లు

### గట్టి భద్రత మధ్య విహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** తెలంగాణ రాజధాని హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న ఆసియా దేశాలకు చెందిన 22 మంది కంటెస్టెంట్స్ బృందం సోమవారం నల్గొండ జిల్లా బుద్ధ వనాన్ని సందర్శించింది.ప్రపంచ సుందరీమణులకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఘనంగా ఆతిథ్యమిచ్చింది.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో విజయ విహార్ వద్ద వారికి ఘనంగా స్వాగతం పలికింది. ముందుగా సుందరీమణుల బృందం నాగార్జున సాగర్ తీరాన ఉన్న విజయ విహార్‌లో ఫోటోలు దిగారు.అనంతరం బుద్ధవనాన్ని సందర్శించి బుద్ధుడి పాదాలకు పూలతో పూజలు చేసి మహా స్థూపంలో జ్యోతులు వెలిగించి ధ్యానంలో పాల్గొన్నారు. మహాస్థూపం వద్ద ప్రపంచ సుందరీమణులకు లంబాడా కళాకారులు లంబాడా నృత్యంతో ఘన స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రాముఖ్యత, బుద్ధుడి జననం నుండి నిర్యాణం వరకు జరిగిన సంఘటనలు ఆర్కియాలజిస్ట్ శివనాగిరెడ్డి వివరించారు.అనంతరం జాతకవనంలో బుద్ధ చరితంపై

>>2



సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్

# గవర్నర్‌తో సిఎం భేటీ

## రాష్ట్రంలో భద్రత విషయంలో తీసుకుంటున్న చర్యల గురించి వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. సోమవారం రాజ్ భవన్‌లో సిఎం రేవంత్ గవర్నర్‌ను కలిసి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దీంతోపాటు ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్‌పై సిఎం రేవంత్ గవర్నర్‌తో చర్చించినట్టుగా సమాచారం. వీటితోపాటు మిస్ వరల్డ్ 2025 వేడుకలకు గవర్నర్‌ను సిఎం రేవంత్ ఆహ్వానించినట్లుగా తెలిసింది. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థితులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించినట్టుగా తెలిసింది. అలాగే,రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లుగా సమాచారం. ఈ భేటీలో సిఎం రేవంత్‌తో పాటు ఐటీ,పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పివి శ్రీనివాస్, పర్వీన్, భూపాల్, అయోధ్యారెడ్డి

# ఆర్టీఐ కమిషనర్లుగా శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, భూపాల్, అయోధ్యరెడ్డి నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. ఈ నలుగురు కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో సమాచార కమిషన్ పాత్ర అత్యంత ముఖ్యమైనది. రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా రిటైర్డ్ ఐఎఫ్‌ఎస్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమం లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు.

పివి శ్రీనివా సరావు: ఈయన సీనియర్ జర్నలిస్ట్, బిగ్‌టీవీ ఎడిటర్ ఇన్ చీఫ్‌గా పనిచేశారు. అంతకు ముందు సిటీ కేబుల్,ఇన్ కేబుల్, టివి9,టి.న్యూస్‌లలో పనిచేశారు. చానల్స్‌లో సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలపై డిబేట్‌లు నిర్వహించారు. మీడియాలోకి రాక ముందు విద్యార్థి రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. ఏడు సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వయిజర్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేతగా క్రియాశీలకంగా పాల్గొన్నారు.

మొహసినా పర్వీన్: ముస్లీం మైనారిటీకి చెందిన మహిళ, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ అడ్వకేట్,. ఆమె ఎల్ఎల్‌బి, తర్వాత ఎంబిఏ, ఎంఏ ఉర్దుతో పాటు పలు డిప్లమా కోర్సులు చదివారు. వక్ఫ్ ట్రిబ్యునల్‌లో సభ్యులురాలిగా పనిచేశారు. ప్రిసైడింగ్ ఆర్బిరేటర్‌గా, ఆర్‌టిఐలో స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. వాలంటరీగా పలు సోషల్ ఆక్టివిటీస్‌లో, పలు లీగల్ ఆవేర్‌నెస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

దేశాల భూపాల్: ఈయన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వాసీ, అడ్వకేట్ కూడా. ఎల్ఎల్‌బితో పాటు ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివారు.

బోరెడ్డి అయోధ్యరెడ్డి: ఈయన ప్రస్తుతం సిఎం వద్ద ప్రధాన పిఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఎల్ఎల్‌బి చదివారు. తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఏ జర్నలిజం చదవారు. అంతకు ముందు 20 ఏళ్ల పాటు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రజాశక్తి,ఆంధ్రజ్యోతి, సాక్షి మీడియాలో పాత్రికేయుడుగా పనిచేశారు.

# నాలుగు రోజులు వర్ష సూచన

>> నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని, ఇదే సమయంలో పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది.

ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని ఐఎండి హైదరాబాద్ హెచ్చరించింది.

# ఢిల్లీలో పివి విగ్రహం త్వరలో..

>> కాదని తెలంగాణ భవన్ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్ర భవన్‌లో ఉన్న ఏపీ మాజీ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు విగ్రహానికి సమీపంలో పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్‌డిఎంసినీ పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ కోరింది. ప్రతిపాదనను ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ పంపించడంతో కమిషన్ ఆమోదం తెలిపింది.

ఢిల్లీలో పీవీ స్మారకం ఏర్పాటుతో పాటు ఆయనకు ఎన్డీఏ ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించింది. పీవీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేటప్పుడు ముఖ్యమైన ప్రముఖులు ప్రధాని మోదీ, లేదా ఇతర ప్రముఖులు పాల్గొనే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పీవీని కాంగ్రెస్ నేతలు అవమానించారు. పీవీ విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా పెట్టనివ్వలేదు. పీవీ అంత్యక్రియలు కూడా ఢిల్లీలో జరగకుండా హైదరాబాద్‌లో జరిగాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పీవీకి మర్యాద ఇచ్చింది. భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఇప్పుడు ఢిల్లీలో పీవీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కూడా ఎన్డీయేకే దక్కుతుంది.

# మళ్లీ ఉల్లంఘన

>> వెంబడిసాంబ,కతువా జిల్లాల్లో డ్రోన్లను ప్రయోగించి దాడులకు పాల్పడిందని సైనిక వర్గాలు ధృవీకరించాయి. దీనితో సరిహద్దు రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేసింది. పంజాబ్, రాజస్థాన్, జమ్ము, గుజరాత్ రాష్ట్రాల్లోని కీలక స్థావరాలున్న ప్రాంతాలను బ్లాకౌట్ ప్రకటించింది. పంజాబ్‌లోనిజలంధర్, ఫిరోజ్‌పూర్లలోకూడా బ్లాకౌట్ అమలుచేసారు. మరోవక్క వాస్తవాధీనరేఖవెంబడి పాక్ సైన్యం జరుపుతున్న దాడులను భారత్‌రక్షణ వ్యవస్థ తిప్పికొట్టింది. డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రకటించింది. ఇదిలా ఉండగా ప్రధానిమోడీ ప్రసంగం తర్వాతనే పాకిస్థాన్ రెచ్చి పోయింది.డ్రోన్లను భారత్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలే టార్గెట్‌గా దాడులుచేసింది. హోషి యార్ పూర్‌లో సైరన్లుమోగించారు. సాంబా, ఆర్నియాలో డ్రోన్ల కదలికలను గుర్తించారు.

## వారం - వర్జ్యం

తేది : 13-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి రా.12.35
విశాఖ ఉ.9.08
వర్జ్యం మ.1.34-3.21
దు.ఉ.8.13-9.05, 2) రా.11.40-12.32
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం :** ఉద్యోగాలలో స్వల్పమార్పులు వుంటాయి. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** బాకీలు వసూలవుతాయి. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం.

**కర్కాటకం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో అంచనాలు నిజం చేసుకుంటారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

**కన్య :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** అనుకోని అవకాశాలు పొందుతారు. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** నిరుద్యోగుల యత్నాలు మందగిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉగ్రవాదుల్ని ఊడ్చేశాం

>> చూసామని, దీన్నిబట్టిచూస్తే పాకిస్థాన్‌లో ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదులకు పాకిస్తాన్ అధికారుల ప్రోత్సాహం, మద్దతు ఉందని అన్నారు. పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్, మురిద్కే వంటి స్థావరాలు ఉగ్రవాద యూనివర్సిటీలుగా ఉన్నాయని, అమాయక యువతను ప్రలోభపెట్టి వారిని లొంగదీసుకుని ఈ కేంద్రాల్లోనే శిక్షణ ఇచ్చి వారిని భారత్‌పైకి ఉసిగొలుపుతున్నారని, అందుకే ఉగ్రవాద మూలాలను ధ్వంసంచేసామని ప్రధానిమోడీ అన్నారు. కేవలం ఉగ్రవాదంపైనే అనుకుంటే పొరుగుదేశం మన స్కూళ్లు, మందిరాలు, మసీదులు, గురుద్వారాలు, సామాన్యుల ఇళ్లపైనా దాడులుచేసిందని, ఇక సహించలేకనే మన శక్తిసామర్థ్యాలను చూపించామన్నారు. ఉగ్రవాదం చర్చలు ఒకే మార్గంలో నడవలేవని, ఉగ్రవాదం వాణిజ్య ఒకే బాటలో ఉండవని, అలాగే నదీజలాలు రక్తపుటేరులు ఒకే తీరులో ఉండబోవని పొరుగుదేశం గుర్తుంచుకోవాలనిమోడీ హెచ్చరించారు.

ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదని, ఏరూపంలో ఉన్నా ఎక్కడ ఉన్నా అణిచివేస్తామని నిర్మూలించివేస్తామన్నారు. మన మేడిన్‌ఇండియా సాంకేతిక వ్యవస్థలతో రూపొందిన యుద్ధసామగ్రితోనే పొరుగు దేశానికి, ఉగ్రవాదులకు మన శక్తిసామర్థ్యాలను రుచిచూపించామన్నారు.

రెండుదశాబ్దాలుగా పాకిస్తాన్‌లో విశృంఖలంగా ఉన్న ఉగ్రవాద తాండాలను ఒక్కదెబ్బతో తుడిచిపెట్టామని భారత్ వ్యతిరేకంగా కుట్రలుచేస్తున్న ఉగ్రతాండాలను తుదముట్టించామన్నారు. దీనితోభారత్‌అచేతనావస్థలోకి వెళ్లిందని, ఎటూపాలుపోని పాకిస్తాన్ మనదేశంలోని జనావాసాలు, పాఠశాలలపై దాడిచేసిందన్నారు. పాక్ నుంచి ప్రయోగించిన మిసైళ్లు, డ్రోన్లను భారత క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దుల్లోకి రాకుండానే కూల్చివేసిందన్నారు.పాకిస్థాన్‌లోని కీలకమైన వైమానిక స్థావరాలకు తీవ్రనష్టం కలిగించామని దీనితోనే పాక్ బెంబేలెత్తిపోయిందన్నారు. పాక్ వైమానికస్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత మిసైళ్లు విధ్వంసం సృష్టించాయన్నారు. ఇప్పటికే మెరుపుదాడులు, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదంపై మన వైఖరిని స్పష్టంచేసామని, ఉగ్రవాదంపై భారత్‌షరతులమేరకే చర్చలు ఉంటాయని, భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలుసాగుతాయని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. అణ్వాయుధాలను చూపించి ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తామంటే భారత్ ఉపేక్షించదని, ఏరూపంలో ఎక్కడ నక్కినా భారత్ తుదముట్టిస్తుందని, అందుకు ఈమూడురోజులపాటుజరిగిన దాడులే నిదర్శనమని మోడీ అన్నారు. మరోసారి భారత త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలకు ప్రధానిమోడీ సెల్యూట్‌చేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచం మొత్తం చూసిందని, భారతశక్తిసామర్థ్యాలను తక్కువగా అంచనావేయవద్దని ఆయన సూచించారు. మేడిన్‌ఇండియా ఆయుధాలతోనే మా సత్తాచూపించామని మోడీ గుర్తుచేసారు. ఉగ్రవాదమౌలికవసరులను నిలిపివేస్తే తప్ప పాకిస్తాన్‌కు మనుగడ లేదని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నంతసేపూ ఆదేశానికి అభివృద్ధి కష్టమేనని మోడీ స్పష్టంచేసారు. బుద్ధపూర్ణిమరోజని బుద్ధుడు మనకు శాంతిని ప్రబోధించాడని, అలాగే శాంతితోపాటు మన శక్తిసామర్థ్యాలనుచాటిచెప్పినపుడే శాంతిసామరస్య వాతావరణం నెలకొల్పగలుగుతామని మోడీ అన్నారు. ఇది యుద్ధాల యుగం కాదని, ఉగ్రవాదులయుగం కూడా కానేకాదని మోడీ చెపుతూ భవిష్యత్తులోకూడా భారత్ ఉగ్రవాదులు దాడులుచేయాలని ఆలోచిస్తే ఇంతకు రెట్టింపుస్థాయిలో జవాబిస్తుందని పాకిస్థాన్‌కు స్పష్టమైన హెచ్చరికలుచేసారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతు కన్నీళ్లు..

>> అకాల వర్షంపడితే ధాన్యం తడవడమో లేదా ఎండకు వడ్లు ఎండిపోతున్నాయి కొనుగోలు కేంద్రంలో వచ్చిన బరువుకు మిల్లరు తూకంవేయడంతో వచ్చే తూకానికి వ్యత్యాసాలుంటున్నాయి. దీంతో రైతులతో వివాదాలు తలెత్తుతున్నాయి. తాము అమ్మిన సరకు తక్కువగా చూపారంటూ రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు.

**ట్యాబ్ నమోదులో ఆలస్యం..**

పౌర సరఫరాల సంస్థకు చెందిన ఒపిఎంఎస్ సాఫ్ట్వేర్ పోర్టల్లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు నమోదు చేశాకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి. కొనుగోలు కేంద్రాల్లోని సిబ్బంది మిల్లుల నుంచి వచ్చే ట్రక్ట్ వివరాలను ట్యాబ్ ద్వారా సాఫ్ట్వేర్ పోర్టల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇది జాప్యమవుతోంది. రాష్ట్రంలో సుమారు పదిలక్షల మెట్రిక్ టన్నులకు పైగాధాన్యం వివరాలనమోదు చేయాల్సి ఉంది. ఈ స్థాయిలో నమోదు చేయాల్సి ఉన్నందునా,కేంద్రాల నిర్వాహకులు పనిలో వేగం పెంచడంలేదు. మే 3వ తేది వరకు 5664.09 కోట్ల విలువ చేసే ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయగా ప్రభుత్వం చెల్లించింది మాత్రం 3163.47కోట్లు మాత్రమే. దీనికి కారాణం ట్యాబ్ నమోదు ఆస్యంగా జరగడమే. యాసంగి రైతుకు ఇప్పటి వరకు బోనస్ కూడా చెల్లింపులు జరగలేదు. గత ఖరీఫ్ సీజన్‌లో చెల్లించాల్సిన బోనస్ బకాయిలు 240కోట్లు ఇంకా చెక్కులు కూడా రాయలేదు. సూర్యా పేట జిల్లాలో సుమారు 8 లక్షల కొత్త గన్నీ బస్తాల వివరాలను ట్యాప్ ట్యాగ్ చేయాల్సి ఉంది. జిల్లాలోని 308 కేంద్రాలకు కొత్త గన్నీ బస్తాలను సివిల్ సప్లై అధికారులు అక్కడి నిర్వాహకులకు పంపారు. వాటిలో ధాన్యం నింపి బస్తాలను మిల్లులకు పంపారు. అక్కడమిల్లర్లు కూడా ఆ బస్తాలను దిగుమతి చేసుకున్నారు. కానీ దిగుమతైన బస్తాల్లోని ధాన్యానికి బిల్లు చేయటం రాకపోవటంతో సమస్య మొదలైంది. వాస్తవానికి గన్నీ బస్తాలను సరఫరా చేసే కాంట్రాక్టర్లు తాము ఎన్ని ప్రభుత్వానికి ఇస్తున్నామో అన్నింటికీ సంబంధించిన అన్ని పత్రాలను జత పరుస్తూ వివరాలను రాష్ట్ర సివిల్ సప్లై కార్యాలయంలోని ట్యాబ్లో అంతర్జాలంలో ట్యాగ్ చేయాలి. ఆ వివరాలను అక్కడి నుంచి జిల్లాకు అనంతరం గన్నీ బస్తాలను అందించే గోదాం ట్యాబ్లకు ట్యాగ్ చేయాలి. అలా బస్తాల వివరాలను ట్యాబ్ చేస్తేనే వాటి ద్వారా మిల్లులకు సరఫరా చేసిన ధాన్యానికి నిర్వాహకులు బిల్లు చేసి రైతు ఖాతాలో జమ చేస్తారు. కానీ రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయికి, అక్కడి నుంచి గోదాంలలోని ట్యాబ్లకు ట్యాగ్ చేసే ప్రక్రియ నిలిచిపోయింది. జిల్లాలోఅధికారులు ట్యాగ్ చేస్తే తప్ప ఎంఎస్‌పి నగదు జమకాదు. నిజామాబాద్ జిల్లాలో అత్యధికశాతం సన్నాలే కొనుగోలు కేంద్రాలో రైతులు విక్రయించారు.ఆదివారం వరకు 7.57 లక్షల మెట, ధాన్యం కొనుగోలు చేయగా, 6.35 లక్షల మె.ట.లకే ట్రక్ట్ షీట్ తయారైంది. బోనస్ ప్రకటనతో రైతులంతా వీటినే సాగు చేశారు. 7.57 లక్షల మె.ట.ల్లో కేవలం 71 వేల మె.ట. మాత్రమే దొడ్డురకం ఉండటం గమనార్హం. 86,222 మంది రైతుల నుంచి ఇప్పటి వరకు రూ.1758 కోట్ల విలువైన ధాన్యం సేకరించారు. రూ.1475 కోట్ల విలువైన వడ్లకు ట్రక్ షీట్ నమోదైంది. 70 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.1352 కోట్లు జమ చేశారు. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట,రాజన్నసిరిసిల్ల, కామారెడ్డి మంచిర్యాల జిల్లాలో ట్రక్‌షీట్, ట్యాబ్‌నమోదుజాప్యం జరుగుతుండటంతో కొనుగోలుకేంద్రాల్లో, రైసుమిల్లులలోరైతులు పడిగాపులు కాస్తున్నారు.



విధి నిర్వహణలో అమరవీరుడైన బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ దీపక్ చింగాఖం మృతదేహాన్ని జమ్మూలో సోమవారం తరలిస్తున్న దృశ్యం

# మరిన్ని ప్రపంచస్థాయి ఈవెంట్లు

>> రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్స్, స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో ఎఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ సిఎం రేవంత్‌రెడ్డి శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ఎఐని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ఎఐని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఏఐ, మెషిన్ లెర్నింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో ప్రపంచంలోనే తెలంగాణను లీడర్ గా తీర్చి దిద్దాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణను ఏఐ లీడర్‌గా మార్చేందుకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించామన్నారు."ఏఐ సిటీ" కి శ్రీకారం చుట్టాం. ఈ సిటీలో భాగస్వామయేందుకు మైక్రోసాఫ్ట్ లాంటి టెక్ దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపించాయని తెలిపారు.ఏఐలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేందుకు త్వరలోనే ఏఐ యూనివర్సిటీని ప్రారంభించబోతున్నామని ప్రకటించారు. పౌర సేవలను ఏఐతో అనుసంధానించి ప్రజల ముంగిటకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆన్ లైన్‌లోనూ నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీకి అనుబంధంగా డిజిటల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్లోబల్ కేపబిలిటి సెంటర్లకు హైదరాబాద్ హబ్ గా మారిందని, ఈ జీసీసీలను గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# సరస్వతి పుష్కరాలకు సర్వం సిద్ధం

>> పన్నెండు రోజుల పాటు సరస్వతీ నదికి పుష్కరాలు జరగబోతున్నాయి..

**మానా... సరస్వతి నది జన్మస్థానం**

సరస్వతీ నది పుట్టిన చోటుగా పరిగణించే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని బద్రినాథ్ సమీపంలో ఉన్న మానా గ్రామం. అక్కడ కూడా పుష్కర స్నానాల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సరస్వతీ నది అలకనంద నదికి ఉపనది కేశవ ప్రయాగ దగ్గర అలకనందలో కలుస్తుందంటారు. అలాగే సరస్వతీ నది అంతర్వాహినిగా....ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగలో, గుజరాత్‌లోని సోమనాథలోని త్రివేణీ సంగమాల్లో, రాజస్థాన్లోని పుష్కరలో కలుస్తుందనే విశ్వాసం ఉంది. ఆ ప్రాంతాల్లో కూడా పుష్కరాలను నిర్వహిస్తున్నారు.తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం.

సరస్వతీ నది పుష్కరాలకు సిద్ధమవుతోంది. గోదావరి, ప్రాణహిత నదులతో సరస్వతి కలిసే త్రివేణీ సంగమంలో పుష్కర స్నానాల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కాళేశ్వరంలో ప్రస్తుతం ఉన్న ఘాట్‌కు ప్రస్తుతం ఉన్న ఘాట్‌ను విస్తరిస్తూ సుమారు 86 మీటర్ల వెడల్పుతో నూతన ఘాట్‌ను నిర్మించారు. నూతన ఘాటపై 16 అడుగులు ఎత్తయిన సరస్వతి అమ్మవారి రాతి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారు.పుష్కరాలు జరిగే 12 రోజులు నది హారతి నిర్వహించేందుకు హారతి ప్లాట్ ఫాంను ఏర్పాటు చేశారు.ప్రస్తుతం ఆ ఘాట్‌ను విఐపి ఘాట్‌గా పిలుస్తుండగా ఇక నుంచి సరస్వతి ఘాట్‌గా నామకరణం చేశారు.

# పాకిస్థాన్‌తో ‘హాట్’లైన్..

>> సాయంత్రం 5 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ఇవాళ వేసారు. సాయంత్రం 5 గంటలకు మొదలైన డీజీఎంల చర్చలు సుమారు గంటలపాటు జరిగాయి. భారత డీజీఎంవో రాజీవ్ ఘాయ్, పాకిస్థాన్ డీజీఎంవో కాశీఫ్ చౌదరిలుఈ చర్చల్లో పాల్గొన్నారు. కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకారం తెలిపిన అనంతర పరిస్థితులు, కాల్పుల విరమణ విధివిధానాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

హాట్‌లైన్‌లో ఇంకా ఏం చర్చించారనే వివరాలు సమగ్రంగా తెలియరాలేదు. చర్చల్లో ప్రధానంగా కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పీవోకే తదితర అంశాలపైనే చర్చలుజరిగాయనిసమాచారం. కాగా ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోగల బైసరన్ లోయలో పర్యాటకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడ్డారు. ఆ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకు ప్రతీకారంగా భారత్ పాక్‌లోని, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో సర్జికల్స్ స్ట్రైక్స్ చేసింది. అదే సమయంలో పాకిస్థాన్ సైన్యం అత్యుత్సాహంతో భారత్‌పై దాడులకు పాల్పడింది. ఈ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. రెండు దేశాల మధ్య దాడులు, ప్రతి దాడులతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ డీజీఎంవో భారత్‌కు కాల్పుల విరమణ ప్రతిపాదన చేశారు. అందుకు భారత్ కూడా అంగీకరించింది. సోమవారం మధ్యాహ్నం డీజీఎంవోలు చర్చలకు ప్లాన్ చేశారు. అయితే మధ్యాహ్నం జరగాల్సిన చర్చలు సాయంత్రానికి వాయిదాపడ్డాయి. సాయంత్రం ఇరుదేశాల డీజీఎంలోలు చర్చలు జరిపారు.

# అందాల పోటీల్లో సిఎం.. ధాన్యం కుప్పలపైనే అన్నదాత బలి: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** ఓవైపు అందాల పోటీల్లో ముఖ్యమంత్రి మునిగితేలుతుంటే.. మరోవైపు వడదెబ్బకు తాళలేక ధాన్యం కుప్పలపైనే ఓ అన్నదాత బలికావడం అత్యంత బాధాకరమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రేవంత్ చేతకానితనం వల్ల సీఎం సొంత జిల్లా పాలమూరులోని పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామంలో గుగులోతు కిషన్ (51) అనే రైతు నిండుప్రాణం గాలిలో కలిసిపోయిందని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చేసిన హత్యే. పెట్టుబడి సాయం ఎగ్గొట్టినా, రుణమాఫీ పేరిట మోసం చేసినా ఆరుగాలం కష్టించి పండించిన పంటను చివరికి కొనే దిక్కు కూడా లేకపోవడంతో.. తెలంగాణ రైతన్న అనాథలా మారాడని తెలిపారు. ఓవైపు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం అకాల వర్షాలతో కండ్లముందే కొట్టుకుపోతున్న దుస్థితి.. మరోవైపు మండుతున్న ఎండలను తట్టుకోలేక రైతుల గుండెలు పగులుతున్న దయనీయ పరిస్థితి, వీటికి పూర్తి బాధ్యత ఈ దద్దమ్మ కాంగ్రెస్ సర్కారుదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి పడిగాపులు పడుతున్నా పట్టించుకునే వాడు లేకపోవడంతో అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించేపరిస్థితి ఏర్పడిందన్నారు. వడదెబ్బకు, సర్కారు నిర్వాకానికి బలైన అన్నదాత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రికి సోయి ఉంటే.. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల కష్టాలు తీర్చాలని,. లేకపోతే కట్టలు తెంచుకునే అన్నదాతల ఆగ్రహానికి ఈ కాంగ్రెస్ సర్కారు కొట్టుకుపోతుందని పేర్కొన్నారు.

# భారత క్రీడా చరిత్రలో కోహ్లీది గొప్ప అధ్యాయం

## కోహ్లీ రిటైర్మెంట్‌పై సిఎం రేవంత్ స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలకడంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పందించారు. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైరవుతున్న విరాట్ కోహ్లీ తన తదుపరి ప్రయాణంలో మరెన్నో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పేరు విరాట్ కోహ్లీ అని, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యద్భుతమైన అధ్యాయాన్ని కొనసాగించారని అభినందించారు. ఎన్నో సరికొత్త రికార్డులు నెలకొల్పిన కోహ్లీ తన క్రికెట్ కెరీర్‌లో అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత గల ఆటగాడిగా నిలిచారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. కోహ్లీ ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.

# బుద్ధవనంలో వరల్డ్ ‘మిస్’లు

>> కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్‌పి శరత్ చంద్ర పవార్,ఎమ్మెల్యేలు కుందూరు జయవీర్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తదితరులు మాట్లాడుతూ బుద్ధవనం,నాగార్జున సాగర్ ప్రాముఖ్యతను, తెలంగాణ గొప్పతనాన్ని వివరించారు.

# భారత్ ఎయిర్‌డిఫెన్స్ ఎస్-400 ముందు పాక్ హెచ్‌క్యూ-9 బలాదూర్

## దాయాది దేశం డ్రోన్లతోపాటు మధ్యతరహా క్షిపణుల కూల్చివేత

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య తలెత్తిన సంఘర్షణల నేపథ్యంలో దాయాది దేశం గగనతల రక్షణ వ్య వస్థలో ఎంతో ముఖ్యమైన చైనా తయారీ హెచ్ క్యూ 9ను భారత ఎయిర్ డిఫెన్స్ ఎస్ 400 రెండు నుంచి మూడు నిమిషాల వ్యవధిలో తుత్తు నీయలు చేసిం ది. భారత గగనతల క్షిపణుల్లో ధీర్ఘ శ్రేణి క్షిపణుల్లో ఒకటిగా పిలువబడే ఎస్ 400 ధాటికి పాక్ ఎయిర్ డిఫెన్స్‌లో ముఖ్యమైన హెచ్ క్యూ 9 తేలిపోయింది. పాక్‌లో దాగివున్న ఉగ్రవాదుల వేటకు భారత సైన్యం వాడిన ఆయుధాల్లో ఎస్ 400 ముఖ్యమైనదిగా తాజాగా వెలుగు చూసింది. ఎస్ 400 క్షిప ణిని 1993 జనవరిలో రష్యా తయారు చేసింది. 200 నుంచి 300 కిలోమీటర్ల లక్ష్యాలను చేధించే సామర్థ్య కలిగిన ఈ క్షిపణి రూపకర్త రష్యాకు చెందిన డాక్టర్ అలెగ్జాండ ర్. 2001లో ఈ క్షిపణిని భారత సైన్యంలో అందుబాటులోకి తెచ్చారు. అనంతరం అనేక మార్పులు, హంగులు అద్ది భారత సైన్యం అమ్ముల పొదిలో చేర్చా రు. భూతలంతో పాటు గగనతలం, జలతలం నుంచి కూడా దీనిని ప్రయోగించే వీలుంది. ప్రపంచంలోని అత్యంత అధునాతన మైన దీర్ఘశ్రేణి వాయు రక్షణ వ్య వస్థగా దీనికి పేరుంది. ఈ క్షిపణులు రష్యా వద్ద భారీగా వుండ డంతో ఉక్రేయిన్‌కు మద్దతుగా నిలిచిన నాటో దేశాలు కూడా ఇప్పుడు రష్యాతో నేరుగా పోరు జరిపేందుకు జంకుతున్నాయి. ఈ క్షిపణి 600 కిలోమీటర్ల దూరం వరకు గల లక్ష్యాలను చేధించగలవు. ఇదే సమయంలో 400 కిలోమీటర్ల వరకు వచ్చే ముప్పు ను అడ్డుకోగలవు. ఎస్ 400 క్షిపణి రక్షణ వ్యవస్థ మూడు భాగాలతో రూపొందించారు. క్షిపణి లాంచర్లు, శక్తివంతమై న రాడార్, విమానాలు, క్రూయిజ్ క్షిపణు లు, వేగంగా దూసుకువచ్చే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్లను కూడా ఎస్ 400 ఢీకొని కూల్చివేసే సామర్థ్యం వుంది. అనేక వసతులు వున్న ఎస్ 400 క్షిపణిని భారత రక్షణ రంగ నిపుణులు సుదర్శన చక్రంగా పిలుస్తారు. ఈ క్షిపణిలో బలం వుండడంతో పాటు కచ్చితత్వం, వేగం వుండడం వల్లే దీనికి సుదర్శన చక్రంగా పేరును ఖరారు చేశారు.

పాక్ భారత్‌పై వరుసగా ప్రయోగించిన టర్కీ తయారీ డ్రోన్లను ఎస్ 400 క్షిపణులు ఆకాశంలోనే కూల్చేశాయి. పాక్ డ్రోన్లు శ్రీనగర్‌తో పాటు జమ్మూ, బుజ్, అమృత్‌సర్, లుధయానా, పఠాన్‌కోట్ సహా రాజస్తాన్ సరిహద్దుల్లోని గ్రామాలపై డ్రోన్లు ప్రయోగించడం తెలిసిందే. ఈ డ్రోన్ల లో 90 శాతానికి పైగా ఆకాశంలోనే పేలిపోగా కొన్ని మాత్రం పలుచోట్ల పడి ఆస్తి నష్టం కలిగించాయి.



భారత గగనతల రక్షణ వ్యవస్థలో కీలకమైన ఎస్-400 క్షిపణి

# ప్రజల్లోకి మరింత చేరువగా రిజిస్ట్రార్ కార్యాలయాలు

## 25 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్
## ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యం
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే12, ప్రభాతవార్త:** ప్రజలకు అత్యుత్తమ సేవలుఅందించాలన్న లక్ష్యంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నట్లు రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. రెండో దశలో భాగంగా రాష్ట్రంలో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం స్లాట్ బుకింగ్ విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదటి దశలోని 22 సబ్ రిజిస్టర్ కార్యాల యాలలో, రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానం అమలులోకి వచ్చిందని, వచ్చే నెలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్లకింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండన్నారు.

ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగ పడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట రిజిస్ట్రార్ల సంఖ్యకూడా పెంచుతున్నామని మంత్రి వివరించారు.

## ఇడి విచారణ..

### టాలీవుడ్ హీరో మహేష్‌బాబు గైర్హాజర్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో మహేష్ బాబు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరు కాలేదు. సోమవారం మహేష్‌బాబు ఈడీ విచారణకు హాజరవుతారని వార్తలు వచ్చినా లండన్‌లో షూటింగ్‌లో వుండడంతో ఆయన రాలేదు. ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ సూర్య డెవలపర్స్‌తో పాటు సురానా సంస్థలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) గత నెలలో జరిపిన దాడుల తరువాత ఈ సంస్థ లకు ప్రమోటర్‌గా వున్న హీరో మహేష్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేయడం తెలిసిందే. ఈ రెండు సంస్థల ప్రాజెక్టులకు మహేష్ బాబు ప్రచారకర్తగా వ్యవ హరించారని ఈడీ గుర్తించడం విదితమే. ఇందుకుగానూ ఆయన 2.5 కోట్ల రూపాయల నగదు, 3.4 కోట్ల మేరకు చెక్ రూపంలో అందుకున్నట్లు ఈడీ నిర్ధారిం చి ఏప్రిల్ 28వ తేదీన హైదరాబాద్‌లోని తమ కార్యాలయానికి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. మహేష్ బాబు ప్రచారం చేయడం వల్లే తాము ఈ సంస్థల్లో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి మోసపోయామని కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సాయి సూర్య డెవ లపర్స్‌తో పాటు సురానా సంస్థలపై ఈడీ దాడులు చేబట్టింది. అయితే షూటింగ్‌ల కారణంగా మహేష్ బాబు ఏప్రిల్ 28వ తేదీ విచారణకు రాలేదు. సోమవా రం నాడు ఆయన కచ్చితంగా వస్తారని భావించినా లండన్‌లో వుండడం వల్ల రాలేదని తెలిసింది. అయితే దీనిపై ఈడీ అధికారులు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మహేష్ బాబుకు మరో తేదీన విచారణకు రావాలని ఆదేశించే వీలుంది.

# నిర్మల్ వద్ద ప్రమాదంలో తండ్రి, కుమార్తె దుర్మరణం

## నిద్రమత్తులో డ్రైవింగ్..

హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త: కారు డ్రైవర్ నిద్ర మత్తులో వాహనం నడపడం వల్ల కారులో ప్రయాణిస్తున్న తండ్రి, కూతురు మరణించిన ఘటన నిర్మల్ జిల్లాలో వెలుగు చూసింది. హైదరాబాద్‌కు చెందిన శంకర్ (50) తన కుమార్తె కృతిక (20)తో కలిసి ఆదివారం తెల్లవారుజామున ఆదిలాబాద్‌కు కారులో వెళ్లా రు. వీరు ప్రయాణిస్తున్న కారును విలాస్ అనే వ్యక్తి డ్రైవింగ్ చేస్తున్నాడు. కాగా ఈ కారు నిర్మల్ రూరల్ మండలం నీలాయిపేట సమీపంలో బైపాస్ రోడ్డు వద్ద నిలిచివున్న లారీని వేగంగా వచ్చి ఢీకొంది. కారు డ్రైవర్ నిద్ర మత్తులో వుండడంతో రోడ్డుపై ఆగివున్న లారీని సరిగ్గా గమ నించక పోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందరి భాగం తీవ్రంగా దెబ్బతినగా డ్రైవర్ పక్కన కూర్చున శంకర్ ఘటనా స్థలంలోనే మరణించగా తీవ్రంగా గాయపడిన కృతిక స్థానిక ఆ సుపత్రికి తరలిస్తుండగా చనిపోయింది. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కారు డ్రైవర్ విలాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇతని పరిస్థితి ఆందోళనకరంగా వుందని పోలీసులు తెలిపారు.

# డ్రగ్స్‌స్మగ్లర్ల కొత్త ఎత్తుగడలు.. వయోవృద్ధులతో స్మగ్లింగ్

## పలుచోట్ల స్మగ్లర్లను పట్టుకుని గంజాయిసహా ఇతర మాదకద్రవ్యాల పట్టివేత

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** డ్రగ్స్ స్మగ్లర్లు కొత్త ఎత్తుగడలను ఎంచుకు న్నారు. ఇప్పటి వరకు కొనసాగిస్తున్న పద్ధతులకు భిన్నంగా 65 నుంచి 75 ఏళ్ల వయస్సు కలిగి ఒంటరిగా వుం డే వృద్దులను ఎంచుకుని వారిచేత గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలను తమకు కావలసిన చోటుకు పంపిస్తున్నారు. జంట నగరాలు, శివార్లలో నెల రోజుల వ్యవధిలో ఐదుచోట్ల ఒంటరి వయో వృద్దులు గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలను రవాణా చేస్తు తెలంగాణ యాంటి నా ర్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు దొరికిపోయారు. ఇందులో ఇద్దరు మాదకద్రవ్యాలకు బానిసలు కాగా మిగతా వారు కేవలం డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్లు టి.నాబ్ గుర్తించింది. పట్టుబడ్డ వారిలో ఇద్దరు మహిళలు వున్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టి.నాబ్‌తో పాటు ఆయా ప్రాంతాల పోలీసులను కూడా రంగం లో దించడం తెలిసిందే. ఈ క్రమంలో అనేక మంది డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడగా మరికొందరు పరారీలో వున్నారు. పరారీలో వున్న వారిలో విదేశీ నేరగాళ్లు కూ డా వున్నారు. వీరి కోసం గాలింపు జరుగుతోంది. ఏడాది కాలంలో టి.నాబ్ 200 కోట్ల రూపాయలకు పైగా మా దకద్రవ్యాలను పట్టుకుంది. ఈ సందర్భంగా వంద మంది వరకు నేరగాళ్లు అరెస్టయ్యారు. టి.నాబ్ పట్టుకున్న మాదకద్రవ్యాలలో గంజాయి ఎక్కువగా వుండడం గమనార్హం. గంజాయిలో కొత్తరం హైబ్రీడ్ రకం అందుబాటులోకి వచ్చింది, భూమిలో కాకుండా చిన్నపాటి పూలకుండీలో చెత్తను, చిత్తు కాగితాలను వుంచి, కొ ంతమేర రసయాలను వాడడం ద్వారా హైబ్రీడ్ గంజాయిని స్మగ్లర్లు సాగుచేస్తున్నారు. తక్కువ సమయంలోనే గాలిలో వేలాడుతూ గంజాయి పంట చేతికి వస్తుం డడంతో దీనికి మంచి డిమాండ్ వుంది. ఈ రకం గంజాయిని ఓషన్ గంజా అని కూడా పిలుస్తారు. నిన్నమొన్నటి వరకు తూర్పు ఆసియా దేశాలైన థాయిలాం డ్, ఇండోనేషియా దేశాల్లో ఈ రకం గంజాయి ఎక్కువగా సాగు చేస్తుండగా ఇప్పుడు భారత్‌లోని హరియాణా, హిమాచల్ ప్రదేశ్‌లో కూడా స్మగ్లర్లు సాగు చేస్తు న్నారు. ఈ రకం గంజాయి అంతర్జాతీయ స్థాయి లో బాగా డిమాండ్ వుండడంతో దానికి తగినట్లుగా స్మగ్లర్లు పంటను సాగుచేస్తున్నారని ట.నాబ్ గుర్తించింది.

**ఒంటరి వృద్దులను ఏజెంట్లుగా నియమించుకోవడం వెనుక?**

ఇక డ్రగ్స్ స్మగ్లర్లు తమ వ్యాపారం సజవుగా సాగేందుకు ఆయా ప్రాం తాలలోని వృద్దులను ఏజెంట్లుగా నిమమించుకుంటున్నారు. అనేక కారణాల కుటుంబాల కు దూరంగా వుంటూ ఒంటరిగా జీవిస్తున్న వృద్దులను ఒక పథకం ప్రకారం స్మగ్లర్లు ఎంచుకుంటున్నారు. వీరికి కమీషన్ ఆశచూపి భారీగా గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేస్తున్నారు. డ్రగ్స్ స్మగ్లర్ల వద్ద ఏజెంట్లుగా మారిన వయో వృద్దులు ఆంధ్ర, ఒడిషా సరిహద్దుతో పాటు ఈ రెండు రాష్ట్రాలలోని ఏజెన్సీ ప్రాంతం నుంచి బస్సులు, రైళ్లలో సాధారణ ప్రయాణీకులాగానే ప్రయాణిస్తూ అనేక పద్దతుల్లో గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నారు. ఇదే సమయంలో జంట నగరాలు, శివారు ప్రాంతాల కు వీరిని హోం డెలివరి చేసేందుకు కూడా వాడుకుంటున్నట్లు టి.నాబ్ పరిశీలనలో తేలింది.

# కరాచీ బేకరీపై బిజెపి దాడి చేయలేదు

## దాడి చేసారంటూ మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
## మాజీ ఎమ్మెల్యే రాంచందర్‌రావు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** భారత్-పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, దేశవ్యాప్తంగా ప్రజలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు సైనికుల క్షేమాన్ని, భారతదేశ విజయాన్ని కోరుతూ దేవాలయాల్లో పూజలు చేయడం, వివిధ ప్రేరణాత్మక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. యద్ధపరిస్థితుల నేపథ్యంలో తాము పూజలు చేస్తుంటే, కరాచీ బేకరీపై బిజెపి నేతలు దాడి చేసారంటూ మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కరాచీ బేకరీపై దాడి చేశారని, ఈ చర్యను భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందన్నారు. ఈ ఘటనకు భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, బిజెపి అలాంటి చర్యలకు పాల్పడదన్నారు. అటువంటి ఏ కార్యక్రమాల్లో పాల్గొనదన్నారు. మంత్రి సీతక్క వాస్తవాలను తెలుసుకున్న తరువాత మాట్లాడాలని, అంతేకాని, బిజెపిని బద్నాం చేసేలా, దుష్ప్రచారం చేయడం సబబు కాదన్నారు.



భారతీయ జనతా పార్టీకి ఇళ్లపై, దుకాణాలపై దాడులు చేసే సంస్కృతి లేదు. అలాంటి సంస్కృతి కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఇంటిపై దాడి చేస్తామని స్వయంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రకటిం చారన్నారు. ఇప్పటికైనా అవగా హనరహిత మాటలు మాట్లాడవద్దని కాంగ్రెస్ నాయకులకు, మంత్రులను హెచ్చరిస్తున్నామన్నారు. బిజెపి నాయకుల ఇండ్లపై దాడి చేస్తామని, ముట్టడిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం విషసంస్కారం అన్నారు. తప్పుడు ఆరోపణలు చేసి భారతీయ జనతా పార్టీని బద్నాం చేయాలనుకోవడం సబబుకాదన్నారు. బిజెపి నాయకుల ఇండ్లపై దాడులు చేయడానికి ప్రయత్నిస్తే సహించబోమన్నారు.

# సరిహద్దుల నుండి తిరిగివచ్చిన పౌరులకు కొనసాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సాయం

## 133 మంది స్వగ్రామాలకు వెళ్లగా, మిగిలిన వారికి ఢిల్లీ తెలంగాణ భవన్‌లోనే వసతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 12:** సరిహద్దు ప్రాంతాల నుండి తిరిగి వస్తున్న తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నోడల్ ఆఫీస్‌గా పనిచేస్తోంది. సోమవారం మధ్యాహ్నం వరకు 162 మంది పౌరులు తెలంగాణ భవన్‌కి చేరుకోగా, వీరిలో జమ్మూ కాశ్మీర్‌లోని వివిధ విద్యాసంస్థల నుండి 56 మంది, పంజాబ్ రాష్ట్రం నుండి 106 మంది విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నారు. ఇప్పటివరకు 133 మంది తమ స్వగ్రామాలకు బయలుదేరగా, మిగిలినవారికి తెలంగాణ భవన్‌లో తాత్కాలిక వసతి, భోజనం, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో రెసిడెంట్ కమిషనర్ డా. గౌరవ్ ఉప్పల్ సోమవారం భవన్ అధికారులతో సమీక్ష జరిపి, అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పరిస్థితి నెమ్మదిగా సాధారణ మవుతుండటంతో మా విద్యాసంస్థలు తిరిగి క్లాసులకు హాజరు కావాలని సూచిస్తున్నాయి. అయితే మేము ముందుగా ఇంటికెళ్లి, పరిస్థితి పూర్తిగా సాధారణ స్దితికి చేరుకున్న తర్వాతే మళ్లీ క్యాంపస్‌కు వెళ్లాలనుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు, డా. గౌరవ్ ఉప్పల్ సంబంధిత యూనివర్సిటీల అధికారులతో మాట్లాడి, విద్యార్థులకు తాత్కాలికంగా ఆన్‌లైన్ తరగతులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. యూనివర్సిటీలు అందుకు సానుకూలంగా స్పందించాయి. కాగా కొంతమంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పరిస్థితి మెరుగుపడే వరకు ఢిల్లీలోనే వేచి చూసి తిరిగి క్యాంపస్లకు వెళ్లాలనుకుంటున్నట్లు తెలపగా వారు తిరిగి వెళ్లేవరకు భవన్లోనే ఉండేదుకు అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇక, గడిచిన 24 గంటలుగా సహాయం కోసం చేసే అత్యవసర కాల్స్ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, చాలా తక్కువ మంది విద్యార్థులు మాత్రమే తెలంగాణ భవన్‌కి వచ్చే అవకాశం ఉందని మా అంచనా అని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరు సహాయం కోసం వస్తే వారికి అన్ని విధాలా అండగా ఉంటామని గౌరవ్ ఉప్పల్ స్పష్టం చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం దుందిగల్ మున్సిపాలిటీ
వ్యర్థాల సేకరణ కోసం ఆసక్తి వ్యక్తీకరణ - (Expression of Interest)

దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలో గృహ సముదాయాల నుండి మరియు వాణిజ్య ప్రాంతాల నుండి వేరు చేయబడిన ఘన వ్యర్థాలను సేకరించడం మరియు రవాణా చేయడం కోసం ఆసక్తి ఉన్న ఏజెన్సీ వారు తమ కొటేషన్‌ను తేది: 15.05.2025 మధ్యాహ్నం 3.00 గంటలలోపు దుందిగల్ మునిసిపల్ కార్యాలయంలో తమ యొక్క దరఖాస్తు సమర్పించగలరు. క్రమ సంఖ్య: 1. వివరములు: గృహ సముదాయాల నుండి మరియు వాణిజ్య ప్రాంతాల నుండి చెత్త సేకరణ. చెల్లించవలసిన డిపాజిట్ రూ/-. 5,000. పైన చూపిన పనికి పాల్గొనదలచిన ఏజెన్సీ పైన చూపబడిన డబ్బును బ్యాంక్ డ్రాఫ్ట్‌ను కమిషనర్ పురపాలక సంఘము, దుందిగల్ (Commissioner Dundigal Municipality) పేరిట తీసి తేది: 15.05.2025 గురువారం మధ్యాహ్నం 3.00 గంటలలోగా వారి కొటేషన్‌ను మరియు డిడిలను, పురపాలక సంఘము కమిషనర్ కార్యాలయము నందు దాఖలు చేసిన వారు మాత్రమే అర్హులు. ఇతర నియమ నిబంధన వివరములు తెలుసుకొనుటకు దుందిగల్ పురపాలక సంఘం కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/-. కమిషనర్, పురపాలక సంఘం, దుందిగల్.
DIPR.NO.1710-PP/CL/ADVT/1/2025-26 తేది: 12.05.2025

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

Request for Proposal

NIT No. 409/ADCL/IPD/2025 Dated: 12.05.2025

Request for Proposal (RFP) for Engagement of Project Management Consultant (PMC) for (i) Construction of Roads, Storm Water Drains, Water Supply Network, Sewerage Network, Utility Ducts for Power & ICT, Reuse Waterline, Pedestrian Tracks, Cycle Track, Avenue Plantation & Street Furniture in E16, N1, N2, N3A&3B, N5 Roads in Amaravati and (ii) Construction of Road, Storm water Drainage, and Utilities for (a) E15 Road Extension to Old National Highway Mangalagiri and (b) E13 Road Extension to National Highway-16; including DLP 2 years in Andhra Pradesh.

The RFP can be downloaded on AP e-procurement portal from 13.05.2025 to 04.06.2025 up to 15.30 Hrs. Due date for submission of Bid is 04.06.2025 up to 16.00 Hrs, Technical Bid opening is on 04.06.2025 @16.30 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in

Sd/- Chairperson and Managing Director, ADCL, Vijayawada

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ
ఫారం - VII
(డిక్లరేషన్ /రూఢీ ప్రకటన)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూలు 25(1)ను అనుసరించి)

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం. G3/137/2025 తేది: 08.04.2025
రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ ఫైల్ నెం.డి/78/2025 తేది: 24.04.2025
గెజిట్ నెంబరు. 45/2025 తేది: 08.04.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరిచిన సిద్దిపేట జిల్లా కోహెడ మండలము పరివేద, కోహెడ, వింజపల్లి, మరియు కచాపూర్ గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 29.03 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి ఎడమ వైపు ప్రధాన కాలువపై డిస్ట్రిబ్యూటరీల మైనర్లు & సబ్-మైనర్లు నిర్మాణ నిమిత్తము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున సేకరించుటకు నిర్ణయించినారు.

కావున సిద్దిపేట జిల్లా కోహెడ మండలము కోహెడ మరియు కూరెల్ల గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 29.03 గుంటలు గల భూమి ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి ఎడమ వైపు ప్రధాన కాలువపై డిస్ట్రిబ్యూటరీల మైనర్లు & సబ్-మైనర్లు నిర్మాణ నిమిత్తము కొరకు భూసేకరణ ప్రామాణిక కొలతలు గల భూమికై దిగువ వివరించిన విధముగా రూఢీ ప్రకటన (డిక్లరేషన్) చేయబడుచున్నాము.

షెడ్యూల్

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | భూమి స్వభావం | భూసేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారు పేరు & అనుభవదారు పేరు | నిర్మాణాలు (చెట్లు,బోర్లు, బావులు, కట్టడములు మరియు ఇతరములు) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| గ్రామము : పరివేద | | మండలము : కోహెడ | | జిల్లా: సిద్దిపేట | |
| for excavation of Sub Minor 1L on Minor 4L of D2 on Gouravelly Left Side Main Canal from KM 0.245 to KM 1.050 | | | | | |
| 1 | 282 | మెట్ట/పట్టా | 0.05 | ముశ్కెర మొల్లయ్య తండ్రి: మల్లయ్య (0.05) | |
| 2 | 333 | మెట్ట/పట్టా | 0.21 | ఎరుమల్ల కొమురవ్వ భర్త: వెంకటయ్య (0.03) | 2-చింతచెట్లు |
| | | | | ఎరుమల్ల మల్లవ్వ భర్త: సంటయ్య (0.06) | |
| | | | | ఎరుమల్ల రాజు తండ్రి: ఒదయ్య (0.04) | |
| | | | | ఎరుమల్ల వెంకటేష్ తండ్రి: రాజమల్లయ్య (0.08) | |
| 3 | 334 | మెట్ట/పట్టా | 0.31 | ఎరుమల్ల ముత్తమ్మ భర్త: మైసయ్య (మరణం) (0.05) | 5-పైపులైన్స్ |
| | | | | ఎరుమల్ల కొమురవ్వ భర్త: వెంకటయ్య (0.10) | 2-పైప్‌లైన్స్ |
| | | | | ఎరుమల్ల యాదయ్య తండ్రి: ఒదయ్య (0.08) | |
| | | | | ఎరుమల్ల ఒదయ్య తండ్రి: రామయ్య (0.08) | |
| 4 | 340 | మెట్ట/పట్టా | 0.18 | మీసా మల్లయ్య తండ్రి: కొమురయ్య (0.05) | |
| | | | | మీసా వెంకటయ్య తండ్రి: కొమురయ్య (0.05) | |
| | | | | మీసా లతా భార్య : కిష్టయ్య (0.05) | |
| | | | | మల్లిగ విజయ భర్త: ఒదయ్య (0.03) | |
| 5 | 342 | మెట్ట/పట్టా | 0.15 | మీసా అవమ్మ భర్త: కొమురయ్య (0.15) | |
| 6 | 343 | మెట్ట/పట్టా | 0.19 | మీసా మల్లమ్మ భర్త: ముత్తయ్య (0.08) | |
| | | | | తౌడేటి మల్లయ్య తండ్రి: కొమురయ్య (0.03) | |
| | | | | చిల్కూరి మల్లయ్య తండ్రి: లింగయ్య (0.08) | |
| 7 | 344 | మెట్ట/పట్టా | 0.28 | తౌడేటి మల్లయ్య తండ్రి: కొమురయ్య (0.06) | |
| | | | | చిల్కూరి సంజీవ్ తండ్రి: మల్లయ్య (0.11) | |
| | | | | తౌడేటి ఎల్లవ్వ భర్త: ఐలయ్య (0.11) | |
| 8 | 345 | మెట్ట/పట్టా | 0.06 | మల్లిగ విజయ భర్త: ఒదయ్య (0.05) | |
| | | | | చిల్కూరి మల్లయ్య తండ్రి: లింగయ్య (0.01) | |
| 9 | 348 | మెట్ట/పట్టా | 0.08 | మీసా మల్లయ్య తండ్రి: కొమురయ్య (0.02) | |
| | | | | మీసా వెంకటయ్య తండ్రి: కొమురయ్య (0.02) | |
| | | | | మీసా లతా భార్య : కిష్టయ్య (0.03) | |
| | | | | గుంట భీరయ్య తండ్రి: కొమురయ్య (0.01) | |
| 10 | 349 | మెట్ట/పట్టా | 0.09 | ఎరుమల్ల ఐక్కయ్య తండ్రి: వెంకయ్య (0.09) | |
| 11 | 350 | మెట్ట/పట్టా | 0.09 | ఎరుమల్ల సంపత్ తండ్రి: కొమురయ్య (0.09) | |
| 12 | 366 | మెట్ట/పట్టా | 0.13 | వేణుగోపాల స్వామి ఆలయం (0.13) | |
| | విస్తీర్ణం: | | 4.22 | | |
| గ్రామము : కోహెడ | | మండలము : కోహెడ | | జిల్లా: సిద్దిపేట | |
| for excavation of Minor 1L of D8 TE on Gouravelly Left Side Main Canal from KM 0.000 to KM 1.970 | | | | | |
| 1 | 153 | మెట్ట/పట్టా | 0.36 | ఇట్టిరెడ్డి కమల భర్త: గోపాల్‌రెడ్డి (0.05) | |
| | | | | ఇట్టిరెడ్డి వెంకటనర్సమ్మ భర్త: రామ్‌రెడ్డి (0.05) | |
| | | | | చిల్కూరి ప్రశాంత్ తండ్రి: ప్రభాకర్‌రెడ్డి (0.02) | |
| | | | | మ్యకాల రజనీకాంత్ తండ్రి: మోహన్ రెడ్డి (0.16) | 1-బోర్, 1-పైప్‌లైన్, 44-మామిడిచెట్లు |
| | | | | కుకట్ల మధురవ్వ భర్త: మల్లేశం (0.05) | |
| | | | | వీటి రోడ్ (0.03) | |
| 2 | 154 | మెట్ట/పట్టా | 0.30 | కుకట్ల మధురవ్వ భర్త: మల్లేశం (0.05) | |
| | | | | దయ్యాలా మల్లయ్య తండ్రి: ఐక్కయ్య (0.12) | |
| | | | | పెరుగు మానస తండ్రి: రామచంద్రారెడ్డి (0.13) | 1-బావి |
| 3 | 175 | మెట్ట/పట్టా | 0.31 | పెర్గు మానస తండ్రి: రామచంద్రారెడ్డి (0.08) | |
| | | | | కొమ్మిడి కవిత భర్త:బాల్‌రెడ్డి (0.15) | 1-బోర్,1-పైప్‌లైన్ |
| | | | | దయ్యాలా రాజయ్య తండ్రి: ఐక్కయ్య (0.08) | |
| 4 | 178 | మెట్ట/పట్టా | 0.26 | మెతుకు భారతమ్మ తండ్రి: జగదీశ్వర్ రెడ్డి (0.26) | |
| 5 | 179 | మెట్ట/పట్టా | 1.36 | కొమ్మిడి కవిత భర్త: బాల్‌రెడ్డి (0.33) | 1-బోర్,1-పైప్‌లైన్ |
| | | | | కొమ్మిడి వీరమ్మ భర్త:మల్లారెడ్డి (0.34) | 1-పైప్‌లైన్ 3-కొబ్బరి చెట్లు |
| | | | | రాగుల ప్రభాకర్ తండ్రి: రామస్వామి (0.08) | |
| | | | | గుడిపల్లి రాజు తండ్రి: కనకయ్య (0.01) | |
| 6 | 180 | మెట్ట/పట్టా | 0.01 | కొమ్మిడి కవిత భర్త: బాల్ రెడ్డి (0.01) | |
| 7 | 184 | మెట్ట/పట్టా | 0.29 | మెతుకు లక్ష్మారెడ్డి తండ్రి:జగదీశ్వర్‌రెడ్డి(0.10) | |
| | | | | చిల్కూరి ప్రశాంత్ తండ్రి: ప్రభాకర్‌రెడ్డి (0.19) | 30-మామిడిచెట్లు |
| 8 | 185 | మెట్ట/పట్టా | 1.06 | చిల్కూరి పుష్పలత తండ్రి: ప్రభాకర్‌రెడ్డి (0.11) | |
| | | | | కాసర్ల రామచంద్రారెడ్డి తండ్రి:కృష్ణారెడ్డి(0.34) | |
| | | | | రోడ్డు (0.01) | |
| 9 | 186 | మెట్ట/పట్టా | 0.19 | కొమ్ముల రాంచంద్రారెడ్డి తండ్రి: మల్లారెడ్డి (0.19) | 110-బత్తాయి చెట్లు |
| 10 | 233 | మెట్ట/పట్టా | 0.30 | మెత్కుచిఅమోందర్‌రెడ్డి తండ్రి:నాజిరెడ్డి (0.10) | |
| | | | | మెత్కు స్వర్ణకర్‌రెడ్డి తండ్రి:నాజిరెడ్డి (0.10) | |
| | | | | గుడిపల్లి మంగ భర్త:యాదగిరి (0.05) | |
| | | | | గుడిపల్లి ప్రశాంత్ తండ్రి: యాదగిరి (0.05) | |
| 11 | 235 | మెట్ట/పట్టా | 1.11 | గుర్రం త్రినాథ్‌రెడ్డి తండ్రి: రాజభూపాల్‌రెడ్డి (0.15) | 2-పైప్‌లైన్స్,1-బావి 1-వేపచెట్లు,10-రేగు చెట్లు,8-సీంగిరిచెట్లు |
| | | | | గుర్రం పాపిరెడ్డి తండ్రి:మల్లయ్య (0.20) | |
| | | | | గుర్రం లక్ష్మారెడ్డి తండ్రి: భూంరెడ్డి (0.16) | |
| 12 | 237 | మెట్ట/పట్టా | 0.02 | కొమ్మారెడ్డి సునర్సునరెడ్డి తండ్రి : బందారెడ్డి (0.02) | |
| 13 | 240 | మెట్ట/పట్టా | 0.20 | యాటల కమలమ్మ భర్త:కిష్టయ్య (0.10) | |
| | | | | ఇట్టిరెడ్డి అమృతమ్మ భర్త:మల్లారెడ్డి (0.10) | |
| 14 | 242 | మెట్ట/పట్టా | 0.20 | గుడిపెల్లిఅంజనేయులు తండ్రి:లింగయ్య(0.09) | |
| | | | | గుడిపెల్లి రాజు తండ్రి: పోచయ్య (0.05) | |
| | | | | గుడిపల్లి పోచయ్య (0.02) | |
| | | | | పొన్నాల శంకర్ తండ్రి: మల్లయ్య (0.02) | |
| | | | | పొన్నాల నర్సవ్వ భర్త: రామయ్య (0.02) | |
| 15 | 243 | మెట్ట/పట్టా | 0.08 | కోల రాజయ్య తండ్రి : లాస్మయ్య (0.08) | |
| | విస్తీర్ణం: | | 10.25 | | |
| గ్రామము : వింజపల్లి | | మండలము : కోహెడ | | జిల్లా: సిద్దిపేట | |
| for excavation of Sub Minor 1L on Minor 1L of D8 TE on Gouravelly Left Side Main Canal from KM 0.140 to KM 1.725 | | | | | |
| 1 | 254 | మెట్ట/పట్టా | 0.04 | కాసర్ల మేఘనా రెడ్డి తండ్రి: రాంచంద్రారెడ్డి (0.04) | |
| 2 | 255 | మెట్ట/పట్టా | 0.07 | కొమ్ముల స్పందన భర్త: కనక రెడ్డి (0.07) | |
| 3 | 256 | మెట్ట/పట్టా | 1.00 | కట్కపల్లి సుభాష్‌రెడ్డి తండ్రి: మోహన్‌రెడ్డి (1.00) | 2-బోర్,5-పైప్‌లైన్స్ 100-సపోట చెట్లు |
| 4 | 257 | మెట్ట/పట్టా | 0.16 | కాసర్ల రామచంద్రరెడ్డి తండ్రి: కిష్టరెడ్డి (0.16) | |
| 5 | 259 | మెట్ట/పట్టా | 0.08 | కొమ్ముల రాజశేఖర్ తండ్రి: ముత్యం రెడ్డి (0.08) | 2-పైప్‌లైన్స్, 6-కొబ్బరి చెట్లు |
| 6 | 260 | మెట్ట/పట్టా | 1.21 | రేణుకుంట శంకర్ తండ్రి: మల్లయ్య (0.11) | |
| | | | | చిట్యాల రాజారాం తండ్రి: రామయ్య (0.02) | |
| | | | | చిట్యాల రాజయ్య తండ్రి: రామయ్య (0.02) | |
| | | | | చిట్యాల కనకయ్య తండ్రి: రామయ్య (0.02) | |
| | | | | చిట్యాల రవీందర్ తండ్రి: రామయ్య (0.02) | |
| | | | | చిట్యాల నర్సయ్య తండ్రి: రామయ్య (0.02) | |
| | | | | దాసరి మల్లయ్య తండ్రి: మల్లయ్య (0.05) (మరణించాడు) వారసత్వం వివాదం- దాసరి నర్సయ్య తండ్రి: మల్లయ్య | |
| | | | | పుట్ట లక్ష్మణ్ తండ్రి: నర్సయ్య (0.34) | 1-బోర్ |
| | | | | రోడ్డు (0.01) | |
| 7 | 282 | మెట్ట/పట్టా | 1.16 | ఊరడి జ్యోతి భర్త:జయపాల్ (0.22) | 2-పైప్‌లైన్స్,1-బోర్, |
| | | | | అన్నాడి భారతమ్మ భర్త:రవీందర్‌రెడ్డి(0.34) | 42-ఫ్లేమింగ్‌చెట్లు |
| 8 | 284 | మెట్ట/పట్టా | 0.05 | అన్నాడి భారతమ్మ భర్త: రవీందర్‌రెడ్డి (0.05) | |
| 9 | 358 | మెట్ట/పట్టా | 0.28 | కొమ్ముల రాజమణి భర్త: ముత్యం రెడ్డి (0.13) | 12-బోర్,3-పైప్ లైన్,50-మామిడిచెట్లు |
| | | | | గర్రెపల్లిచంద్రమౌళి తండ్రి: రాజమల్లు (0.07) | |
| | | | | కొమ్ముల సుప్రియ భర్త: రాజశేఖర్(0.04) | |
| | | | | గర్రెపల్లి రవీందర్ తండ్రి: వెంకయ్య (0.04) | |
| 10 | 359 | మెట్ట/పట్టా | 0.14 | కొమ్ముల రాజమణి భర్త: ముత్యంరెడ్డి (0.14) | 18-బోర్,1-పైప్‌లైన్ 65-పామ్‌ఆయిల్‌చెట్లు 70-మామిడిచెట్లు |
| 11 | 360 | మెట్ట/పట్టా | 0.01 | కొమ్ముల రాజశేఖర్ తండ్రి: ముత్యం రెడ్డి (0.01) | 1-బోర్, 1-పైప్‌లైన్ |
| | విస్తీర్ణం: | | 6.00 | | |
| గ్రామము : కచాపూర్ | | మండలము : కోహెడ | | జిల్లా: సిద్దిపేట | |
| for excavation of Sub Minor 1L on Minor 4L of D2 on Gouravelly Left Side Main Canal from KM 0.000 to KM 0.245 | | | | | |
| 1 | 114 | మెట్ట/పట్టా | 0.06 | బియ్యాల మల్లయ్య తండ్రి: అయిలయ్య (0.06) | |
| 2 | 115 | మెట్ట/పట్టా | 0.13 | బియ్యాల భూమయ్య తండ్రి: అయిలయ్య (0.13) | 1-జామచెట్టు, 1-తాటిచెట్టు |
| 3 | 116 | మెట్ట/పట్టా | 0.28 | రాచకొండ తిరుపతిరావు సత్తయ్య (0.20) | 1పైప్‌లైన్,2-మామిడిచెట్లు,3-తాటిచెట్లు, 15-టేకుచెట్లు, 1-చింతచెట్టు |
| | | | | పొన్నాల శ్రీగౌరి తండ్రి: బలరామ్ (0.08) | 1-చింతచెట్టు, 5-టేకుచెట్లు |
| | విస్తీర్ణం: | | 1.07 | | |
| గ్రామము : కచాపూర్ | | మండలము : కోహెడ | | జిల్లా: సిద్దిపేట | |
| for excavation of Minor 4L of D2 on Gouravelly Left Side Main Canal from KM 0.075 to KM 1.150 | | | | | |
| 1 | 113 | మెట్ట/పట్టా | 0.11 | రాచకొండ మధుకర్ తండ్రి: జగ్గరావు (0.11) | |
| 2 | 114 | మెట్ట/పట్టా | 0.12 | బియ్యాల మల్లయ్య తండ్రి: ఐలయ్య (0.12) | |
| 3 | 118 | మెట్ట/పట్టా | 0.22 | బియ్యాలమల్లయ్య తండ్రి:ఐలయ్య(0.10) | |
| | | | | అల్లం సంతోష్‌రెడ్డి తండ్రి:అన్నారెడ్డి(0.12) | 1-పైప్‌లైన్ |
| 4 | 119 | మెట్ట/పట్టా | 0.19 | అల్లం సంతోష్ రెడ్డి తండ్రి: అన్నారెడ్డి (0.19) | |
| 5 | 123 | మెట్ట/పట్టా | 0.06 | బియ్యాల ఎల్లమ్మ భర్త: మల్లయ్య (0.06) | |
| 6 | 124 | మెట్ట/పట్టా | 1.09 | మహ్మద్‌చాంద్ పాషా తండ్రి: మొహమ్మద్ అబ్దుల్ (0.11) | |
| | | | | బియ్యాల ఐలయ్య తండ్రి:మల్లయ్య(0.27) | 1-బావి,1-పైప్‌లైన్ |
| | | | | అల్లం సంతోష్‌రెడ్డి తండ్రి:అన్నారెడ్డి (0.09) | |
| | | | | రోడ్డు (0.02) | |
| 7 | 127 | మెట్ట/పట్టా | 0.24 | జెరిపోతులా భాస్కర్ తండ్రి: ఐలయ్య(0.05) | |
| | | | | తుమ్మ విజయరెడ్డి తండ్రి:మారెడ్డి(0.06) | |
| | | | | జారిపోతుల ఐలయ్య తండ్రి:ఐలయ్య(0.06) | |
| | | | | భోపరాజు నరసింగరావు తండ్రి: జనార్దన్‌రావు (0.07) | వేపల చెరువు 1-పైపులైన్ |
| 8 | 128 | మెట్ట/పట్టా | 0.34 | అల్లం లలిత భర్త: నవీన్‌రెడ్డి (0.33) | |
| | | | | జారిపోతులసారయ్య తండ్రి:కొమురయ్య(0.01) | |
| 9 | 129 | మెట్ట/పట్టా | 0.06 | జెరిపోతులా మల్లయ్య తండ్రి: రాజయ్య (0.06) | |
| 10 | 152 | మెట్ట/పట్టా | 0.05 | జారిపోతుల రాజయ్య తండ్రి: ఐలయ్య (0.05) | |
| | విస్తీర్ణం: | | 4.28 | | |
| గ్రామము : కోహెడ | | మండలము : కోహెడ | | జిల్లా: సిద్దిపేట | |
| for excavation of Sub Minor 1L on Minor 1L of D8 TE on Gouravelly Left Side Main Canal from KM 0.000 to KM 0.140 | | | | | |
| 1 | 177 | మెట్ట/పట్టా | 0.30 | గుడిపెల్లి అమృతమ్మ భర్త: కనకయ్య (0.27) | 3-బోర్స్, 1-చింత |
| | | | | గుడిపెల్లి సుధా భర్త:అంజయ్య (0.03) | |
| 2 | 178 | మెట్ట/పట్టా | 0.38 | మెతుకు భారతమ్మ భర్త: జగదీశ్వర్ రెడ్డి (0.21) | 50-మామిడి చెట్లు |
| | | | | గుడిపెల్లి సుధా భర్త: అంజయ్య (0.17) | |
| 3 | 184 | మెట్ట/పట్టా | 0.13 | చిల్కూరి ప్రశాంత్ తండ్రి: ప్రభాకర్ రెడ్డి (0.13) | 21-మామిడి చెట్లు |
| | విస్తీర్ణం: | | 2.01 | | |
| మొత్తం విస్తీర్ణం : | | | 29.03 | | |

ఇట్టి ప్రకటన భూసేకరణకు సంబంధించి గతములో జారీచేసిన ప్రాథమిక నోటిఫికేషన్ పై సెక్షన్ (15) క్రింద నిర్ణీత గడువులో ఎలాంటి అభ్యంతరాలు రానందున, ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయబడుచున్నది. ఈ భూసేకరణ గౌరవెల్లి ఎడమ వైపు ప్రధాన కాలువపై డిస్ట్రిబ్యూటరీల మైనర్లు & సబ్-మైనర్లు నిర్మాణ నిమిత్తము కొరకు మాత్రమే అయినందున గ్రామములో ఎవరు కూడా నిర్వాసితులు కానందున పునరావాస ప్రశ్న ఉత్పన్నముకాదు.

ప్రాజెక్ట్ కొరకు భూమి సేకరించబడుచున్నందున నిర్మాణ దశలో ఉన్న సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదేని భాగం, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వు సమయములో బొగ్గు, ఇనుము రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాల గనుల నుండి వచ్చే ఖనిజాలు అవసరం లేదు.

ఇట్టి భూమి యొక్క ప్లానును భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ గారి కార్యాలయములో ఏదేని పని దినమున పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/-.భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ | సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట | సం/-. జిల్లా కలెక్టర్ సిద్దిపేట

DIPR RO.NO: 83/LA/PP/Advt/Pub/2025-26

వార్త

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.

-మహాత్మాగాంధీ

# దాయాదికి తీవ్ర హెచ్చరికలు!

భారత్‌పాక్ పరస్పర దాడుల తర్వాత ప్రధాని మోడీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం ఉగ్రవాదులకు ఒక హెచ్చరిక చేసినట్లయింది. అదే క్రమంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్రస్థావరాలకు అన్ని హంగులు కల్పిస్తున్న దాయాదికి తీవ్ర స్థాయి హెచ్చరికలు కూడా చేసింది. పహల్గావ్ దాడి ప్రపంచాన్ని మొత్తం కుదిపేసిందని, మన మహిళల నుదుట సింధూరం దూరంచేస్తే మూల్యం ఏ స్థాయిలో ఉంటుందో కూడా చూపించామని చెపుతూనే మోడీ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులకు గట్టి హెచ్చరికలు పంపించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా కూడా మట్టిలో కలిపేస్తామని ముందు నుంచీ చెపుతున్న మోడీ పొరుగుదేశంతో చర్చలంటూ ఉంటే కేవలం ఉగ్రవాదం, ఉగ్రవాదుల దుశ్చర్యలపైనే ఉంటాయని, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను అప్పగించిన తర్వాతనే ఏ చర్చలయినా ఉంటాయని చెపుతూ వచ్చారు. సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో కూడా మోడీ ఇచ్చిన సందేశం ఉగ్రవాదంపై మరింత స్పష్టతనిచ్చింది. కేవలం ఒక్కరాత్రిలోనే భారత సత్తాను చూసిన పాకిస్తాన్ బెంబేలెత్తిపోయిందని, అగ్రరాజ్యాలను ఆశ్రయించి ప్రాధేయపడిందని ఇదంతా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడవల్లనే కాదా అన్న ప్రశ్నలు కురిపించారు. పాక్ స్వయంగా కాల్పుల విరమణకు వద్దామని ప్రాధేయపడితేనే అంగీకరించామన్న సంకేతాలు కూడా ఇచ్చారు. కాల్పుల విరమణ తర్వాత మరే ఇతర చిన్న సంఘటన జరిగినా కూడా కూకటివేళ్లతో ఇకపై పెకలించివేస్తామన్నారు. ఆపరేషన్ సింధూర్ అంటే ఒక పేరు కాదని, ఒక ప్రతిజ్ఞ అని అది ఎలా ఉంటుందో ఈ మూడు రోజుల దాడుల్లోనే తెలిసివచ్చేలా చేసామని, భవిష్యత్తులో దాడులుచేయాలంటే ఇకపై ఎలా ఉంటుందో పాక్ తెలుసుకోవాలన్న సంకేతాలు మోడీ ప్రసంగంలో కనిపించాయి. ఒక్కరాత్రిలోనే పాక్ గుండెలను ఎగిసి తన్నామని భయంతో, రక్షణ కోసం ప్రపంచదేశాలను ఆశ్రయించిందని కూడా గుర్తుచేసిన మోడీ ఉగ్రవాదంపై భారత్ విధివిధానాలు ఇక ఎంతమాత్రం మారబోవని తెగేసి చెప్పారు. ఇదే సంకేతాలు ఇతర ప్రపంచదేశాలకు కూడా పంపించారు. అటు చైనా అయినా ఇటు బంగ్లా దేశ్‌కు కూడా ఈ సంకేతాలు బలంగా వెళ్లాయనే చెప్పాలి. యుద్ధరంగంలో ప్రతిసారి ఓటమి చవిచూసినా పాకిస్తాన్‌కు బుద్ధిరాలేదు. ఇపుడు ఆపరేషన్ సింధూర్‌లో కూడా పలాయనం తప్పలేదు. అణ్వాయుధాలను బూచిగా చూపించి ఉగ్రవాదులను పంపిస్తామన్నా, దాడులు చేస్తామంటే ఎంతమాత్రం భారత్ ఉపేక్షించదని, భారత్ అందుకు సర్వసన్నద్ధంగా నిరంతరం ఉంటుందన్న హెచ్చరికలను మోడీ పంపించారు. ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసి 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని, ఉగ్రవాదుల మృతదేహాలను చూసి పాక్ ఆర్మీ అధికారులు కన్నీళ్లు పెట్టుకున్నారంటే ఉగ్రవాదాన్ని ఆదేశం ఎంతమేర ప్రోత్సహిస్తున్నదో అవగతం అవుతోందని, ప్రపంచదేశాలు పాకిస్తాన్ వైఖరిని కూడా అర్థంచేసుకోవాలని మోడీ తన ప్రసంగంలో పిలుపునిచ్చినట్లయింది. వాస్తవానికి ఓ పక్క దాడులు జరుగుతున్నా మరోపక్క నిరంతరం డిజిఎంఒలు, త్రివిధ దళాల అధిపతులు, రక్షణమంత్రి, విదేశాంగ మంత్రులతోపాటు జాతీయభద్రతా సలహాదారులతో నిత్యం సమీక్షలు జరిపిన మోడీ ఎప్పటికప్పుడు దాడుల సమాచారాన్ని రప్పించుకున్నారు. యుద్ధతంత్రంలో అనుసరించాల్సిన వ్యూహాలు కూడా వారితో చర్చించారు. పాకిస్తాన్ వైపు నుంచి ఒక్కతూటా పేలితే మీరు క్షిపణిని పేల్చండంటూ త్రివిధ దళాలకు స్వేచ్ఛనిచ్చారు. భారత్ పాక్‌ల మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ల హాట్‌లైన్ చర్చలపరంగా అనుసరించాల్సిన వ్యూహాలను కూడా వారికి ఉద్బోధించారు. తర్వాత కూడా మోడీ అత్యున్నతస్థాయి సమీక్షలు నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణను కూడా సిద్ధంచేయాలని సూచించారు. మూడురోజుల పాటు పాకిస్తాన్‌పై జరిపిన దాడుల్లో కేవలం పౌరజీవనానికి అంతరాయంలేని విధంగా లక్ష్యాలను ధ్వంసం చేసిన విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. అదే క్రమంలో సరిహద్దుల్లో కాల్పులకు తెగబడటం, 26 కీలక స్థావరాలను టార్గెట్ చేసుకుని ఉపక్రమించడం వంటి చర్యలతోపాటు భారత్‌లోని విద్యాసంస్థలు, మందిరాలు, మసీదులు గురుద్వారాలపైనా పాక్‌చేసిన దాడులను దృశ్యమాధ్యమంలో కూడా ప్రపంచానికి చేరవేసేలా వ్యూహాలు అమలుచేయడం వెనుక ప్రధాని ఆలోచనే ఉందని తెలుస్తోంది. భారత్‌పై ఇప్పటి వరకూ మూడు సార్లు యుద్ధాలుచేసిన పాకిస్థాన్ ఏ ఒక్క యుద్ధంలో కూడా గెలవలేదు సరికదా తోకముడిచింది. ఇపుడు ఆపరేషన్ సింధూర్‌లో కూడా అదేతీరులో వ్యవహారించింది. ఇకపై దాడులతీరును పరికిస్తే భారత్ తన స్వదేశీ తయారీ ఆయుధ సామగ్రిని వినియోగించ డం ద్వారా రక్షణరంగ వ్యవస్థలో కూడా భారత్ స్వయం సమృద్ధితో కొనసాగుతున్నదన్న సందేశంఇచ్చారు. డిఆర్డీవో రూపొందించిన ఆకాశ్ క్షిపణి అయినా ఇజ్రాయిల్ పరిజ్ఞానంతో భారత్‌లోనే తయారుచేసిన డ్రోన్లు అయినా మన రక్షణ రంగం ఇతర దేశాలకు తీసిపోదన్న భావనను కూడా కల్పించారు. ఈ క్రమంలో కాల్పుల విరమణ జరిగినప్పటికీ ఆపరేషన్ సింధూర్ ఇక్కడితో ఆగిపో లేదని చేసిన హెచ్చరికలు కూడా పాక్‌కు అనునిత్యం భయంతో వణికించేవేనని చెప్పవచ్చు. ఇకపై ఎలాంటి దాడులు జరిగినా యుద్ధచర్యలుగానే పరిగణిస్తామని, పర్యవసానాలు ఇలాగే ఉంటాయని, మోడీ తన ప్రసంగంద్వారా భారత్‌ను శాసించాలనిచూసే వారికి హెచ్చరికలు పంపించినట్లయింది.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### డ్రాగన్ విషపు చూపు

**కేవలం** ఇరవై అయిదు నిముషాలలో ఆపరేషన్ సింధూర్ తొమ్మిది ఉగ్రవాదుల ప్రదేశాలలో కాల్పులు జరిపి వంద మందిని చంపామని భారత్ ప్రకటించింది. చాలా సంతోషం. ఇంకా వందలకొద్ది మిగిలే ఉన్నారని అంటున్నారు. పాకిస్తాన్ తాను తలచుకుంటే ప్రపంచాన్నే నాశనం చేయగలమని అంటున్నది. మన ప్రధాని మోడిని ఒదలిబెట్టబోమని అని ఏవేవో కారు కూతలు కూస్తున్నది. వీటిని తేలిగ్గా తీసిపారవేయక నిత్యం అప్రమత్తతను కలిగివుండాలి. దొంగదెబ్బలు తీయడంలో ఘటికురాలీ ఉగ్రదేశం. ఎన్నో అనుభవాలను చవి చూసింది మన దేశం. అలాగే డేంజరస్ డ్రాగన్ విషపు చూపుల పట్ల కూడా అహర్నిశలుజాగ్రత్తలు పాటించాలి. మన పూర్వ ప్రధాని ఇందిరా గాంధి ఈ రెండు సరిహద్దు దేశాల కదలికల్ని ఎప్పటికప్పుడు ఓ కంటితో గమనిస్తూండాలనే వారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఐక్యత ముఖ్యం

**తాము** మాత్రమే దేశ సమస్యలను పరిష్కరించగల సమర్థులమని మరొకరికి అది చేతకాదని గొప్పలు చెప్పుకోవటం పార్టీలను, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం రాజకీయాలు మాట్లాడటం తప్పు. దేనికైనా సమయం, సందర్భం ఉంటుంది. దేశంపై ఉగ్రదాడి జరిగినప్పుడు పార్టీ నాయకులు సంయమనం పాటించాలి. అన్ని పార్టీల వారు ఉగ్రవాద సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయాలి.

-మిథునం, హైదరాబాద్

### పథకాలతో ప్రయోజనాలు

**ఇటీవల** తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమి లేని నిరుపేదల పాలిట వరం. ఎందుకంటే రాజ్యగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరుల పనికి హక్కును కల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగాస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరొకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్దమొత్తంలో అందిస్తూ మహిళలలో నాయ కత్వ బాధ్యతను సమిష్టి తనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగాస్వాములను చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### కులగణన

**తెలంగాణ** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఎప్పటి నుంచో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. దేశంలోని ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే కోరుతూవస్తున్నాయి. ఎంత మంది కోరినా కేంద్రంలో పనిచేస్తున్నదిబిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదు. కులగణన చేపట్టే ప్రయత్నాలు చేయలేదు. తమకసలు కులగణన చేపట్టే ఉద్దేశ్యమే లేనట్టు వ్యవహారించింది. అలాంటిది హఠాత్తుగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలనే నిర్ణయం ఎందుకు తీసుకుంది. పహల్గాం దాడి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికా? లేక బీహార్ ఎన్నికల్లో లబ్ది పొందడానికా? లేక మరైదానా కారణం ఉందా? అనే అనుమానాలు చాలా మందికి కలుగుతున్నాయి. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకుని ఉంటే ఎవరికి ఎలాంటి అనుమానాలు వచ్చేవి కావు.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజలు అన్ని గమనిస్తున్నారు

**తెలంగాణలో** కె.సి.ఆర్, ఆంధ్రలో జగన్ పదవుల్లో ఉన్నంత కాలం ఇష్టానుసారంగా ప్రవర్తించారు. ప్రజలను నానా కష్టాలు పెట్టారు. అందుకే ప్రజలు వారిని చాపలా చుట్టి మూలన పడేశారు. మోడీని హెచ్చరించి వదిలేశారు. అధికారం శాశ్వతమనుకుంటు అహంకారం ప్రదర్శిస్తే వారికి పట్టిన గతే ప్రస్తుత పాలకులకీ పడుతుంది.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

### సీనియర్లకు ఎక్కువ వేతనాలుండాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో విద్యా శాఖకు సంబంధించి మే జూన్ నెలల్లో స్కూల్స్ ప్రారంభమయ్యే నాటికి టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వడానికి, ట్రాన్స్ఫర్లు చెయ్యడానికి ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఈ నేపథ్యంలో ఎవరు ప్రాతినిధ్యం వారు చేస్తూ ఉన్నారు. ప్రమోషన్లు ఇప్పుడు ప్రాతిపదిక సీనియారిటీ అవ్వాలి కానీ గత కొన్ని దశాబ్దాలుగా అలా జరగడం లేదు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కుంటివారు గుడ్డివారు మొదలగు అంగవైకల్యం ఉన్నవారు, మనోవైకల్యం ఉన్నవారు, ఆటగాళ్లు పాటగాళ్లు అనేక రకాల చట్టాలను లోని లోపాలను అడ్డుగా పెట్టుకుని ప్రమోషన్లు పొందుతూ ఉన్నారు. తత్ఫలితంగా పాఠశాల పర్యవేక్షణ సమంగా జరగడం లేదు. ప్రమోషన్లు ప్రక్రియ ప్రారంభించినప్పుడు ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు డైరెక్ట్ రిక్రూట్మెంట్ వాళ్ళకి పోస్టింగ్ ఇవ్వరాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# క్రమబద్ధీకరణలో నిరుద్యోగులకూ న్యాయం జరగాలి

*రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో నియామకాలపై వైస్ ఛాన్సలర్లతో సమీక్ష నిర్వహించారని, కాంట్రాక్టు ఉద్యోగుల్ని మినహా యించి మొత్తం 1588 పోస్టుల్లో కేవలం 402 సహాయ అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు వార్తలువచ్చాయి. ఇదే జరిగితే ఏండ్ల తరబడి అధ్యాపక వృత్తిలో కొనసాగా లని ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు మరోసారి నిరాశే మిగులుతుంది. గతంలో ఆర్థికశాఖ చేత ఆమోదం పొందిన పోస్టులు కాకుండా చాలా మంది అధ్యాపకులు ఇటీవలి కాలంలో పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో మరొక సారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివ ర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినపుడే బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. యూజీసీ నుండి కూడా రావాల్సిన నిధులు సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.*

**డాక్టర్. అశోక్ మంద**

తెలంగాణ ఉద్యమానికి ఆయువు పట్టుగా నిలిచిన యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీ జరిగి దాదాపు 14 ఏండ్లు గడిచింది. గత ప్రభుత్వం అధ్యాపకుల భర్తీ కోసం యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లు తెచ్చినా అది పలు కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీ కోసం జి.వో నం.21 తీసుకువచ్చింది. ఈ జీ.ఓ. నిబంధనల ప్రకారమే నియామకాలు జరుగుతాయి. జి.వోలో వంద మార్కులకు గాను డిగ్రీ, పీజీలకు కలిపి 20 మార్కులు కేటాయిస్తూ, పీహెచ్‌డికి కేవలం పది మార్కులే కేటాయించడం, వివిధ సబ్జెక్టుల్లో జాతీయ స్థాయిలో నెట్ ఉత్తీర్ణతకు, రాష్ట్ర స్థాయిలో సెట్ ఉత్తీర్ణతకు సమానంగా మార్కులు కేటాయించడం వల్ల ఉద్యోగార్థులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్(నెట్)లో ఉత్తీర్ణత సాధించడం, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్(సెట్)తో పోల్చితే కఠినంగా ఉంటుంది. ఇదిలా ఉంటే ఏండ్ల తరబడి అధ్యాపక పోస్టుల భర్తీ చేయకపోవడం వల్ల యూనివర్సిటీలతో పాటు వాటి అనుబంధ కళాశాలల్లో కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులతో విద్యార్థులకి బోధించడం అనివార్యమైంది. ఇప్పుడు వాళ్లు కూడా తమకు ఉద్యోగ భద్రత కావాలంటూ, రెగ్యులరైజ్ చేయాలని ఆందోళన చేపడుతున్నారు. యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్, పార్ట్ టైం లేదా తాత్కాలిక అధ్యాపకుల క్రమబద్ధీకరణ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 16లో పేర్కొన్న సమాన అవకాశాల సూత్రాన్ని ఉల్లంఘిస్తుంది. ఈ ఆర్టికల్ ప్రకారం ప్రతి పౌరుడికీ ప్రభుత్వ ఉద్యోగాలకు సమాన హక్కు ఉండడమే కాకుండా నియామకాలు పారదర్శకంగా, పోటీ ఆధారంగా జరగాలి. కాంట్రాక్టు లేదా తాత్కాలిక అధ్యాపకులను నేరుగా క్రమబద్ధీకరిస్తే, యూజీసీ నిబంధనల ప్రకారం నెట్/సెట్, పిహెచ్‌డి వంటి అర్హతలు సాధించిన అభ్యర్థులకు అవకాశాలు తగ్గుతాయి. తెలంగాణలో వేలాది మంది అభ్యర్థులు జే.ఆర్ ఎఫ్, నెట్ ఉత్తీర్ణతతో పాటు పిహెచ్‌డి పూర్తి చేసి యూనివర్సిటీ అధ్యాపక ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒక వేళ క్రమబద్ధీకరణద్వారా ఈ ఖాళీలు భర్తీ అయితే ఇక నిరుద్యోగులకు మిగిలేది ఏముంటుంది?. ఆయా సబ్జెక్టుల్లో విషయ పరిజ్ఞానం, నెట్/సెట్, పీహెచ్‌డి లేని వారిని క్రమబద్ధీకరిస్తే, అది విద్యా ప్రమాణాలను తగ్గించడమే కాకుండా, అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేసినట్లు అవుతుంది. దీనివల్ల యూనివర్సిటీలలో బోధనా నాణ్యత కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. క్రమబద్ధీకరణకు వ్యతిరేకంగా గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు నిరుద్యోగ యువత పక్షాన నిలిచి వారికి అనుకూలంగా ఉన్నాయి. 2024 నవంబర్‌లో తెలంగాణ హైకోర్టు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జివో నం.16ను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ జివో ద్వారా విద్యాశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. అయితే హైకోర్టు, ఈ ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16లకు విరుద్ధమని, సమాన అవకాశాలను హరిస్తుందని స్పష్టం చేసింది. ఈ తీర్పు యూనివర్సిటీ నియామకాలకు కూడా వర్తిస్తుంది. ఎందుకంటే యూనివర్సిటీలు కూడా ప్రభుత్వ నిధులతో నడుస్తాయి. నిమాయక ప్రక్రియ నియమ నిబంధనలు



రాజ్యాంగ మౌలిక సూత్రాలకు కట్టుబడి ఉండాలి. గతంలో సుప్రీంకోర్టు కూడా ఇలాంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు తప్పనిసరిగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేదా ఇతర ప్రభుత్వ నియామక సంస్థల ద్వారా పారదర్శకంగా జరగాలని ఉన్నత న్యాయస్థానాలు సూచించాయి. యూనివర్సిటీల విషయంలో, యూజీసీ నిబంధనల ప్రకారం నియామకాలు జరగాలని, ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులకు ప్రత్యేక హక్కు ఉండదని కూడా కోర్టులు వివిధ సందర్భాల్లో స్పష్టం చేశాయి. ఆయా ఉద్యోగాలకు కావాల్సిన అర్హతలు, అభ్యర్థుల మధ్య పోటీ ఆధారంగా నియామకాలను చేపట్టాలని తెలిపాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే అధ్యాపకుల భర్తీ కోసం తీసుకువచ్చిన జి.వో 21లో కొన్ని మార్పులు చేయాలని ఉద్యోగార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి సూచనలకు సానుకూలంగా స్పందించి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేస్తే వేలాది మంది అభ్యర్థులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. కాంట్రాక్టు లేదా తాత్కాలిక అధ్యాపకుల క్రమబద్ధీకరణ వల్ల పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా, క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, రాజకీయ ఒత్తిళ్లు, నిరుద్యోగ యువతలో తీవ్ర అసంతృప్తిని పెంచుతాయి. కొంతమంది పైరవీల ద్వారా కూడా గతంలో అర్హతలు లేకుండానే కాంట్రాక్టు ఉద్యోగులుగా చెలామణి అవుతున్నారనే వాదనలు కూడా ఉన్నాయి. వీటన్నిటి వల్ల నిరుద్యోగ యువత నుండి ప్రభుత్వం మీద వ్యతిరేకత వ్యక్తం అయ్యే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వ యూనివర్సిటీలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలంటే, అత్యుత్తమ ప్రతిభావంతులైన అధ్యాపకుల్ని భర్తీ చేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకుల్లో కూడా చాలామంది ప్రతిభావంతులు, అన్ని అర్హతలు కలిగిన వాళ్లు కూడా ఉన్నారు. కానీ వీరి కన్నా ఎన్నో రెట్ల మంది అభ్యర్థులు అధ్యాపక వృత్తిలో కొనసాగటానికి కావాల్సిన అన్ని అర్హతలున్నా కూడా జీవనోపాధి లేకుండా నిరుద్యోగులుగా బయట మిగిలే ఉన్నారు. వారి పరిస్థితిఅగమ్యగోచరంగా మారింది. యూనివర్సిటీ స్థాయి బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలంటే పారదర్శకతతో కూడిన నియామక ప్రక్రియ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకుల సేవలను గౌరవిస్తూనే, నిరుద్యోగ యువతకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషించాలి. ఉదాహరణకు, కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులకు పోటీ పరీక్షల్లో వయో పరిమితి సడలింపుతోపాటు బోధనా అనుభవానికి గాను మార్కులు ఇవ్వడం ద్వారా వారికి అవకాశం కల్పించవచ్చు. ఈ మధ్యే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో నియామకాలపై వైస్ ఛాన్సలర్లతో సమీక్ష నిర్వహించారని, కాంట్రాక్టు ఉద్యోగుల్ని మినహాయించి మొత్తం 1588 పోస్టుల్లో కేవలం 402 సహాయ అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు వార్తలువచ్చాయి. ఇదే జరిగితే ఏండ్ల తరబడి అధ్యాపక వృత్తిలో కొనసాగాలని ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు మరోసారి నిరాశే మిగులుతుంది. గతంలో ఆర్థికశాఖ చేత ఆమోదం పొందిన పోస్టులు కాకుండా చాలా మంది అధ్యాపకులు ఇటీవలి కాలంలో పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో మరొక సారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినపుడే బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. యూజీసీ నుండి కూడా రావాల్సిన నిధులు సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

# శాంతి చర్చలు సఫలమయ్యేనా?

**కనుమ ఎల్లారెడ్డి**

దాదాపు మూడు సంవత్సరాలకు పైగా జరుగుతున్న రష్యా, ఉక్రెన్ యుద్ధంలో ఇరుదేశాలు నష్టపోయాయి. కాకపోతే ఉక్రెన్‌కు భారీ నష్టం సంభవించింది. యుద్ధ నిర్వహణలో రెండు దేశాల సైనిక వ్యవస్థ పలు సమస్యలు ఎదుర్కొన్నాయి. యుద్ధవీరుల లక్ష్యం కూడా శాంతిని కోరు కోవడమే. ఈ దిశలో టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ రెండు దేశాలను సమన్వయ పరచి చర్చలు ప్రారంభిస్తారు. ఈ చర్చలకు పుతిన్, జెలెన్ స్కి ఒప్పుకోవడం ముదావహం. ఈ గురువారం నుంచి ఇస్తాం బుల్‌లో చర్చలు మొదలవుతాయి. మేం మానవతా దృక్ప థంతో వ్యవహారిస్తున్నాం. అందుకే ఈస్టర్ డే, విక్టరీ డే సందర్భంగా కాల్పుల విరమణ పాటించి తమ పారదర్శకత నిరూపించుకున్నాం అని పుతిన్ వ్యాఖ్యణించారు. కాని దురదృష్టం ఉక్రెన్ వీటిని పెడ చేవిన పెట్టిందని పుతిన్ వాపోయారు. అయినా సమర్థవంతంగా ఉక్రెన్ దాడులను అడ్డుకున్నామని పుతిన్ చెప్పారు. ఇప్పుడు రష్యా ప్రకటించిన శాంతి చర్చలకు సిద్ధం అని జెలెన్స్కి వ్యాఖ్యానించడం అతనికి యుద్ధంపై గల నష్టం తెలిసి వచ్చినట్లుంది. యుద్ధం ద్వారా అశాంతే రగులుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని అటు జెలెన్ స్కికి ఇటు పుతిన్‌కు తెలియడం గమనార్హం. ఇరు దేశాలు పట్టు విడుపులకు, మాటల పంతాలకు పోక శాంతిని కాంక్షించాలి. రష్యా, ఉక్రెన్ యుద్ధం ముగింపుకు విశ్వం అంతా ఎదురుచూస్తోంది. దానికిమొదటి అడుగు కాల్పుల విరమణ. రెండు దేశాలు కాల్పుల విరమ ణకు చర్యలు తీసుకోవాలి. అందుకు ఉక్రెన్ అంగీకరించడం, సోమవారం నుంచి మొదలయ్యే ముప్పై రోజుల కాల్పుల విరమణకు రెండు దేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఒక వేళ ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఉల్లం ఘిస్తే ఆంక్షలు విధిస్తాం అని బ్రిటన్ వెల్లడి చేయగా, పలు వురు ఐరోపా నాయకులు కూడా కాల్పుల విరమణే శాంతి ని ప్రోది చేస్తుందని వక్కాణించారు. ఇప్పుడు బంతి రెండు దేశాల మధ్య ఉంది. శాంతా, యుద్ధామా అనేది రష్యా, ఉక్రెన్ దేశాలు నిర్ధారించుకోవాలి. అంది వచ్చిన అవకాశాన్ని ఎవరు వదులుకోకూడదు. యుద్ధం ఆగాలని టర్కీ చేస్తున్న రాయబారం ఫలించాలని, ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు ఫలించాలని కొరుకుందాం. ఈ దిశలో రష్యా, ఉక్రెన్ దేశాలు కూడా శాంతికి ప్రాముఖ్యత ఇవ్వడం శుభ పరిణామం. మూడు ఏళ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో ముఖ్యంగా పౌరులు, వారి బంధువులు నష్టపోయారు. రెండు దేశాలలో పసి పిల్లలు, గర్భిణీస్త్రీలు మరణించారు, వారు ఎదుర్కొన్న అవస్థలు వర్ణించలేం. యుద్ధం ఎప్పుడు ఆగునా అని ఎదురు చూస్తున్నారు. రెండు దేశాలకు పర్యాటకులు రాక పోవడంతో ఆదాయం కూడా గణనీయంగా తగ్గి పోయింది. యుద్ధ నష్టం పూడ్చుకోవటంతోనే సరిపోయింది. అనేక చారిత్రక కట్టడాలు, సుందర భవనాలు నేల మట్టం కావడం దురదృష్టం. ఈ విపత్కర పరిస్థితులు చూసే టర్కీ ముందుకు వచ్చి రెండు దేశాల అధ్యక్షులతో చర్చించి

# సోషల్ మీడియా వేదికగా అమరావతిపై మరో కుట్ర?

**అన్నవరపు బ్రహ్మయ్య**

అధికారం కోల్పోయినప్పటికీ వైఎస్ఆర్ నేతలు ప్రజలను భయపెట్టే విధంగా మాట్లాడుతూనే వున్నారు. అయినా ప్రధాన మంత్రి పర్యటన అనంతరం వైఎస్ఆర్ సిపి నాయకుల వ్యాఖ్యాలను, మాటలను ప్రజలు అవాకులు చవాకులుగానే భావిస్తున్నారు. మరల ఏదో రకంగా అమరావతిపై, అధికార తెలుగుదేశం పార్టీపై సోషల్ మీడియా వేదికగా కుట్రపన్నుతున్నారు. ఉదాహరణకి విశాఖ పట్నంలో ఉర్సా సంస్థకు ఎకరం 50నుంచి కోటి రూపాయల వంతున స్థలం కేటాయిస్తే 99 పైసలకే ఎకరం కేటాయించినట్టు అభూతకల్పనలు ప్రచారం చేశారు. ఒక మతప్రచారకుడు మద్యం మత్తులో రోడ్డు ప్రమాదంలో మరణిస్తే దానిని హత్యగా ప్రచారం చేస్తున్నారు. ముంబాయి నటి కాడంబరి జత్వాని కేసులో అరెస్టు అయినా పోలీసు ఉన్నతాధికారి అడ్డుపెట్టుకొని కులపరమైన విద్వేషాలు ప్రచారం చేసే పనిలో వున్నారు. నటి జత్వానిపై ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం 6.30 గంటలకు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత కేవలం అర గంటకే అంటే 7 గంటలకు పోలీసులు విమానంలో ముంబాయి బయలు దేరి వెళ్లారు. కేసు బుక్ చేసిన అరగంట ముంబాయి వెళ్లడం ఒక వింత అయితే, ఫిబ్రవరి 2వ తేదీన నమోదు చేసిన కేసు నిమిత్తం జనవరినెలలో విమాన టిక్కెట్లు బుక్ చేయడం మరో వింత. ఈఅంశాల గురించి వివరణ ఇవ్వ కుండా పిఎస్ఆర్ ఆంజనేయులు సత్యసంధుడు అంటూ అరెస్టును కులపరమైన విషయంగా ప్రచారం చేయడానికి సిద్ధం అయ్యారు. అమరావతి వరదలకు మునిగిపోయిందని, అమరావతి ప్రాంత భూములు నిర్మాణాలకు పనికి రావంటూ అవాకులు చవాకులు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ నుంచి విడిపోయిన సమయంలో కూడా ఆంధ్ర లో నూతన రాజధాని ప్రాంతం నిర్ణయంకోసం ఏర్పాటు చేసిన కమిషన్ ఎంపిక చేసిన అయిదు ప్రాంతాలలో విజయవాడగుంటూరు ప్రాంతం కూడా వుంది. ప్రధాన మంత్రి మోడీ అమరావతి పనుల పునః ప్రారంభించిన అనంతరం రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ నేతల తీరు చూస్తుంటే మూడు రాజధానుల భ్రమనుంచి బయటకు వస్తున్నట్టు కనిపించడం లేదు. నాడు అధికారంలో వుండగా సజ్జల రామకృష్ణారెడ్డి నిర్వహించిన పాత్రను నేడు అంబటి రాంబాబు నిర్వహిస్తున్నారు. అమరావతి అభివృద్ధికి వైఎస్ ఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశంపార్టీ అడ్డుపడింది అంటూ ప్రధాన మంత్రి పర్య టన అనంతరం అంబటి మాట్లాడిన తీరుతో ప్రజలు విస్తు పోతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్న అయిదు సంవత్సరాలు చంద్రబాబు నిర్మించిన సచివాలయ భవనాల నుంచి పరిపాలన సాగించిన బొత్స సత్యనారాయణ, అంబటిరాంబాబు, గుడివాడ గుర్నాథం వంటి మంత్రులు అమరావతిలో భవనాలు ఎక్కడ వున్నాయి. అంతా స్మశానమే అని వ్యాఖ్యానించిన నేతలు, తాము అధికారంలో వుండగా అమరావతి అభివృద్ధికి కృషి చేశామనని చెప్పడం చూస్తుంటే నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్నట్టువుంది. రాష్ట్ర విభజన అనంతరం తొలివిడతలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు



నాయుడు ఆ సమయంలో ఎన్డీఏ కూటమిలో సభ్యునిగా లేకపోయినప్పటికీ దేశప్రధాన మంత్రిని గౌరవించాలనే మర్యాదతో మోడీతో అమరావతి పనులకు శంకుస్థాపన చేయించడమే కాకుండా ఆనాటి సభకు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరును కూడా ఆహ్వానించారు. రెండో విడత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి అమరావతికి ద్రోహం చేస్తూ మూడు రాజధానుల ప్రతిపాదన ముందుకు తెచ్చా రు. అమరావతికి భూములిచ్చిన రైతులుచేసిన తిరుగులేని పోరాటం, న్యాయపరమైన అభ్యంతరాల నేపథ్యంలో జగన్మోహనరెడ్డి అమరావతి అభివృద్ధికి తట్టెడు మట్టికూడా వేయకపోగా ప్రారంభానికి సిద్ధంగావున్న అనేక భవనాలను పాడుపెట్టారు. మూడో విడత తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. కూటమిలో భాగస్వామిగా వున్న బిజెపి కేంద్రంలో అధికారంలో వున్న నేపథ్యంలో అందిస్తున్న సహకారంతో రాజధాని అమరావతి మరల ఊపిరిపోసుకోవడం ప్రారంభమైంది. మే 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రూ.64,721 కోట్ల రూపాయల అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమ రావతికి అవుటర్ రింగ్ రోడ్, మెట్రో రైల్వే, అమరావతితో జాతీయ రోడ్డుల అనుసంధానం, అమరావతి నూతన రైల్వే లైను ఏర్పాటు వంటి అనేక అభివృద్ధిపనులకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అమరావతి అభివృద్ధికి ఇంత పెద్దమొత్తం నిధులను సమీకరించడంలో సహకరించిన ప్రధాన మంత్రి మోడీ చేత పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయించడాన్ని కూడా రాజకీయం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నిజానికి రాజధాని అమరావతి (విజయవాడ, గుం టూరు)పై కుట్ర ఈనాటిది కాదని చెప్పవచ్చు. 1953లో మద్రాసు రాష్ట్రం నుంచి వేరుపడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సమయంలో కూడా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ప్రకటన వెలువడిన తర్వాత సాంకేతిక అంశాలను నిర్ణయించడానికిభారత ప్రభుత్వం నాడు రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వున్న కె.ఎన్. వాంఛను నియమించింది. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు తొలిగా రాజధానిగా విజయవాడనే నిర్ణయించారు. కాని, రాజధాని విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఒక సామాజిక వర్గం ప్రాబల్యం పెరిగి వారు ఆర్థికంగా స్థిరపడతారనే కారణంతో పాటు కమ్యూనిస్టులు బలపడతారనే ప్రచారంకూడా చేశారు. రాయలసీమకు చెందిన ఆనాటి నాయకులుకర్నూలులో రాజధాని ఏర్పాటు చేయాలని పట్టు పట్టారు. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ముందుగా నిర్ణయించినట్టుగా విజయవాడ కాకుండా కర్నూలులో ఏర్పాటు చేయడంలో వివిధ రాజకీయకారణాలతో పాటు సామాజికవర్గాల రాజకీయపోరు కూడా వుందనినాడు పలుపత్రికల్లో వార్తాకథనాలువచ్చాయి. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా అమరావతి ఎంపికకు అసెంబ్లీ సాక్షిగా మద్దతు పలికారు. రాజధాని పరిధిలోని ఉండవల్లిలో ఇల్లు నిర్మించు కున్నానంటూ ఎన్నికల వేళ జగన్మోహనరెడ్డి మోసపూరిత మాటలను నమ్మిప్రజలు అధికారం కట్టపెట్టారు. ఏరుదాటేవ రకు ఓడమల్లన్న ఏరుదాటిన తర్వాత బోడిమల్లన్న అన్న రీతిలో జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని ఒక రియల్ ఎస్టేట్అని లేనిపోని సాకులు చెబుతూ మూడురాజధానులు అంటూ మాటమార్చారు. అమరావతి కోసం ఉద్యమం నిర్వహించిన రైతులు, ప్రధానంగా మహిళలను అధికార బలంతో అణచివేయాలని చూశారు. చివరకు రాజధాని కోసం భూములు ఇచ్చిన ఎస్సిల రైతులపై ఎస్‌సి, ఎసిటి అట్రా సిటీకి పెట్టారు. చూసిన నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో సాధారణ, తటస్థ ప్రజలు ఆపార్టీ నేతల చేష్టలు, మాటలకు, భీతిచెందారు. ఆ కారణంగా చంద్రబాబు ఏమిస్తారు, ఏమిచేస్తారు అని కాకుండా రాజ ధాని నిలిస్తే

# మా దాడులు ఉగ్రవాదం పైనే..

## పాక్ ఆర్మీ వైఖరివల్లే ఉద్రిక్తతలు ఉధృతం

### దాయాది దాడులను సమర్థంగా తిప్పికొట్టాం: ఎయిర్ మార్షల్ ఎకె భార్తి




**న్యూఢిల్లీ, మే 12:** పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఫైట్ చేశామని, కానీ పాకిస్థాన్ మిలిటరీ ఆ ఉగ్రవాదులకు సపోర్టు ఇచ్చిందని, దీంతో ఉద్రిక్తతలు ఉధృతమైనట్లు ఎయిర్ మార్షల్ ఏకే భార్తి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీ ఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదులను టార్గెట్ చేసిన సమయంలో పాకిస్థాన్ మిలిటరీ జోక్యం చేసుకున్నదని, ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యవహరించిందని, అందుకే తాము రెస్పాండ్ అయినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్‌లో జరిగిన నష్టాలకు ఆ దేశ ఆర్మీదే బాధ్యత అని ఆయన అన్నారు. తాము కేవలం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మాత్రమే పోరాడినట్లు చెప్పారు. భారతీయ వైమానిక రక్షణ వ్యవస్థ పాకిస్థాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిందన్నారు. ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అద్భుతంగా పనిచేసినట్లు భార్తి తెలిపారు. గత దశాబ్ధ కాలంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్ల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ బలంగా తయారైందన్నారు. భారీ సంఖ్యలో డ్రోన్లు, ఏరియల్ వెహికిల్స్‌తో పాకిస్థాన్ దాడి చేసిందని, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన యూఏఎస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ సిబ్బంది తిప్పికొట్టినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా ఇండియా టార్గెట్ చేసిన కేంద్రాల ఫోటోలను ఎయిర్ మార్షల్ ఏకే భార్తి ప్రదర్శించారు. మన మిలిటరీ బేస్‌లు, మన వ్యవస్థలన్నీ పూర్తిగా ఆపరేషన్‌లో ఉన్నాయని, భవిష్యత్తులో ఎటువంటి మిషన్ అయినా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని భార్తి తెలిపారు. మీడియా సమావేశంలో చైనాకు చెందిన పీఎల్15 ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్ శకలాలను చూపించారు. ఇండియాపై అటాక్ చేసిన సమయంలో పాకిస్థాన్ ఆ మిస్సైల్‌ను వాడినట్లు తెలుస్తోంది. టర్కీకి చెందిన వైఐహెచ్, సోన్‌గార్ డ్రోన్ల శకలాలను కూడా ఇండియా ప్రదర్శించింది.

**ఆపరేషన్ సింధూర్ సూపర్ సక్సెస్**

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని రక్షణ శాఖ అధికారుల వెల్లడించారు. ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదేనని పేర్కొన్నారు. ఈ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలు, క్షిపణులను సమర్థవంతంగా అడ్డుకున్నట్లు ఎయిర్ మార్షల్ ఏకే భార్తి వెల్లడించారు. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని తెలిపారు. గగనతల రక్షణ వ్యవస్థలో స్వదేశీ తయారీ ఆకాశ్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. చైనా తయారీ పిఎల్15 వంటి క్షిపణులను పాకిస్తాన్ ప్రయోగిస్తే వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. పౌర నివాసాలకు దూరంగానే దాడులు చేశామని, భారత్ దాడులపై పాకిస్థాన్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

**ఏదో లేయర్ వాటిని అడ్డుకుంటుంది: లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్:** గత కొన్నేళ్లుగా ఉగ్రవాద కార్యకలాపాల తీరు మారినట్లు DGMO లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకుంటున్నారని చెప్పారు. భారత్ ఎయిర్‌ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను లక్ష్యంగా చేసుకోవడం చాలా కష్టమని అన్నారు. గ్రిడ్ సిస్టమ్‌లో అన్ని లేయర్లు దాటగలిగినా ఏదో లేయర్ వాటిని అడ్డుకుంటుందని వెల్లడించారు. పాకిస్థాన్ జరిపిన గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు డ్రోన్లు, హైస్పీడ్ మిసైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు తెలిపారు.

**19 రోజుల తర్వాత ప్రశాంతం**

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని నియంత్రణరేఖ వెంబడి ప్రశాంత వాతావరణం నెలకొంది. గతరాత్రి ఇక్కడ ఎలాంటి కాల్పుల మోత మోగలేదని, షెల్లింగ్ జరగలేదని భారత సైన్యం వెల్లడించింది. పహల్గాం దాడి తర్వాత నుంచి ఎల్ఓసి వద్ద అలజడి నెలకొనగా 19 రోజుల తర్వాత నిన్న రాత్రి ప్రశాంతంగా గడిచిందని తెలిపింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని గంటలకే పాక్ దాన్ని ఉల్లంఘించి కాల్పులకు పాల్పడింది. దీనిపై భారత్ తీవ్రఆగ్రహం వ్యక్తంచేయడంతో దాయాది దేశం వెనక్కి తగ్గింది. దీంతో జమ్మూకశ్మీర్‌లో నిన్న రాత్రి ఎలాంటి కాల్పులు జరగలేదని భారత సైన్యం వెల్లడించింది. ఘర్షణలు తీవ్రస్థాయికి చేరడంతో భద్రతా దళాలు సరిహద్దు ప్రాంతాల నుంచి పౌరులను ఖాళీ చేయించారు. దీంతో గత కొద్ది రోజులుగా వారు సురక్షిత ప్రాంతాల్లోనే తలదాచుకుం టున్నారు. అయితే ఇప్పుడే స్వస్థలాలకు వెళ్లవద్దని సరిహద్దు గ్రామప్రజలను జమ్మూకశ్మీర్ యంత్రాంగం హెచ్చరించింది. పేలని షెల్స్ ఇంకా ఉంటాయని, వాటిని గుర్తించాల్సి ఉందని పేర్కొంది. ఇక, పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచు కుంటున్న ఇతర రాష్ట్రాల్లోను నిన్న రాత్రి పరిస్థితులు సాధారణస్థితికి వచ్చాయి. డ్రోన్లు, కాల్పు లు, బాంబుదాడులు జరగలేదు. అయినప్పటికీ భద్రతా బలగాలు పూర్తిస్థాయి అప్రమత్తతతో ఉన్నాయి.



## భారత్-పాక్ ప్రత్యక్ష చర్చలకు మా మద్దతు : యుఎస్

**వాషింగ్టన్, మే 12:** భారత్, పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమని ప్రకటించిన అమెరికా తాజాగా ఇరుదేశాల మధ్య ప్రత్యక్ష చర్చలకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్-పాక్ అంశంపై యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగించడం, రెండు దేశాల మధ్య కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచడం ఎంతో ముఖ్యమని ఈ భేటీలో ఇరువురు నేతలు అభిప్రాయపడినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. కాల్పుల విరమణ తర్వాత ఇరు దేశాలు ప్రత్యక్షంగా చర్చలు జరపడానికి అమెరికా సాయం చేస్తుందని మార్కో రూబియో ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా విదేశాంగ శాఖ స్వాగతించింది. భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్రమోడీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతిమార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్, పాక్ ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు కోరుకుంటున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. అవసరమైతే భారత్, పాకిస్థాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తానని ఆయన ప్రతిపాదించారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని మార్కో రూబియో స్పష్టం చేశారు.

## 17మంది నవజాత శిశువులకు సిందూర్ పేరు




**లక్నో,మే 12:** దేశవ్యాప్తంగా ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ పేరు మారుమోగుతోంది. పహల్గాం ఉగ్రదాడితో రగిలిపోతున్న భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్ర శిబిరాలపై దాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. పాక్ వెన్నులో వణుకుపుట్టిస్తూ ఇండియన్ ఆర్మీ చేపట్టిన ప్రతీకార చర్యపై దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. కొందరైతే తమ నవజాత శిశువులకు సింధూర్ అనే పేర్లు పెడుతూ సైనిక జవాన్ల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కుషీనగర్ జిల్లాలో ఆసాధారణ రీతిలో ఈ సెంటిమెంట్ కనిపిస్తోంది. కేవలం రెండు రోజుల్లో 17 మంది ఆడ శిశువులకు వారి కుటుంబ సభ్యులు సిందూర్ అంటూ నామకరణం చేశారు. ఆపరేషన్ సిందూర్ తమ జీవితాల్లో ఎంతటి ప్రాముఖ్యత సంతరించుకుందో చాటుకున్నారు. సిందూర్ అనేది ఇప్పుడు కేవలం ఒక పేరు కాదని, ఒక భావోద్వేగానికి, దేశం పట్ల గౌరవానికి ప్రతీక అని కుషీనగర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌కే షాహి తెలిపారు. బెడిహరి గ్రామానికి చెందిన అర్చనా షాహి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ఆడశిశువుకు ఆమె జన్మనిచ్చారు. పాపకు సిందూర్ పేరు పెట్టాలని ముందే నిర్ణయించుకున్నట్టు చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిలో పలువురు మహిళలు తమ భర్తలను పోగొట్టుకుని పసుపుకుంకుమలను కోల్పోయారని, ఆపరేషన్ సిందూర్ అందర్నీ గర్వంగా తలెత్తుకునేలా చేసిందని చెప్పారు. ఆ కారణంగానే తమ ఆడబిడ్డకు సిందూర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. కాగా, సిందూర్ పేరు తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె భర్త అజిత్ షాహి తెలిపారు. పడ్రౌనా ఏరియాలోని మదన్ గుప్తా కుటుంబ సభ్యులు కూడా ఇదే సెంటిమెంట్ వ్యక్తం చేశారు. గుప్తా కోడలు కాజల్ గుప్తా కొత్తగా పుట్టిన తన ఆడశిశువుకు సిందూర్ పేరు పెట్టారు. ఈ పేరుతో ఆపరేషన్ సిందూర్ ఎప్పటికి తమకు గుర్తుండిపోతుందని, అందరూ గర్వించే క్షణాలుగా తాము ఆ సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకుంటామని చెప్పారు. తనకు పుట్టిన ఆడశిశువుకు సిందూర్ పేరు పెట్టుకోవడం గర్వకారణంగా భావిస్తున్నట్టు భతాహి బాబు గ్రామానికి చెందిన మరో మహిళ తెలిపింది. సిందూర పెరిగి పెద్దయిన తర్వాత తన పేరుకు అర్థం తెలుసుకుని భరతమాతకు పేరు తెస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పింది. ఆపరేషన్ సిందూర్‌కు గౌరవ సూచకంగా తన శిశువుకు సిందూర్ పేరు పెట్టుకున్నట్టు పడ్రౌన ప్రాంతానికి చెందిన ప్రియాంక దేవి తెలిపారు.



## పాక్ మిరేజ్‌ను కూల్చివేసిన భారత్

**న్యూఢిల్లీ, మే 12:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోను భారత ఆర్మీ తాజాగా విడుదల చేసింది. పాకిస్థాన్‌కు చెందిన మిరాజ్ యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఈ వీడియో ద్వారా భారత్ స్పష్టం చేసింది. 'గగనతలంలో శత్రువును ధ్వంసం చెయ్' అన్న క్యాప్షన్‌తో వీడియోను పంచుకుంది. ఈ వీడియోలో పాక్ మిరాజ్ శిథిలాలను కూడా చూపింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీ ఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## భారత్ దాడులకు బంకర్‌లో దాక్కున్న పాక్ ఆర్మీచీఫ్



**ఇస్లామాబాద్, మే 12:** ఆపరేషన్ సింధూర్ దెబ్బకు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టినట్లుగా భారత ఆర్మీ విడుదలచేసిన విడియోలను బట్టి అర్థం అవుతోంది. భారత్ చేసిన దాడులకు సంబంధించిన చిత్రాలను, విడియోలను భారత్ డిజిఎంఒ విడుదలచేసారు. విడియోల్లో పాకిస్థాన్‌కు భారీ నష్టం జరిగినట్లు కనిపించింది. ఇదిలా ఉండగా భారత్ జరిపిన దాడుల్లో నూర్ ఖాన్ వైమానికస్థావరం తీవ్రంగా నష్టపోయి నట్లు చైనా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఆ సమయంలో పాకిస్థాన్ ఆర్మీ ఆసిమ్ మునీర్ బంకర్‌లో దాక్కునట్లు తెలుస్తోంది. శనివారం తెల్లవారు ఝామున భారత క్షిపణులు నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై విరుచుకుపడి ఊహించనిరీతిలో దెబ్బ తీసాయి. దీనితో ఆసిమ్‌మునీర్ బెంబేలెత్తి పోయాడు వెంటనే రావల్పిండిలోని జనరల్ హెడ్‌క్వార్టర్స్‌లోని స్ట్రాంగ్ బంకర్‌లోకి తీసుకెళ్లి పోయినట్లు సమాచారం. నూర్‌ఖాన్ అత్యంత సున్నితమైన సైనిక ప్రాంతం. ఇక్కడ చాలా ప్రధానమైన స్క్వాడ్రాన్‌లు ఉంటాయి. సైనిక సరకు రవాణా సదుపాయాలు ఉంటాయి. సీ-130 ట్రాన్స్‌పోర్టర్‌ల వంటి కీలకమైన ఆస్తులను కలిగి ఉంటుంది. అంతేకాకుండా సాబ్-2000 సైనిక ఉపకరణాల రవాణా విమానాలు కూడా నిలిపి ఉంచుతారు. ఇక గాల్లోనే విమానాలకు ఇంధనాన్ని నింపే ఐఎల్-78 వంటి రీఫ్యూయలర్ విమానాలతోపాటు వివిఐపిలకు సంబంధించిన చిన్న విమానాలకు ఇదే కీలక స్థావరం. అలాగే భవిష్యత్ వైమానిక దళ నాయకులకు శిక్షణాస్థలం కూడా ఇక్కడే ఉంది. ఈ ప్రాంతం పాకిస్థాన్ వ్యూహాత్మకప్రణాళికలకు కీలకమైన ప్రాంతం. ఇక్కడినుంచే అణ్వాయుధ సామగ్రిని పర్యవేక్షిస్తుందిభద్రపరుస్తుంది. ప్రస్తుతం పాక్‌లో 170 లేదా అంతకంటే ఎక్కువ వార్‌హెడ్‌లు ఉన్నట్లు అంచనా. ఈ వార్‌హెడ్‌లు పాక్ వ్యాప్తంగా వివిధప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం. కేవలం 3 గంటల్లోనే నూర్‌ఖాన్, రఫీకీ, మరిద్, సుక్కూర్, సియాల్‌కోట్, పస్రూర్, చునియన్, సర్గోధ, స్కారు, భోలారి జాకోబాద్‌ల తోసహా 11స్థావరాలపై భారత్ దాడిచేసినట్లు మే 11న జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో డిజిఎంఒ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్‌ఘాయ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.

## మూడు రోజులు అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు

**న్యూఢిల్లీ, మే 12:** భారత వాతావరణ శాఖ ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు చోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరుగా వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే రానున్న మూడు రోజుల పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిస్తే, మరోవైపు వేడి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఐఎండీ అంచనా ప్రకారం మే 12 నుంచి 15 వరకు ఉరుములు మెరుపులతో పాటు బలమైన గాలులు వీస్తాయి. ఇవి కొన్ని ప్రాంతాల్లో ఉపశమనం కలిగించేలా ఉంటే, మరికొన్ని చోట్ల ఆందోళనకరంగా ఉంటాయని ఐఎండీ పేర్కొంది. దేశరాజధాని ఢిల్లీలో రానున్న ఐదు రోజుల పాటు వాతావరణం చల్లగా ఉంటుందని సూచించింది. తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. విభిన్న వాతావరణ మార్పులు కారణంగా మే 11,12 తేదీల్లో జమ్మూకశ్మీర్, లద్ధాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో 40-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని అంచనా వేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు న్నాయని, ఈ రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, అస్సోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ముఖ్యంగా అస్సోం, మేఘాలయ రాష్ట్రాల్లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఒడిశా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది. బెంగాల్, బిహార్, ఝార్ఖండ్ తూర్పు ఉత్తరప్రదేశ్‌లో వేడి గాలులు వీస్తాయని పేర్కొంది. ఇక ఉత్తరప్రదేశ్‌లోని 20 జిల్లాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది ఐఎండీ. ఆదివారం ఆగ్రాలో గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. దీంతో హోర్డింగ్స్, చెట్లు కూలిపోవడం వంటివి జరిగాయి.

## ఉగ్రవాదిని మౌలానాగా చూపించే యత్నం

### అడ్డంగా బుక్ అయిన పాక్

**న్యూఢిల్లీ, మే 12:** సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషించే క్రమంలో పాకిస్థాన్ తప్పుల మీద తప్పులు చేస్తోంది. తాజాగా ఆ దేశం మరో తప్పు చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. అగ్రరాజ్యం అమెరికా ప్రకటించిన ఉగ్రవాది హాఫీజ్ అబ్దుర్ రవుఫ్‌ను మోలానాగా చిత్రీకరించే ప్రయత్నాన్ని పాక్ చేసింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవా దులకు పాకిస్థాన్‌లో ఇటీవల అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అబ్దుర్ రవుఫ్ మోలానాగా వ్యవహరించారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అంతేకాదు ఈ ఆపరేషన్‌లో మర ణించిన ఉగ్రవాదుల శవ పేటికలకు పాకిస్థాన్ జాతీయ జెండాలను చుట్టారు. అదే సమయంలో హాఫీజ్ రవుఫ్ పక్కనే ఆర్మీ అధికారులు సైతం ఉన్నారు. అయితే మీడియా ముందుకు వచ్చే సమయంలో హాఫీజ్ టోపి ధరించాడు. ఆర్మీ అధికారులు సూచన మేరకే అతడు టోపీ ధరించాడనే చర్చ అయితే జరుగుతోంది. హాపీజ్ రవుఫ్ చిత్రాలు బహిర్గతం కావడంతో భారత్ అధికారులు న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పందించారు. ఈ ఫోటోను వివరిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తుందనడానికి ఇది తిరుగులేని రుజువు అని వారు కుండ బద్దలు కొట్టారు. మరోవైపు హాపీజ్ రవుఫ్ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఉగ్ర వాద సంస్థలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అంతేకాదు జైషే మహమ్మద్ మసూద్ అజార్ సోదరుడే ఈ హాఫీజ్ రవుఫ్.

## టిబెట్, పాక్‌లో భూకంపం: తీవ్రత 5.7గా నమోదు



**టిబెట్, మే 12:** టిబెట్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. పాక్‌ను వణికించిన భూకంపం భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో అల్లాడిపోయిన పొరుగు దేశం పాకిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. శనివారం ఉదయం పాక్‌లో భూ ప్రకంపనలు నమోదైన విషయం తెలిసిందే. మూడు రోజుల వ్యవధిలోనే తాజాగా మరోసారి అక్కడ భూమి కంపించింది. సోమవారం మధ్యాహ్నం 1:26 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. అంతకుముందు శనివారం తెల్లవారుజామున 01.44 గంటలకు పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 4.0గా నమోదైంది. ఇటీవల పాక్‌లో వరుస భూకంపాలు సంభవిస్తున్నాయి. పాక్ యురేషియన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ప్రదేశంలో ఉంది. దాంతో తరచుగా అక్కడ భూకంపాలు వస్తుంటాయి. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తున్వా, గిల్గిట్‌బాల్టిస్థాన్ తదితర ప్రాంతాలు యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున ఉండడం వల్ల భూకంపాల బారినపడుతున్నాయి.

## రహస్యాలకు యత్నిస్తున్న పాక్ గూఢచారులు



### వెల్లడించిన భారత నిఘా వర్గాలు

**న్యూఢిల్లీ, మే 12:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇరుదేశాలు ప్రయ త్నాలు చేస్తున్న క్రమంలో పాక్ గూఢచారులు మాత్రం భారత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు తాము భారత్ రక్షణ శాఖ అధికారులుగా పేర్కొంటూ జర్న లిస్టులకు ఫోన్‌చేసి 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి సైనిక అధికారులు చేసే బ్రీఫింగ్, పాక్ విషయంలో చేసే ప్రణాళికలు మొదలైన సమాచారాన్ని సేకరిస్తున్నారని భారత నిఘా వర్గాలు పేర్కొన్నారు. పాక్ దాడిలో భారత్‌లోని ఏయే ప్రాంతాల్లో ఎంత నష్టం జరిగిందనే విషయాలపై కూడా వారు ఆరా తీస్తున్నట్లు వెల్లడించాయి. ఇతర జర్న లిస్టులు, పలువురు పౌరులకు కూడా గూఢచారుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నట్లు సమాచారం. ఈ కాల్స్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నుంచి వస్తున్నట్లు చూపిస్తున్నా యని, కానీ భరాత అధకారులెవరూ అటువంటి కాల్స్ చేయరని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అటువంటి కాల్స్ వస్తే ఆన్సర్ చేయవద్దని తమకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది.

ఇందులో భాగంగా నేడు ఇరుదేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్‌ల మధ్య హాట్‌లైన్‌లో చర్చలు జరగను న్నాయి. భారత్, పాక్ చర్చల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోబాల్, త్రివిధ దళాధిపతులు, పలువురు ఉన్నతస్థాయి సైనికాధికారులతో సమావేశమయ్యారు.

## మా యుద్ధవిమానం ధ్వంసమైంది

### దాయాది దేశం అంగీకారం

**ఇస్లామాబాద్, మే 12:** ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్‌చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ 'భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది' అని వెల్లడించారు.

## పాక్ ఊసరవెల్లి, ఆ మాటలు నమ్మొద్దు

### బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ భారత్‌కు హెచ్చరిక



**క్వెట్టా, మే 12:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ సైన్యం నియంత్రణ రేఖ వెంట కవ్వింపులకు పాల్పడటంతో భారత్ తిప్పికొట్టింది. ఈ క్రమంలో కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ చేసిన ప్రతిపాదనకు భారత్ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ స్పందించింది. పాకిస్థాన్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని పరోక్షంగా హెచ్చరించింది. పాకిస్థాన్ ఊసరవెల్లిలా రంగులు మారుస్తుందని వ్యాఖ్యానించింది. పాకిస్థాన్ నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదరభావం ప్రవచనాలు కేవలం మోసమని పేర్కొంది. ఆ దేశంతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీకి విదేశీ మద్దతు ఉందంటూ వస్తున్న విమర్శలను బలూచిస్థాన్ తోసిపుచ్చింది. తాము కీలు బొమ్మలం కాదని, పాకిస్థాన్ ఏం చేసినా చూస్తూ మౌనంగా ఉండబోమని పేర్కొంది. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రస్తుత, భవిష్యత్తు సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో తమకు సరైన స్థానం ఉందని చెప్పింది. తనను తాను డైనమిక్, నిర్ణయాత్మక పార్టీగా అభివర్ణించుకుంది. పాకిస్థాన్లోని బలూచ్ ప్రావిన్స్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. అయితే దేశ వ్యవసాయ యోగ్య భూమిలో బలూచ్ వాటా కేవలం 5 శాతం మాత్రమేనని వెల్లడించింది. బలూచ్‌లో కఠినమైన ఎడారి వాతావరణం ఉంటుందని, అందుకే పేదరికం ఎక్కువని బీఎల్‌ఏ తెలిపింది. ఎడారి ప్రాంతం కావడంతో జనాభా తక్కువగా ఉంటుందని, అందుకే అభివృద్ధికి దూరంగా ఉందని పేర్కొంది. అందుకే బలూచ్‌లో అనిశ్చితి నెలకొని వేర్పాటువాదులు శక్తిమంతమయ్యారని చెప్పింది. ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలని బలూచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారని తెలిపింది.

### చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

## 13 మంది మృతి, మరో 30 మందికి గాయాలు



**నయారాయ్‌పూర్, మే 12:** పెళ్లి వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ శాతం మహిళలే ఉన్నారు. వారితో పాటు నలుగురు చిన్నారులు కూడా ఈ ప్రమాదంలో మరణించారు. ఈ ఘటన చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్ బలోదబజార్ రోడ్డులోని సారగావ్ సమీపంలో జరిగింది. ఈ ప్రమాదం సోమవారం తెల్లవారు జామున జరిగినట్టు తెలుస్తోంది. పోలీసుల వివరాల ప్రకారం చటౌడ్ గ్రామానికి చెందిన కొందరు తమ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలో పాల్గొనడానికి చౌతియా ఛత్తీ గ్రామానికి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే వివాహం పూర్తయ్యాక ఓ వాహనంలో రాయ్‌పూర్‌కు బయల్దేరారు. వారు ప్రయాణిస్తున్న వాహనం బలోదబజార్ రోడ్డులోని సారగావ్ సమీపంలోకి రాగానే వేగంగా వచ్చిన ఓ ట్రక్కు ఆ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందగా 30 మందికిపైగా గాయపడ్డారు. అందుకున్న సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలతో పాటు గాయపడిన వారిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. అయితే గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇక మృతుల్లో తొమ్మిది మంది మహిళలతో పాటు నలుగు చిన్నారులు ఉన్నట్టు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు.

# తెలంగాణ దివాలాకు ఈటల ఓ కారణం

## బిజెపి ప్రెసిడెంట్ పదవి దక్కలేదన్న ఆక్రోశంతో సిఎంపై అవాకులు, చెవాకులు

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతోతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేశ్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణ ధనిక రాష్ట్రమైనప్పటికి దివాలా తీయడానికి కారణం కెసిఆర్ అలీబాబా దొంగలముఠా లో ఒకరైన ఈటెల రాజేందర్ కూడా ఒక కారణమని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ బిజెపి ప్రెసిడెంట్ పదవి దక్కలేదన్న అక్రోశంలో ఈటల రాజందర్ అంకెలగారడీతో తప్పుడు ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజారంజక పాలనపై అవాకులు చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. ఎంతో రాజకీయ అనుభవం ఉండి సిఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం దారుణమన్నారు. ఈటల మాట్లాడిన తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని మహేష్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టాను సారం వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈటల రాజేందర్ రెడ్డి కులమా? ముది రాజు కులమా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హైడ్రా గురించి మాట్లాడే ఈటల దేవాదాయ శాఖ భూములను కబ్జా చేశారని కేసు ఉన్న విషయం మర్చిపోయారా? అని టీపిసిసి చీఫ్ నిలదీశారు. బిఆర్ఎస్ హయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల ఉండగానే రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని గుర్తు చేశారు. వెనుకబడిన తరగతుల బిడ్డవై కేసిఆర్ కి అడుగులకు మడుగులు వత్తి, చివరాఖరికి మోసపోయి గత్యంతరం లేని పరిస్థితుల్లో బిజెపి లో చేరాడని ఎద్దేవా చేశారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో చేతగాని, దద్దమ్మ మంత్రులుగా ఉన్నటువంటి ఈటల సిఎం రేవంత్ గురుంచి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ పడిపోతుందని విమర్శలు చేసే ఈటల వంటి నేతలను సూటిగా అడుగుతున్నా రైతు రుణ మాఫీ, 60 వేల పైగా ఉద్యోగాలు, మహిళలకి బస్సుల్లో ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీతో పాటు విద్య, వైద్యం, పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ప్రభుత్వం పై విష ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని అని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాద్యం ఉన్నప్పటికీ సంక్షోభాన్ని అధిగమించి కాంగ్రెస్ సంక్షేమ పాలన అందిస్తోందని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతాపార్టీ నేతలు అడుగడుగునా అడ్డ పడుతున్నారని ఆరోపించారు. బిజెపిలో ఆధిపత్యం కోసం. ఈటల, బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బిసి బిడ్డలుగా ఉండిబిసి బిల్లు పట్ల కక్షపూరిత వైఖరిని అవలంబిస్తున్న విమర్శించారు. బిజెపినేతలు తెలంగాణలో జరుగుతున్న అద్భుతమైన అభివృద్ధి సంక్షేమ పాలన తీరు చూసి జీర్ణించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతూ సద్వి విమర్శ చేయలేగానీ స్వార్థంతో నోటికొచ్చింది మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని టీపిసిసి చీఫ్ స్పష్టం చేశారు. విలేఖరుల సమావేశంలో ఎంపీ అనిల్ కుమార్, కొమురయ్య, నిజాముద్దీన్, ఇందిరా శోభన్, భాస్కర్ యాదవ్ లు పాల్గొన్నారు.

# లెఫ్ట్ నుంచి రైట్‌కు పోవడంతో ఆలోచన కోల్పోయిన ఎంపి ఈటల

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ఎంపి ఈటల రాజేంద్ర మీరు కమ్యూనిస్టు భావాజాలం ఉండి బీజేపీలోకి వెళ్లారు బీజేపీలో లెఫ్ట్ వింగ్ నుంచి రైట్ వింగ్‌కు పోవడం వల్ల ఆలోచన విచక్షణ కోల్పోయినట్లున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో పంచాయితీ పెట్టుకుని బిజెపిలోకి వెల్లి అక్కడ పరిస్థితి అర్థం కాక ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తారని ఆశించడమే కాదు, రాష్ట్రానికి సీఎం అవుదామని పిచ్చి ఆలోచనతో ఉండి విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బీజేపీ సీనియర్ నాయకులు మిమ్మల్ని ముందుకు వెల్లడం లేదు అందువల్ల మీరు వివాదాస్పద వ్యాఖలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మీ పార్టీలో కలిగే ఒత్తిడిని సిఎం రేవంత్ రెడ్డిపై విమర్శలతో వేయడం సరియైనది కాదని హితవుచెప్పారు. మీ సమస్య అంతా బీజేపీ పార్టీలో ఉంది. అక్కడనే తేల్చుకో అని సలహా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షు డివి అవుతావని భావించావు, కాని కాలేకపోతున్నావు సీఎం రేవంత్ రెడ్డిని తిడితే పదవులు వస్తాయని భ్రమిస్తున్నారు. మీ అధిష్ఠానం వద్ద మంచిపేరు నీకు లేదు మీ ప్రధాన శత్రువు బిజెపి ఈటలకు ఏలాంటి ప్రాధాన్యత ఇవ్వొద్దని ఇప్పటికే బిఆర్ఎస్ నుంచి సూచన వచ్చింది. బీజేపీలో నాయకులతో కేసీఆర్‌తో సంబంధాలు ఉన్నాయన్నని వారు ఎలా చెబితే బిజెపి విధానం అలా నడుస్తోందని చామల తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు బుద్ధపూర్ణిమ శుభాకాంక్షలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** గౌతమ బుద్ధుని జయంతి, బుద్ధ పూర్ణిమ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి ప్రగతి కోసం బౌద్ధం చూపిన బాట నేటికీ ఆచరణీయమన్నారు. తెలంగాణ సమాజపు మానవత్వ పరిమళాలు, శాంతి సహనంతో కూడిన అహింసాయుత జీవన విధానం.. వీటిలోని మూలాలు బౌద్ధ వారసత్వం నుంచే అలవడ్డాయని అన్నారు. అరుదైన బౌద్ధ చారిత్రక సంపద.. గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాలను అల్లుకొని తెలంగాణలో బౌద్ధం పరిఢవిల్లిందనడానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. నాగార్జున సాగర్‌లో బుద్ధవనం అంతర్జాతీయ బౌద్ధ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, రాష్ట్రంలోని బౌద్ధ వారసత్వ కేంద్రాలను పునరుజ్జీవింపచేసి ప్రపంచ బౌద్ధ పటంలో తెలంగాణకు సముచిత స్థానాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# భూభారతి పైలట్ మండలాల్లో స్పీడ్‌గా పరిష్కారమతున్న భూసమస్యలు

### జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :భూ భారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న మద్దూర్, లింగంపేట, వెంకటాపూర్, నెలకొండపల్లి 4మండలాల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూభారతి అమలుపై సోమవారం ములుగు, కామారెడ్డి, ఖమ్మం, నారాయణపేట జిల్లాకలెక్టర్లతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి మార్గం సులు వైందన్నారు. రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూకార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారంలభిస్తుందని ,ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు లేకుండా వారి భూ సమస్యలను పరిష్కారం చూపిస్తారన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను తిరస్కరించాల్సి వస్తే లోతుగా, క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. సోమవారం నుంచి తహాశీల్ధార్లకు ఆన్‌లైన్ నమోదు సౌకర్యం కల్పించామని 4 జిల్లాల పరిధిలో వచ్చిన దరఖాస్తులు, ప్రధాన సమస్యలపై చర్చించి నెలాఖరు కల్లా ఒక పరిష్కారానికి రావాలన్నారు. దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఇతర ప్రాంతాల నుంచి అవసరమైన నైపుణ్యవంతులైన సిబ్బందిని పంపించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలోకూడా ఎప్పటికప్పుడు అర్హుల జాబితాలను ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు పంపించి ఆమోదం తీసుకోవాలని, వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలన్నారు. సమావేశంలో సిసిఎల్ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మకరంద్ నాలుగు జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### త్రిసభ్య కమిటీకి రాష్ట్ర ఉద్యోగ సంఘాల జెఎసి చైర్మన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ సంఘాల చైర్మన్ లచ్చి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రీ మెన్ ఆఫీసర్స్ కమిటీ ముందు హాజరై ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం(సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ (ఓపిఎస్) పునరిద్ధంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, 317 జివో ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలన్నారు. వీటితో పాటు జేఏసీ భాగస్వామ్య సంఘాలఉద్యోగుల ప్రత్యేక సమస్యల పట్ల ఆయా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించి కమిటీ ప్రభుత్వం తో చర్చించి పరిష్కారం కొరకు కృషి చేయగలమని హామీ ఇచ్చినట్లు లచ్చిరెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్‌లో కవిత పరిస్థితి కరివేపాకు వంటిది

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో కరివేపాకుల కవిత పరిస్థితి దాపురించిందని ప్రభుత్వ విప్ ఐలయ్య ఎద్దేవా చేశారు. సోమవారం సిఎల్‌పిలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు , కవిత ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ లో మూడు ముక్కలాట నడుస్తోంది. అందుకే కవితను బయటకు పంపించాలని చూస్తున్నారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్ర పార్టీ నుంచి బయటకు పంపినట్లే కవిత కూడా బయటకు పంపుతారని చరిత్రను వివరించారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగు తున్నందువల్లనే రైతు బంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోంది. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు మాట్లాడితే బాగుండేది పార్టీలో విలువగౌరవం లేకపోవడం వల్లనే కవిత మాట్లాడుతోందని ఆయన అభివర్ణించారు.

మీ నాన్న చేసిన అప్పులు, మీ అన్న చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కవిత నువ్వు లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లావు కానీ తెలంగాణ ప్రజల కోసం జైలుకు పోలేదని గుర్తుచేశారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బిఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ధన్యవాదాలు భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చింది సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత మాట్లాడారని అన్నారు. బిఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలు గా మారబోతుందని బీర్ల జోస్యం చెప్పారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్ల దండుకుని ఆ రోజు మాట్లాడకుండా, ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.

## సైన్యానికి దేశమంతా సంఘీభావం తెలిపినా

# కేంద్రం పోరాటం ఆపేయడం కలచివేసింది

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, మే 12, ప్రభాతవార్త :** ముక్తకంఠంతో సైన్యానికి దేశం మొత్తం సంఘీభావం తెలిపిన కేంద్ర ప్రభుత్వం పోరాటం ఆపివేయడం కలిచివేసిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ సైనికులు చేసిన పోరాటం ఎటు వంటి రూపం దాల్చాక ముందే ఒక్క ట్విట్టర్‌తో దేశ సార్వ భౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా మిగిల్చారని తెలిపారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీలా దాయాది దేశాన్ని కట్టడి చేయలేక పోయారని తెలిపారు. అనాడు చిన్నచిన్న ఘటనలు జరిగితే అప్పటి ప్రధాని మన్మోహన్‌ను ప్రశ్నించిన మోడీ ఇప్పుడు చేసిందేమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చర్యలకు దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా మద్దతు ఇస్తామంటే ట్విట్టర్‌కు స్పందిచడం అందరిని కలిచివేసిందన్నారు. యుద్ధ విరమణ ఎందుకు జరిగిందో పార్లమెంట్ వేదికగా చర్చలు జరగాలని రాహుల్‌గాంధీ, మల్లికార్జున్‌ఖర్గే కోరుతున్నారని తెలిపారు. ట్విట్టర్‌కు ఎందుకు స్పందించారో ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలన్నారు.

అసదుద్దీన్ ఓవైసీ ఎంఐఎం వారు కూడా పాకిస్తాన్‌పై చేసే దాడులకు మద్దతిస్తే విరమణ చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. జరిగిన పరిణామాలు, ఎందుకు విరమణ చేయాల్సి వచ్చిందో జరిగిన సంఘటనపై ముఖ దర్శనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చర్చలు లేకుండా ఒక ట్విట్టర్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే సైనికుల మనోధైర్యం దెబ్బతిందన్నారు. ఎందుకు పోరాటాన్ని ఆపారాని దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని ఒక భారత దేశ పౌరుడిగా నేను ప్రధానినీ ప్రశ్నిస్తున్నన్నారు.

సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ తదితరులు ఉన్నారు.

# బ్యాంకుల జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాసం వర్తింపచేయాలి : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇచ్చే సబ్సిడీ రుణాలను ప్రతి దరఖాస్తుదారునికి వర్తింపచేయాలని బిసి సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జరిగిన 13 బిసి సంఘాల సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి నిర్దేశించిన 6వేల కోట్లు బడ్జెట్‌ను 15వేల కోట్లుకు పెంచాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంలో 50వేలు, లక్ష, 2లక్షలు, 3లక్షలు, 4లక్షల చొప్పున సబ్సిడీ కింద రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే దీనికి సంబంధించి రాష్ట్రంలో 16.26లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. అయితే ఈ రాజీవ్ యువ వికాసం పథకానికి గందరగోళం పరిస్థితులు ఏర్పాటు అయినట్టు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ పథకానికి సిబిల్ స్కోర్ అంటూ ముడిపెట్టి యువతకు రుణాలు అందకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఇప్పటికే సిబిల్ స్కోర్‌తో ముడిపెట్టి బీసీలకు చెందిన 5,35,666 దరఖాస్తులలో సగం దరఖాస్తులు తిరస్కరించినట్టుగా తెలుస్తుందన్నారు. సెలక్షన్ ప్రాసెస్‌లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# చెన్నై విద్యార్థినిపై ఇద్దరు లైంగికదాడి

### ఆలస్యంగా వెలుగులోకి..

**హైదరాబాద్ (కొంపల్లి), మే 12, ప్రభాతవార్త:** చెన్నై విద్యార్థినిపై తోటి విద్యా ర్థి సహా అతడి మిత్రుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఈ నెల 4న సైబరాబాద్ కమిషనరేట్ బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని చెన్నైలోని కళాశాలలో బయోమెడికల్ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. అదే కళాశాలకు చెందిన అజయ్ బిటెక్ చదువుతున్నాడు. వీరిద్దరు స్నేహితులే. ఈ నెల 3న హైదరాబాదులో ఉన్నతవిద్య అడ్మిషన్‌ల కొరకు హైదరాబాదు వెళ్లి వద్దామంటూ తన స్నేహితురాలికి అజయ్ చెప్పాడు. అందుకు సమ్మతించిన ఆమె అజయ్‌తో కలిసి హైదరాబాదులోని నిజాంపేట రాజీవ్‌గృహకల్పకు వచ్చారు. అజయ్ మిత్రుడు హరి వీరికి తన ఫ్లాట్లో ఉండడానికి అంగీక రించాడు. దీంతో ఈనెల 4వ తేదీ రాత్రి ముగ్గురు కలిసి పార్టీ చేసుకున్నారు. అనంతరం మద్యం మత్తులో అజయ్ తన స్నేహితురాలిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం హరి కూడా ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తిరగబడి కేకలు వేయగా ఇరుగుపొరుగు గమనించి బాచుపల్లి పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేశారు. రాత్రి 1 గంటకు బాచుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి నిందితులు అజయ్, హరిలను అదుపులోకి తీసుకుని పోలీసు కస్టడీకి తరలించారు. బాధితురాలిని వైద్యపరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిందితులను సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు. బాచుపల్లి పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాచుపల్లి ఎస్‌హెచ్ఒ ఉపేందర్‌రావు తెలిపారు.

# ట్రంప్ ప్రకటన భారత్‌కు తలవంపు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్

**హైదరాబాద్ (చిక్కపల్లి), మే 12, ప్రభాతవార్త:** పాకిస్థాన్‌తో భారత్ చేస్తున్న ఉగ్రవాద నిర్మూలన యుద్ధం ట్రంప్ మధ్యవర్తిత్వంలో ముగిసినట్టుగా ట్రంప్ ప్రకటించుకోవటం భారతదేశానికి తలవంపుగా ఉన్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ అన్నారు. ట్రంప్ భారతదేశంతో మరీ ప్రత్యేకంగా మోడీతో స్నేహంగా ఉన్నట్లు నటిస్తూనే పాకిస్థాన్‌కు పూర్తి సహ కారం అందిస్తున్నట్టుగా ఈ యుద్ధం ద్వారానైనా మోడీ అర్థం చేసుకుంటే మంచిదన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ట్రంప్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులను తొలగించటానికి అమెరికా ప్రభావం కింద నడుస్తున్న ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మానిటర్ ఫండ్) సంస్థ నుండి లక్ష కోట్ల డాలర్ల అప్పు పాకిస్థాన్‌కు ఇప్పించటంలో ట్రంప్ కపటనాటకం భారత ప్రజలకు పూర్తిగా అర్థమయిందన్నారు. గతంలో అమెరికా ప్రోద్బలంతో మొదలైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ట్రంప్ ముగిస్తానని ప్రకటించి దాని కొరకు ఉక్రెయిన్‌పై అక్రమంగా ఒత్తిడి తీసుకొచ్చి ఉక్రెయిన్‌లో ఉన్న ఖనిజ సంపదను అమెరికాకు ధారాదత్తం చేయాలని డిమాండ్ చేయటం దుర్మార్గమన్నారు. తప్పని పరిస్థితుల్లో ఉక్రెయిన్ ప్రభుత్వం ఖనిజ సంపద అమెరికాకు ధారాదత్తం చేసే ఒప్పందంపై సంతకాలు చేయాల్సి వచ్చింది. అలాగే పాలస్తీనా దేశంపై ఇజ్రాయెల్‌ను అమెరికా ఉసిగొల్పి యుద్ధాన్ని ప్రోత్సహించింది. అలాంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధాన్ని ఆపుతానని, దానికొరకు గాజా ప్రాంతాన్ని ట్రంప్‌కు ధారాదత్తం చేయాలని షరతు విధించటం ట్రంప్‌లో దాగి ఉన్న రాక్షసుడు బయటపడుతున్నాడు. ఉక్రెయిన్‌లోను, ఇజ్రాయెల్‌లోను యుద్ధానికి పూర్తి కారకులు అమెరికా ప్రభుత్వమేననేది జగమెరిగిన సత్యం. ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషించేది అమెరికా అనేది అందరికి తెలిసిన విషయమని ఆయన అన్నారు.

# అమెరికా వద్దంటే యుద్ధం ఆపిన బిజెపి.. ఆ దేశాన్ని లెక్కచేయని వీరవనిత ఇందిర

### రేవంత్‌రెడ్డిని దూషించినా కాంగ్రెస్‌ని తిట్టినా ఒక్కటే

### హైబ్రిడ్ రాజకీయం కాదు.. నాది నాటు రాజకీయం

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** అమెరికా వద్దంటే బిజెపి ప్రభుత్వం ఎందుకు యుద్ధం ఆపింది, ఇందిరాగాంధీ అమెరికాను లెక్కచేయకుండా బంగ్లాదేశ్ ఆవిర్భావం వరకు పోరాడిన వీరవనిత ఇందరాగాంధీ అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖ రులతో మాట్లాడుతూ 1971లో ఇందిరాగాంధీ భయంకర యుద్ధం చేయడమే కాకుండా ఆమె తీసుకొన్న నిర్ణయాలు యావత్ ప్రపంచం మెచ్చుకొందని గుర్తుచేశారు. ఇందిరాగాంధీని అటల్ బిహార్ వాజపాయి అపరకాళీగా వర్ణిస్తూ ప్రశంసించారని, అమెరికా ఒత్తిడిని కూడా డోంట్ కేర్ అని పాకిస్థాన్ పై యుద్ధం చేసిన వీరనారి ఇందిరా గాంధీ అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ నాయనమ్మ చరిత్ర ఇది, బిజెపి వాళ్లకు గాంధీ కుటుంబం పై ఏడుపులు ఎక్కువ చేతలు తక్కువ అని అపహాస్యం చేశారు. రేవంత్‌రెడ్డిని దూషించినా కాంగ్రెస్‌ను దూషించినా ఒక్కటే రండ అంటే అర్థం ఏంటో ఈటెల చెప్పాలి దానికి సమాధానం నేను చెబుతా అని ఆగ్రహంవ్యక్తం చేశారు. బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ వలే హైబ్రిడ్ రాజకీయం కాదని, నాది నాటు రాజకీయం నేను అండర్‌ఏజ్‌లోనే 19 ఏళ్ళకు కౌన్సిలర్‌ను అయినాను అప్పుడు నువ్వు చదువుకొంటున్నావ్ అని ఆయన అన్నారు. నేను రౌడీలకు రౌడీని మంచోడికి మంచోడిని నువ్వు ఎక్కువ ఫీల్ కాకు అంత అవసరం లేదు అని ఈటెల పై విరుచుకు పడ్డారు. కెసిఆర్ పార్టీ పెట్టకపోతే ఈటల ఎవరు అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎవరి వల్ల నువ్వు లీడర్ అఆయ్యావు నీకే అంత ఉంటే మాకు ఎంత ఉండాలి నువ్వు ఒక్క తిట్టుతిడితే మేం వంద తిడుతం కంట్రోల్‌లో ఉండి పరువు కాపాడుకో అని ఆయన హితవు చెప్పారు. బిఆర్ఎస్‌లో పెద్ద నసగాడు ఎందుకని కెసిఆర్ ఈటెలను బయటకు పంపారని ఆయన వివరించారు. ఈటెల రాజేందర్ నువ్వు బిజెపిలో నాకంటే చిన్న పిల్లవాడివి నా చరిత్ర తెలియాలంటే కిషన్‌రెడ్డిని వెంకయ్యనాయుడు, భగవంత్‌రెడ్డిని అడుగు అని అన్నారు. ఈటెల రాజేందర్ నాన్సెన్స్ కామెంట్లు చేయకు అని అన్నారు.

# కౌలు రైతుల హామీలు తక్షణమే అమలు చేయాలి

### సాగుదారు గుర్తింపు కార్డుల చట్టాన్ని అమలు చేయాలి

### రైతు స్వరాజ్య వేదిక డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలో లక్షలాది కౌలు రైతులు అనేక సంవత్సరాలుగా గుర్తింపు లేక, ఎటువంటి ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందక అప్పుల ఊబిలో పడి ఆత్మహత్య చేసుకుంటున్న వారిని ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రైతు స్వరాజ్యవేదిక ప్రతినిధులు

చేసింది. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికారాబాద్ జిల్లా పెరిగి మండలానికి చెందిన కురువ మంజుల. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం జి చెందిన రమాకాంత్, కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన మాదాసు మాధవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలానికి చెందింగ్ చాపల సుజాత, భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు చెందింగ్ ముదస్తు సుమలత, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు గ్రామానికి చెందిన జెడి శ్రీనివాస్ , ఎం.రమేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కు చెందిన రాందాస్, రైతు స్వరాజ్య వేదిక నుండి బి. కొండల్ కన్నెగంటి రవి, విస్సా కిరణ్ కుమార్, ఎస్. ఆశాలత తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన కౌలు రైతులు నిరాశకు లోనవు తున్నారని, తక్షణం 2025 ఖరీఫ్ సీజన్ నుంచి కౌలు రైతులు గుర్తింపు కోసం చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక డిమాండ్ చేశారు. రైతు స్వరాజ్య వేదిక, ఇతర రైతు సంఘాల ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొని 2011 భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కౌలు రైతులను పూర్తిగా నిరక్ష ్యం చేసి, కౌలుదారులు సంబంధం లేదని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తనకు న్యాయం జరుగుతుందని నమ్మిన తమకు ఇప్పటి వరకు నిరాశే ఎదురయిందని కౌలు రైతులు బాధ వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన కురువ మంజుల. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం జి చెందిన రమాకాంత్, కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన మాదాసు మాధవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలానికి చెందింగ్ చాపల సుజాత, భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు చెందింగ్ ముదస్తు సుమలత, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు గ్రామానికి చెందిన జెడి శ్రీనివాస్ , ఎం.రమేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన రాందాస్, రైతు స్వరాజ్య వేదిక నుండి బి. కొండల్ కన్నెగంటి రవి, విస్సా కిరణ్‌కుమార్, ఎస్. ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# కాలు నరం తెగిందని ఆస్పత్రికెళ్తే తలకు ఆపరేషన్!

### ఆస్పత్రిలో మృతి

**హైదరాబాద్ (దుండిగల్), మే 12, ప్రభాతవార్త:** కాలు నరం తెగిందంటూ ఆస్పత్రికి వెళ్తే... తలకు ఆపరేషన్ చేసి ప్రాణాలు తీసిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేటలోని ఎరకారం గ్రామానికి చెందిన కుర్ర పరమేష్(26) హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో ఉంటున్నాడు. ఈ నెల 5న బహదూర్‌పల్లిలోని ఒక ఇంట్లో ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో ఇంటి సామాను తరలించేందుకు పనికివెళ్లాడు. సామను షిఫ్ట్ చేస్తున్న క్రమంలో రేకు లాంటి వస్తువు పర మేశ్ కాలికి తగిలి నరంతెగి రక్త స్రావం అయింది. దాంతో గమ నించిన తోటి పనివారు దగ్గర్లో ఉన్న బహదూర్‌పల్లిలోని ఎస్.వి.సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి చికి త్స అందించారు. రెండు రోజులు చికిత్స చేసిన ఆస్పత్రి యాజమాన్యం, రోగి కోలుకున్నాడని రేపు డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. నాలుగు రోజులు గడిచినా పరమేశ్‌ను డిశ్చార్జ్ చేయట్లేదని అడగ్గా.. పరమేష్ తలలో రక్తం గడ్డ కట్టిందని, ఆపరేషన్ చేశామని, అతని పరిస్థితి సీరియస్‌గా ఉందంటూ వైద్యులు చెప్పారు. తలకు ఆపరేషన్ ఎందుకు చేశారని నిలదీస్తే వైద్యులు సమాధానం దాటవేశారనీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉం డగా రోగి పరమేశ్ బతికే ఛాన్స్ తక్కువని అక్కడి వైదులు చెప్పడంతో కుటుంబీకులు అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. తీరా గాంధీ ఆసుపత్రి వైద్యులు రోగి పరమేశ్ మరణించాడని చెప్పడంతో బాధితు కుటుంబ సభ్యులు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ప్యాకర్స్ అండ్ మూవర్స్ వాళ్లపై ఫిర్యాదు ఇవ్వండని అన్నారు. ఎస్.వి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష ్యంతో పరమేశ్ చనిపోతే, ఆస్పతిపై చర్యలు తీసుకోకుండా తమకు అన్యాయం చేస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


పరమేశ్ (ఫైల్)

# కుటుంబంలా పనిచేయడం వల్లనే నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాం

## ఉద్యోగులు, సిబ్బంది ముఖాముఖీ కార్యక్రమంలో

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే12:** విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినప్పటికీ క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేసే స్థాయికి ఈ రాష్ట్రం ఎదగడానికి అకుంఠిత దీక్ష,నిబద్ధతతో సిబ్బంది కుటుంబం వలె పనిచేయడం వల్లనే సాధ్యమైందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాత్రి ప్రజాభవన్‌లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్,మెయింటెనెన్స్ సిబ్బందితో ఆయన ఇంట్రాక్షన్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంట్ ఉండదని దుష్ప్రచారం చేసిన వారికి చెంపపెట్టు లాగా ఈ ఏడాది మార్చిలో 17,162 మెగావాట్లకు పైగా పీక్ డిమాండ్ వచ్చినప్పటికి ఒక్క నిమిషం కూడా కరెంట్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి వారి విమర్శలను తిప్పి కొట్టిన విద్యుత్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉన్నత స్థాయిలో నేను,యజమాన్యాలు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో అమలు చేస్తున్న మీ సేవలను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బందిని ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను అధికారంలోకి రాగానే పరిష్కరించి వేల మందికి పదోన్నతులు కల్పించామన్నారు. మనందరం ఒకటే అన్న భావన కల్పించేందుకు డిస్కం కంపెనీలో పనిచేస్తున్న లైన్‌మెన్ నుంచి సిఎండి వరకు ఒకే తరహా యూనిఫాం తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా నిఫ్ట్‌తో డిజైన్ చేయించి విద్యుత్ సిబ్బందికి డ్రెస్సులు ఇస్తామని ప్రకటించారు. నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం మాది కాదని, ప్రతి ఆలోచన అందరితో పంచుకుంటామని,అందరి ఆలోచనల మేరకు నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం మనది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు,సిబ్బంది సమస్యలు ఏవి ఉన్నా ప్రజా ప్రభుత్వం స్పందిస్తుందని,పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. యాజమాన్యంతో పరిష్కారం కానటువంటి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎల్లప్పుడూ నేను అందుబాటులో ఉంటానని విద్యుత్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. సంపద సృష్టించే ప్రధాన రంగాలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. రీజినల్ రింగ్‌రోడ్,మూసీ పునర్జీవం ఫ్యూచర్ సిటీ అభివృద్ధితో త్వరితగతిన అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం నమోదు కానుందని అన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ విస్తరణతో పాటు డేటా సెంటర్స్ ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు కావాలసిన విద్యుత్ గురించి ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళ్తున్నామని వివరించారు. న్యూ ఎనర్జీ పాలసీ తీసుకురావడం వల్ల రాష్ట్రంలో క్లీన్ అండ్ ఎనర్జీ ఉత్పత్తితో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంతో పాటు ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అమ్మే స్థాయికి అభివృద్ధి చేస్తామన్నారు. థర్మల్,సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రాజస్థాన్ ప్రభుత్వంతోనూ హైడల్ పవర్ ఉత్పత్తి చేయడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలతో ఎంఒయు చేసుకున్నామని వివరించారు.

# మల్లారెడ్డి, ఒవైసి అక్రమ నిర్మాణాలపై చర్యలుండవా?

## బిజెపి అధికార ప్రతినిధి దిలీపాచారి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** బిజెపి ప్రజా సమస్యలపై ఎప్పుడూ చురుగ్గా స్పందిస్తుందని, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడంలో ఎప్పుడూ ముందుంటుందని బిజెపి అధికార ప్రతినిధి దిలీపాచారి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తాము ప్రజా సమస్యలపై స్పందిస్తుంటే ఇందుకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు దిగజారుడు రాజకీయాలకు తెరలేపారన్నారు. వారు రాజకీయ నాయకుల్లా కాకుండా బజారు రౌడీలుగా ప్రవర్తిస్తున్న తీరు తగదని అన్నారు. మూసి అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై స్పష్టత లేదన్నారు. పూర్తి స్థాయి బ్లూప్రింట్ లేకుండా తలాతోకలేని విధంగా వ్యవహరిస్తూ, ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. ఇవే విషయాలు ప్రజలతో పాటు బిజెపి కూడా ప్రశ్నించడంతో పాటు విమర్శిస్తుందన్నారు. దురదృష్టవశాత్తు, ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే వారిపై వ్యక్తిగత దాడులకు ప్రోత్సాహిస్తూ, దాడులకు పాల్పడేలా చేస్తుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. మేము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు ప్రజా సమస్యలపై బాధ్యతతో స్పందిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారన్నారు. నిజాంపేటలో ప్రజలు ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు చేసుకున్నారు. బ్యాంకులలోన్లతో, వారు కూడగట్టిన పొదుపు డబ్బులతో ఇళ్లు నిర్మించారు.

# సంగారెడ్డిలో వక్ఫ్ భూములు అమ్ముకున్న చరిత్ర జగ్గారెడ్డిది

## ఎంపి ఈటలపై వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్.ప్రకాష్‌రెడ్డి



**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** పెహల్గాం ఉగ్రవాద ఘటన తర్వాత, భారత సైన్యం పాకిస్థాన్ భూభాగంలో ధీటైన సమాధానమిచ్చిందని, అయితే మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి భారత సైనికుల త్యాగాన్ని విమర్శించడం పట్ల తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్. ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జగ్గారెడ్డి గతంలో కూడా రాముడిపై దారుణంగా వ్యాఖ్యలు చేశారని, రాముడు సెక్యులర్ కాదని వ్యాఖ్యానించారన్నారు. రాముడి కాలంలో ముస్లిం అనే మతమే లేదనేది జగ్గారెడ్డికి తెలియదన్నారు. ఆయనకు చరిత్రపై సరైన అవగాహన లేదన్నారు. 1971లో భారత్‌పాక్ యుద్ధంలో భారత సైనికుల త్యాగం గొప్పదని, ఈ యుద్ధంలో 93 వేల మంది పాకిస్థాన్ సైనికులు భారత్‌కు చిక్కినప్పుడు, ఇందిరాగాంధీ ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోకుండా, సిమ్లా ఒప్పందం సంతకం చేసి, మన సైనికుల త్యాగం మరిచిపోయిందన్నారు. జగ్గారెడ్డి ఆ నిజాలను ఎందుకు అంగీకరించడం లేదు? అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ వద్ద మన సైన్యం పోరాటం చేస్తున్న సమయంలో, అప్పట్లో సీజ్ ఫైర్ డిక్లేర్ చేసిన నెహ్రూ కూతురు ఇందిరాగాంధీ. ఆమె కుటుంబం కాంగ్రెస్ పార్టీలో ఉంటుంది కదా, కానీ అలాంటి నెహ్రూ గురించి జగ్గారెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? అన్నారు. భారతదేశం అంతర్జాతీయ నిర్ణయాలను గౌరవించే సంస్కారం మాకు ఉంది. కానీ, అవి గౌరవించకుండా, భారత సైన్యం చేస్తున్న పోరాటం గురించి అవగాహన లేకుండా మాట్లాడడం జగ్గారెడ్డికి ఏమాత్రం సరైనది కాదన్నారు. జగ్గారెడ్డి పిఓకే ఎందుకు భారత్‌కు అవసరమో కూడా తెలియని, అవగాహన లేని వ్యక్తి అన్నారు. గతంలో పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డిని తీవ్రంగా మాట్లాడిన వ్యక్తి జగ్గారెడ్డి అని, ఇతర పార్టీల నాయకులను విమర్శించే నైతిక హక్కులేదన్నారు. రేవంత్ రెడ్డి పదవులు ఇవ్వకపోతే పదవి కోసం, అధికారం కోసం వాళ్ల కాళ్లుమొక్కిన వ్యక్తి జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో అత్యంత ఎక్కువ భూ కుంభకోణాలకు పాల్పడిన వ్యక్తి. ఆఖరుకు వక్ఫ్ భూములను కూడా అమ్ముకున్న నీచ సంస్కృతి జగ్గారెడ్డిది అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఈ-కార్ రేస్ వద్దని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అందాల పోటీల కోసం డబ్బులు ఖర్చుపెడుతుందన్నారు. పేదవాళ్ల భూములు గుంజుకొని ఇబ్రహీంపట్నం దగ్గర ఫార్మాసిటీ పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందన్నారు. కొడంగల్‌లో మరో సిటీ పెడతామని పేదల భూములు గుంజుకొనే ప్రయత్నం చేసిందన్నారు. ఇప్పటికైనా జగ్గారెడ్డి మూర్ఖత్వాన్ని వదిలి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

# వాణిజ్య పన్నుల్లో 6 శాతం ప్రగతి

## డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలోని కమర్షియల్ టాక్స్ విభాగం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుని గత సంవత్సరంతో పోలిస్తే మొత్తంగా 6 శాతం ప్రగతి కనిపించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం విక్రమార్క అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరగగా, ఇందులో కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో సిఎస్‌టి, వివిటి ఓవరాల్ గ్రోత్ రూ.600 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా, రూ.500 కోట్లు ఖజానాకు సమకూరిందన్నారు. భవిష్యత్తులోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే ఎక్సైజ్ ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. అపార్ట్మెంట్లు, ప్లాట్ల విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ఫ్లాట్స్ విక్రయాల్లో ఆశించినంత వేగం కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటిపై విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీ లో సభ్యులుగా చేర్చాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి పకడ్బందీగా అమలు చేసి అసలైన గిరిజనులకు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా కేంద్రాల్లో ఉన్న విలువైన భూములను గుర్తించి వాటిని సంరక్షించే బాధ్యతలు వెంటనే చేపట్టాలన్నారు. నిర్మాణం అనుమతుల విషయంలో వేగం పెంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్లంజ్‌పూల్ అధ్యయనం చేసిన సిడిఓ సిఇ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** శ్రీశైలం బ్యారేజి ప్లంజ్‌పూల్ గుంతను సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సోమవారం అధ్యయనం చేసింది. 143 అడుగుల లోతు గోతి కారణంగా ప్రమాదం పొంచి ఉండటంతో తాత్కాలిక నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సిఇ విజయభాస్కర్ పరిశీలన చేశారు. దెబ్బతిన్న ప్రాంతాలను వచ్చే పదిరోజుల్లో ఏదైన చేయగలమా అని నిపుణులతో పరిస్థితులను మూల్యాంకనం చేశారు. తెలంగాణ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ ఇఎన్‌సి జి అనీల్ కుమార్ ఫిర్యాదులు చేయడంతో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖలో కదలికి వచ్చింది.

టెట్రాప్యాడ్ వినియోగంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఇప్పటికే పలు సార్లు తెలంగాణ కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖకు కూడా విన్న వించింది. నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజిలకు అదే విధంగా కృష్ణపరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలు దినదినగండం నూరెళ్ళు అయుష్షు అన్నట్లు ప్రమాదం అంచులో ఉన్నారని తెలంగాణ నీటిపారుదశాఖ ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

కృష్ణా నదిపై ఉన్న అతి పెద్ద జలాశయాల్లో శ్రీశైలం జలాశయం ఒకటి. ఈ డ్యామ్‌వర్షకాలంలో పూర్తిగా నిండితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందటంతోపాటు చెన్నైకి తాగునీరు అందిస్తుంది. చెన్నైకి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ చెరొక ఐదు టిఎంసిలు నీటిని కేటాయించాలి. 15టిఎంసిలు చెన్నైకి నీటి ఇస్తారు.

ఇప్పటి వరకు 15 టిఎంసిలలో ఏనాడు ఏ సంవత్సరం కూడా ఎగువన ఉన్న కర్నాటక మహారాష్ట్ర వారి వాటా నుంచి ఐదు టిఎంసిలు ఇవ్వలేదు. తెలంగాణలోని కృష్ణానది పరివాహకం నీరు అందించకుండా ఈ 15 టిఎంసిల నీరును కృష్ణాబేసిన్ దాటి చెన్నైకి పంపుతున్న మిషాలో ఆంధ్రాప్రదేశ్ అత్యధికంగా నీటిని శ్రీశైలం నుంచి ఇతర బేసిన్‌లకు నీటని మళ్ళీస్తున్నది. అలాగే తాగు నీటితో పాటు, రెండు రాష్ట్రాల అవసరాలకు విద్యుత్ ఉత్పత్తి కూడా చేసుకొంటున్నారు. కొద్ది కాలంగా ఈ శ్రీశైలం జలాశయంలో లోపాలు కనిపిస్తున్నాయి.

ముఖ్యంగా డ్యామ్ దిగువన ఉన్న ప్లంజ్ పూల్ కాంక్రీట్ స్టీల్ సిలిండర్ డ్రమ్స్ భారీ వరద కారణంగా దెబ్బ తిన్నాయి. దీంతో భారీ గుంత ఏర్పడటంతో డ్యామ్ సేఫ్టీ పై కొద్ది రోజులుగా ఆందోళనలు మొదలయ్యాయి. ఈ సమాచారం అందుకున్న సీడీవో బృందం ఈ రోజు శ్రీశైలం చేరుకుంది. డ్యామ్ దిగువన దెబ్బతిన్న ప్లంజ్ పూల్ కాంక్రీట్ సిలిండర్ డ్రమ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేస్తున్నారు. అలాగే డ్యామ్ దిగువన ఏర్పడిన ప్లంజ్ పూల్ గుంతను సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ విజయభాస్కర్ ఆధ్వర్యంలో పరిశీలిస్తున్నారు. దీంతో పాటుగా నిపుణుల బృందం డ్యామ్ ప్రస్తుత నీటి నిల్వల వివరాలు, పలు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# లక్షా 75 వేల ఎకరాల తాకట్టుకు రేవంత్‌రెడ్డి సర్కార్ కుట్ర

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే12:** టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని, ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని తాకట్టుపెట్టేందుకు కుట్ర చేస్తున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శిం చారు. దీనికి సంబంధించిన తనవద్ద నిర్దిష్టమైన ఆధారాలు న్నాయని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసిందిదన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా కుట్ర జరుగుతున్నదని విమర్శించారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు.గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారు. తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు. అభివృద్ధికి వెచ్చించలేదన్నారు. తులం బంగారం ఇవ్వలేదు, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదు, ఏమీ చేయలేదని విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు రూ.80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించింది. మిగిలిన లక్ష కోట్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. తాను ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నానని, లక్ష కోట్లను పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లించారని, ఇది 20 శాతం కమీషన్ సర్కార్ అని చెప్పారు. కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసి నేరుగా 20 శాతం కమీషన్ తీసుకున్నాని ఆరోపించారు. దాదాపు రూ.20 వేల కోట్లు రేవంత్ రెడ్డి సొంత ఖజానాకు వెళ్లింది. తాను చెప్పింది తప్పయితే ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఓ మంత్రి సొంత కంపెనీకి, మేఘా కంపెనీకి బిల్లులు చెల్లిస్తున్నారు. కానీ చేసిన అభివృద్ధి పనులకు కాదని పేర్కొన్నారు. వేల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క మంచి పని కూడా చేయలేదు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెట్లను, ప్రకృతిని నాశనం చేసే ప్రయత్నం చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణవేత్తలు ఆందోళన చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆలయ భూముల్లో ఆయిల్‌పామ్

## మార్క్‌ఫెడ్‌కు లీజు ఇచ్చే ఆలోచన

**హైదరాబాద్,మే 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాలయ భూముల్లో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆలయ భూముల్లో ఆయిల్ పామ్ సాగు చేసినట్లయితే అటు అన్యాక్రాంతం అవుతున్న భూముల పరిరక్షణతో పాటు, అదనపు ఆదాయం వస్తుందనే దిశగా సర్కార్ ఆలోచన చేస్తోంది. వీటిని ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు ఈ భూములు అప్పగిస్తే విమర్శలు వస్తాయని భావించిన సర్కారు, ప్రభుత్వ రంగ సంస్థ మార్క్‌ఫెడ్‌కు లీజుకు ఇవ్వడం ద్వారా రక్షణగా ఉంటుందని శాఖ భావిస్తోంది. ఇప్పటికే వ్యవసాయ శాఖ ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఎండోమెంట్ భూముల్లో కూడా సాగుకు ప్రతిపాదనలు రూపొందిస్తోంది. అధికారుల వివరాల ప్రకారం తెలంగాణలో ఎండోమెంట్ పరిధిలో మొత్తం 91,827 ఎకరాల భూమి ఉంది. అందులో ఇప్పటికే 25 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. ప్రభుత్వాల చర్యలతో 9,135.33 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

# సింగరేణ సిఎండి బలరామ్‌కు పెర్ఫార్మెన్స్ ఎక్స్‌లెన్స్ పురస్కారం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** బహుముఖ విస్తరణ, ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సిఎండి ఎన్.బలరామ్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించింది. మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సిఎండి బలరామ్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన ఈ అవార్డును సోమవారం సింగరేణి భవన్‌లో సంస్థ ఇడి ఎస్ డి ఎం సుభానీ, ఏఎమ్ భాస్కర్ సీఎండీకి అందజేశారు. దీన్ని పురస్కరించుకుని బలరామ్ మాట్లాడుతూ ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు.

# 20 మంది అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్టు

## గుజరాత్‌లో టిజిసిఎస్‌బి దాడులు..

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) గుజరాత్‌లో పది రోజుల పాటు దాడులు చేసి 20 మంది అంతరా ష్ట్ర సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. ఈ నేరగాళ్లు దేశ వ్యాప్తంగా 515 నేరాలకు పాల్పడగా ఇందులో తెలంగాణలో 60 వున్నాయి. ఈ నెల ఒకటవ తేదీ ను ంచి పదవ తేదీ వరకు గుజరాత్‌లోని పలు ప్రాంతాలలో దాడులు చేబట్టగా వీరం తా అరెస్టయ్యారు. ఈ సందర్భంగా భారీగా సెల్‌ఫోన్లు, సిం కార్డులు ఇతర సామాగ్రి పట్టుబడింది. దీనికి సంబంధించిన వివరాలను టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ సోమవారం మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో సైబర్ నేరాల ను కనిష్ట స్థాయికి తగ్గించేందుకు చేబట్టిన చర్యల్లో ఈ దాడులు నిర్వహించారు.

రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా అమాయకులను పలు రకాలుగా మోసం చేస్తు న్న సైబర్ నేరగాళ్లలో అనేక మంది గుజరాత్‌లో వున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 14 మ్యూల్ ఖాతాలు కలి గిన వారితో పాటు ఆరుగురు ఏజెంట్లు పట్టుబడ్డారు. ఈ నేరగాళ్లు మొత్తం మీద 27 మ్యూల్ ఖాతాల ద్వారా దేశ వ్యాప్తంగా 4.37 కోట్ల రూపాయలను దోచు కోగా తెలంగాణలో ఐదుగురు నేరగాళ్లు 22 లక్షల 64 వేల 500 రూపాయలను దోచుకున్నారు. పట్టుబడ్డ నేరగాళ్లలో ఎక్కువగా ప్రైవేటు ఉద్యోగులు, చిరు వా ్యపారులు వున్నారు. ఒక బ్యాంకు అధికారితో సంబంధం కలిగిన నేరగాడు కూడా వున్నాడు. ఇతనికి వాపిలోని డిసిబి బ్యాంకు మేనేజర్‌తో లింకులున్నాయి. వీ రంతా బిజినెస్, పెట్టుబడుల స్కాంలో నిందితులుగా వున్నారు.

పట్టుబడ్డ నేరగాళ్లలో సూరత్‌కు చెందిన గుర్జర్ జయ్‌దీప్ (30) (ఇతను ప్రైవేటు ఉద్యోగి), వాగ్ అజయ్ భగవాన్ భాయ్ (20) (ఇతను విద్యార్థి), సనెపర భవదీప్ విఠల్ భాయ్ (40), (ఇతను ప్రైవేటు ఉద్యోగి), ఖండాల సంజయ్ భాయ్ (33) ఇతను ఎసి మెకానిక్), లక్ష్మణ్ రాం థోరి (41), (ఇతను టైలర్), భీమని రిత్విక్ ముఖేష్ భాయ్ (22) (ఇతను ఎసి మెకానిక్), మాల్వి ప్రదీప్ కుమార్ (24) ఇతను ఎసి మెకా నిక్), సయిద్ అమ్మద్ షబ్బీర్ అహ్మద్ (32) (ఇతను ప్రైవేటు ఉద్యోగి), పటేల్ సాద్ మహ మ్మద్ (20) (ఇతను ప్రైవేటు ఉద్యోగి), రాదాద్య జగదీష్ వినుభాయ్ (33) (ఇతను వ్యాపారి), పర్‌దేశి నరేంద్ర భాయి రాజుభాయ్ (30), (ఇతను వ్యాపారి), వరియ కల్పేష్ కేశుభాయ్ (ఇతను ప్రైవేటు ఉద్యోగి), సిద్దిఖీ ఇస్టేకర్ అహ్మద్ (47) (ఇతను ప్రైవేటు ఉద్యోగి). వీరంతా సైబర్ నేరాలకు పాల్పడ్డారు. వీరితో పాటు ఏజెంట్లుగా వున్న పాండవ్ భార్గవ్ అశోక్ భాయ్ (28), లక్తరియా మీట్ ధీరుభాయ్ (22), (ఇద్దరు ప్రైవేటు ఉద్యోగులు), అంకిత్ కుమార్ సింగ్ (26) (ఇతను డిసిబి బ్యాంకు మేనేజర్‌తో సంబంధాలు కలిగివున్నాడు), యశ్‌రాజేష్ చౌదరి (32),(ఇతను ప్రైవేటు ఉద్యోగి) మలంక్యా తుషార్ హస్‌ముఖ్ భాయ్ (25) ఇతను ప్రైవేటు ఉద్యోగి), షేక్ మహమ్మద్ అలీఫ్‌షాన్ (21) (ఇతను విద్యార్థి) అరెస్టయ్యారు.

నిందితుల వద్ద 20 సెల్‌ఫోన్లు, 28 సిం కార్డులు, నాలుగు ఎటిఎం కార్డులు, ఐదు చెక్‌బుక్కులు, రెండు పాన్ కార్డుల, రెండు రబ్బర్ స్టాంపు లు, ఇంకొంత డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. అరెస్టయిన నేరగాళ్లను రాష్ట్రానికి తరలించి రాష్ట్ర వ్యాప్తంగా వారి నేరాలకు సంబంధించి ఆయా ప్రాంతాల కోర్టుల్లో హాజరు పరిచి జైళ్లకు తరలించారు.

సైబర్ నేరగాళ్ల ఆగడాల విషయంలో అన్నివర్గాల వారు అప్రమత్తంగా వుండాలని టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ కోరారు. ఈ తరహా నేరాలకు సంబంధించి బాధితులు వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

# వచ్చే విద్యా సంవత్సరం నుండి బిఎస్సీ

## వ్యవసాయ్య వర్సిటీ విసి జానయ్య

**హైదరాబాద్,మే 12,ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వ విద్యాలయం సంయుక్తంగా నాలుగు సంవత్సరాల బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు ప్రారంభించనుందని వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో విద్యార్థులు నాలుగు సంవత్సరాల కోర్సు వ్యవధిలో మూడు సంవత్సరాలు తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోను, ఒక ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలోనూ విద్య అభ్యసిస్తారని అన్నారు. ఈ కోర్సు వల్ల రెండు విశ్వవిద్యాలయాల్లోనూ విద్యనభ్యసించే అవకాశం విద్యార్థులకు కలుగుతుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఎమ్మెస్సీ కూడా చదవాలని భావిస్తే మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో చదువ వలసి ఉంటుందన్నారు. వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ కూడా చేయదలచుకుంటే ఎటువంటి రుసుములు లేకుండా స్కాలర్ షిప్ సాయంతో పీహెచ్‌డీ పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక కోర్సుల ప్రవేశాల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జానయ్య తెలిపారు.

# వానకాలంలో విత్తన కొరత ఉండొద్దు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్,మే 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చే వానాకాలం సీజన్‌కు రైతులకు ఎక్కడా విత్తనాల కొరత లేకుండా ముందస్తుగా అందుబాటులో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంటల సాగుపై కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ సచివాలయంలో సోమ వారం జరిగిన సమావేశంలో వచ్చే ఖరీఫ్ సన్నాహాలు, విత్తనాల సరఫరా, ఎరువుల నిల్వలు వంటి కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా, విత్తనాల సరఫరాలో రైతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అలాగే పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి మండలంలో విత్తనాల సరఫరా స్థితిని పర్యవేక్షించాలని చెప్పారు. ఖరీఫ్‌కు అవసరమైన వర్షాధార పంటల మార్గదర్శకాలు రూపొందించాలని పేర్కొన్నారు. ఖరీఫ్ కోసం 3.31 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే భద్రపరచినట్లు వివరించారు. ఈ నెలాఖరు వరకు మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ముందస్తుగా తెప్పించుకోవాలని సూచించారు. మరో 1000 రైతు వేదికలలో దృశ్యశ్రావణ మాధ్యమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అనేక పంటలకు మద్దతు ధర ప్రకటించి, అక్కడితో తమ బాధ్యత పూర్తయినట్టు భావించడం సరికాదన్నారు. కేవలం ఒకటి, రెండు పంటలు తప్పితే మిగతా అన్ని పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్రాలకు వదిలేయడం వలన, తమపై అధికంగా భారం పడుతుందన్నారు. మద్దతు ధర ప్రకటించిన ప్రతి పంటను అదే ధరకు కొనుగోలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని లేఖ ద్వారా కోరుతామన్నారు. అలాగే పత్తి కొనుగోళ్లపై వచ్చిన ఫిర్యాదులపై ఏర్పాటు చేసిన విజిలెన్స్ రిపోర్టు త్వరగా తెప్పించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ డైరెక్టర్ సురేంద్రమోహన్, సీడ్ కార్పోరేషన్ ఎండి యాస్మిన్, వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అల్దాస్ జానయ్య, ఉద్యానవన విశ్వవిద్యాలయ ఉపకులపతి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

## మంత్రి తుమ్మలకు సిపిఐ జాతీయ కార్యదర్శి వెంకటరెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్,మే 12,ప్రభాతవార్త :** రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి సోమవారం వ్యసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సచివాలయంలో మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు.రైతు రుణమాఫీ 2లక్షల అమలులో పెండింగ్‌లో ఉండటంతో రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేపట్టి విడుతల వారిగా అమలు చేయడంతో రైతులపై వడ్డీ భారం పడిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం విధించిన షరతుల ప్రకారం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడంతో యజమాని,ఆయన భార్య, కుమారుడు, కోడలు కూడా పంట రుణం బ్యాంక్ నుండి తీసుకున్నారని,ఆ మొత్తం కల్పితే రెండు లక్షలకుపైబడి ఉంటాయన్నారు.కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడంతో సుమారు 40 శాతం పైబడి రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో 2 లక్షల రుణమాఫీకి అర్హులైనవారు 9588 ఉండగా అందులో 5864 మందికి రుణమాఫీ కాగా మిగిలిన రైతులు 3724 మందికి రుణమాఫీ పెండింగ్‌లో ఉందన్నారు.దీంతో రైతులు బ్యాంక్‌లు, వ్యవసాయ అధికారి కార్యాలయాల చుట్టు తిరిగి విసిగి వేసారి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో ఎసిబి సోదాలు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొద్ది రోజులుగా అనుమతి లేకుండా ఆసుపత్రుల నిర్వహణ, నకిలీ డాక్టర్ల వ్యవహార విషయం చర్చనీయాంశంగా మారడంతో పాటు పలు ఆసుపత్రుల నిర్వాహకులకు, డాక్టర్లకు నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఈ విషయంలో విచారణ జరిపి అనుమతులు లేని ఆసుపత్రులు, నకిలీ డాక్టర్ ల వ్యవహారంపై విచారణ జరిపి చర్యలకు వైద్య ఆరోగ్యశాఖ పూనుకుంది. ఈ క్రమంలో కొద్దిరోజులుగా పట్టణములో ఈ విషయం చర్చనీ అంశమైన సంగతి తెలిసిందే. మెడికల్ అంశానికి సంబంధించి ఒక వ్యక్తి నల్లగొండ ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అధికారులు సోమవారము సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. సదరు వ్యక్తి నుంచి సూర్యాపేట డిఎస్పీ, టౌన్ సీఐ లు డబ్బులు పెద్ద మొత్తంలో డిమాండ్ చేసినట్లు ఏసీబీ పి ఆర్వో విలేకరులకు తెలిపారు. 25 లక్షల రూపాయలు వారుడిమాండ్ చేయగా సదరు వ్యక్తి 16 లక్షలు ఇస్తానని ఒప్పుకొని ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ని ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సోదాలు నిర్వహించి విచారణ జరిపినట్లు ఏసీబీ పిఆర్వో తెలిపారు. రెండున్నర గంటలపాటు విచారణ చేశారు. డి.ఎస్.పి పార్థ సారథి, పట్టణ సీఐ వీర రాఘవులు విచారించి కస్టడీలోకి తీసుకున్నట్లు ఏసీబీ పిఆర్ఓ తెలిపారు. ఫిర్యాదు దారుడు వివరాలను గోప్యంగా ఉంచామన్నారు. ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని తెలిపారు. వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించవచ్చున్నారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని పిఆర్ఓ తెలిపారు.

# నందమూరి హరికృష్ణ మనవడు గ్రాండ్ ఎంట్రీ

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని న్యూ టాలెంట్ రోర్స్ బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన నందమూరి తారక రామా రావు ఫస్ట్ దర్శన్‌కి వరల్డ్ వైడ్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ద్వారా ప్రతిభావంతులైన కూచిపూడి డ్యాన్సర్, తెలుగు అమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ ముహూర్తం షూట్ హైదరాబాదులోని ఎన్టీఆర్ ఘాట్‌లో వైభవంగా జరిగింది. ప్రారంభోత్సవ వేడుకకు శ్రీమతి గారపాటి లోకేశ్వరి, శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీమతి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి హీరో హీరోయిన్లపై నారా భువనేశ్వరి క్లాప్ కొట్టారు. దగ్గుబాటి పురందేశ్వరి కెమెరా స్విచాన్ చేశారు. లోకేశ్వరి గౌరవ దర్శకత్వం వహించగా, నందమూరి సుహాసిని, నందమూరి మోహన్ రూప, శ్రీమంతిని, నందమూరి వసుందర బాలకృష్ణ, దగ్గుబాటి నివేదిత, నందమూరి దీపిక, చలసాని చాము, నందమూరి జయశ్రీ, నందమూరి లక్ష్మీ హరి కృష్ణ, కంటమెన్ని దీక్షిత స్క్రిప్ట్‌ని అందించారు. నందమూరి మోహన్ కృష్ణ డీవోపీ చేశారు. నందమూరి కుటుంబ సభ్యులతో పాటు ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్న ఈ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ముహూర్తం షూట్‌లో ఈవెంట్‌లో గారపాటి లోకేశ్వరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాన్న ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకున్న మహా మనిషి. ఆయన లెగసీని ముందుకు తీసుకువెళ్లడానికి ఆయన కుమారులు, మనవళ్లు ఎంతో కృషి చేస్తున్నారు. వారంతా కూడా స్టార్‌లుగా దూసుకెల్తున్నారు. ఇప్పుడుఆయన మునిమనవడు ఇండస్ట్రీలోకి వస్తున్నారు. మీ అందరి ప్రోత్సాహం అతడికి చాలా అవసరం. అందరూ తారక రామారావును ఆశీర్వ దించాలని కోరుకుంటున్నాను. అతన్ని పరిచయం చేస్తున్న వైవీఎస్ చౌదరికి, గీతకి థాంక్యూ అన్నారు. దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈరోజు నందమూరి కుటుంబం నుంచి మరో తరం తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కళాకారుడు ఎంతో తపస్సు చేయాలి. కళామతల్లి ఆశీర్వాదం ఉంటే ఉన్నతశిఖరాలు అధిరోహిస్తాడు. మా నాన్న ఒక కళాతపస్వీ. ఆయన క్రమశిక్షణతో చలనచిత్ర రంగానికి తన జీవితాన్ని అంకితం చేశారు. అందుకే ఆయన పేరును భారతీయ సినీ రంగంలో సువర్ణాక్షరాలతో లిఖించారు. తర్వాత బాలకృష్ణ, హరికృష్ణ ఇద్దరూ కూడా చలనచిత్ర రంగంపై చెదరని ముద్ర వేశారు. ఆ తర్వాత తరం నందమూరి కల్యాణ్‌రామ్, నందమూరి తారకరామారావు కూడా అంకితభావంతో తమ ఉనికికి చాటుకున్నారు. అలానే ఇప్పుడు మరో తరం పరిశ్రమలోకి వస్తోంది. మేమంతా రామ్ అని పిలుచుకునే ఎన్టీఆర్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నాడు.



# విడుదలకు 'దీక్ష' రెడీ

ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ర క్రియేషన్స్ బ్యానర్లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, పి.అశోక్‌కుమార్ నిర్మాతలుగా, ఆర్ కె గౌడ్ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలలో నటించిన చిత్రందీక్ష. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపు దిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. జూన్ నెలలో సినిమా విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించ వచ్చు అనే మంచి పాయింట్‌తో ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించాం. చాలా అందమైన లోకేషన్స్‌లో, చిత్రీకరణ పూర్తి చేసుకున్నాం. అలాగే మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనబరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయని గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుంది. ఈ చిత్రంలో 5ఫైట్స్ ఉన్నాయి. రోహిత్ శర్మను విలన్ క్యారెక్టర్‌తో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము.



అలాగే ఈ చిత్రంలో నటించిన నటీనటులందరికీ, సాంకేతిక నిపుణులందరికీ మంచి పేరు తీసుకొస్తుంది. మా బ్యానర్‌లో రాబోతున్న 41వ చిత్రమిది. చాలా పట్టుదలతో తీశాం. ప్రేక్షకుల సపోర్ట్ మాకు అందుతుందని భావిస్తున్నాం. దీని తర్వాత కబడ్డీ అనే చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఏడాదికి కనీసం రెండు సినిమాలైనా చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని చెప్పారు. హీరో కిరణ్ మాట్లాడుతూ, ఆర్‌కే గౌడ్ ఎంతోమంది కొత్త నటీనటులను ఎంకరేజ్ చేశారు. అందులో నేను కూడా ఉండటం అదృష్టంగా భావిస్తున్నా. ఆయన డైరెక్షన్‌లో హీరోగా నటించడం చాలా హ్యాపీగా ఫీలవుతున్నాను. ఇందులో నటించిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరూ చాలా ప్యాషనేట్‌గా వర్క్‌గా చేశారు. దీక్ష టైటిల్‌కు తగ్గట్టే.. అందరూ చాలా కష్టపడ్డారు. దీంతో పాటు తర్వాతి సినిమాలోనూ నాకు అవకాశం ఇచ్చిన రామకృష్ణ గౌడ్‌కి ధన్యవాదాలుఅని అన్నారు. నటి ఆక్స ఖాన్ మాట్లాడుతూ, నా కెరీర్ స్టార్టింగ్ నుంచి నాకు సపోర్ట్‌గా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఇందులో మంచి పాత్రను పోషించాను. హీరో కిరణ్‌తో పాటు నా తోటి నటీనటులందరూ బాగా నటించారు.

# 23న 'వైభవం'

నూతన నిర్మాణ సంస్థ రమాదేవి ప్రొడక్షన్స్ ద్వారా రూపొందుతున్న వైభవం చిత్రం మే 23, 2025న థియేటర్లలో విడుదలకు సిద్ధమయ్యింది. రుత్విక్, ఇక్రా ఇద్రిసి హీరో హీరోయిన్లుగా పరిచయం కానున్న ఈ చిత్రంలో ఒక ప్రత్యేక కాస్టింగ్ కాల్ ద్వారా ఎంపిక చేయబడిన ఎంతో మంది ప్రతిభావంతులైన నటులు ఇతర పాత్రల్లో కనిపిస్తారు. ఇటీవలే సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నఈ ఫీల్ గుడ్ కామెడీ ఎంటర్టైనర్‌కు సెన్సార్ బోర్డ్ నుండి ఇటీవల కాలంలో అరుదైపోయిన క్లీన్ యు సర్టిఫికెట్ లభించింది.



ఇదివరకే విడుదలైన రెండుపాటలకీ ప్రేక్షలుల నుండి విశేషస్పందన లభించిందని మేకర్స్ ఆనందాన్ని వ్యక్తంచేశారు. మంచి సినిమాలని ఆదరిచడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారన్న సంగతి మరోసారి ఈ చిత్రంతో నిరూపితమవుతుందని దర్శకుడు సాత్విక్ తెలిపారు.

# 'భైరవం' నుంచి 'డుమ్ డుమారే' విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల సంగీతం ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంది, విడుదలైన తొలి రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. తాజాగా మేకర్స్ మూడవ సింగిల్ డుమ్ డుమారేని విడుదల చేశారు, ఇది స్నేహానికి అంకితంగాఉన్న ఒక వైబ్రెంట్ సాంగ్. కలర్ ఫుల్ కార్నివల్ నేపథ్యాన్ని కళ్లకు కట్టించిన ఈ సాంగ్, చిత్రంలో ముగ్గురు హీరోల మధ్య ఉన్న స్నేహాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. శ్రీ చరణ్ పాకాల లైవ్లీ బీట్‌లతో కూడిన సంగీతాన్ని అందించగా, మధురమైన ఇంటర్ల్యూడ్‌తో భావోద్వేగాన్ని మేళవించారు. లిరిక్ రైటర్ భాస్కరభట్ల స్నేహం యొక్క గొప్పతనాన్ని అద్భుతంగా రాయగా, గాయకులు రేవంత్, సాహితి చాగంటి తమ పవర్ ఫుల్ వోకల్స్‌తో ఆలపించారు. గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ ఆకట్టుకునే విధంగా వుంది. బెల్లంకొండ శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, స్నేహబంధం, పాటని మరింత అద్భుతంగా మార్చింది. డుమ్ డుమారే పాట కేవలం మ్యూజిక్ మాత్రమే కాదు, నిజమైన ఫ్రెండ్షిప్‌ని సెలబ్రేట్ చేసుకునే ఓ వేడుక. ఇది బిగ్ స్క్రీన్‌పై మరింత ఇంపాక్ట్ ఫుల్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. హరి కె వేదాంతం సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మ కడాలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్ రైటర్స్. నటీనటులు:బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్, ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై, సాంకేతిక బృందం: కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్, సమర్పణ: డా.జయంతిలాల్ గడా (పెన్ స్టూడియోస్) సినిమాటోగ్రఫీ: హరి కె వేదాంతం.



# 'శుభం'కు అద్భుతమైన స్పందన..

ప్రముఖ నటి, నిర్మాత సమంత రుత్‌ప్రభు నిర్మాణంలో ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందించిన తొలి చిత్రం శుభం. మే9న ఈ ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకు ప్రీమియర్స్ నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. తొలిరోజున సినిమాకు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తొలి రోజున రూ.1.5 కోట్లు గ్రాస్ కలెక్షన్స్‌ను సినిమా రాబట్టింది. రెండో రోజున కూడా అదే రెస్పాన్స్‌ను రాబట్టుకుంటుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విజయవాడలో కొన్ని థియేటర్స్‌ను సందర్శించింది. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియా కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండెపూడి, వంశీధర్ గౌడ్, డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల తదితరులు ఇన్‌స్టా లైవ్ ద్వారా ప్రేక్షకులను పలకరించారు. సినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు చిత్ర యూనిట్ ధన్యవాదాలను తెలియజేసింది. సినిమా నిర్మాతగానే కాకుండా, గెస్ట్ రోల్ పోషించిన సమంత ఎంటైర్ టీమ్ సాధించిన విజయం పట్ల గర్వంగా ఉన్నట్లు తెలియజేశారు. చిత్ర యూనిట్ అంతా ప్రతిభావంతులుగా, బహుముఖ ప్రజ్ఞాశాలురని సమంత పేర్కొన్నారు. చిత్ర యూనిట్‌లోని నటీనటుల చక్కటి నటన, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన శుభం సినిమా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అందరినీ అలరిస్తోంది. రచన, దర్శకత్వం చక్కగా ఉందని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర యూనిట్ ఇన్‌స్టా లైవ్‌లోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు సినిమాకు సీక్వెల్ ఉంటుందా? అని ప్రశ్నించారు. దానికి సమంత స్పందిస్తూ అవునని బదులివ్వటం ద్వారా భవిష్యత్తులో శుభం2 సినిమా ఉంటుందని తెలియజేశారు. శుభం సినిమాలో శ్రావణి తన భర్త పాత్రలో నటించిన శ్రీనివాస్ గవిరెడ్డిని రిమోట్ కావాలనే సన్నివేశం తనకెంతో ఇష్టమని సమంత తెలియజేసింది. ఈ సీన్‌కు ఎంతో కనెక్ట్ అయిన ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలో సమంత సినిమాలో నటించిన నటీనటులకు... ఏదో సాధించాలనే వారిలో తపన, ఏదో నేర్చుకోవాలనే వారి మనస్తత్వాలను అలాగే కొనసాగించాలంటూ సమంత సలహానిచ్చారు. సినిమాలో తను చేసిన గెస్ట్ అప్పియ రెన్స్‌లో నటించటంపై సమంత స్పందిస్తూ ``నేను క్యామియో చేయాలని ముందుగా అనుకోలేదు. షూటింగ్ ముందు రోజు కూడా చేయననిచెప్పాను. అయితే ఇప్పుడు ఆ సన్నివేశంలో నటించటంపై చాలా ఆనందంగా ఉంది'' అన్నారు. ఇన్‌స్టా లైవ్ చివరలో శుభం మూవీలో మరిడేష్ పాత్రలో నటించిన నటుడు రాగ్ మయూర్ కనిపించారు. తనకంటే సినిమా బండిలో మరిడేష్ బాబు పాత్రలో నటించిన మెప్పించిన రాగ్ మయూర్ ఎంట్రీకే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందని సమంత ఈ సందర్భంగా పేర్కొన్నారు.





పాయల్ రాజ్‌పుత్ నయా లుక్

# తెలుగులోకి రావడం నా డ్రీమ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతి లాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేశాయి. భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అదితి శంకర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?** నేను తమిళ్‌లో చేసిన తొలి సినిమాని డైరెక్టర్ విజయ్ చూశారు. భైరవంలో క్యారెక్టర్‌కు నేనైతే యాప్ట్‌గా ఉంటుందని భావించారు. ఆయన కాల్ చేసి ఈ ప్రాజెక్టు గురించి చెప్పారు. అలా ఈ ప్రాజెక్టులోకి రావడం జరిగింది. **ఇది మీ ఫస్ట్ తెలుగు సినిమా కదా... ఎలాంటి ఛాలెంజెస్ ని ఎదుర్కొన్నారు?** లాంగ్వేజ్ పరంగా ఒక బ్యారియర్ ఉంటుందని ముందుగా భావించాను. అయితే మా డైరెక్టర్, రైటర్ సత్య చాలా హెల్ప్ చేశారు. వారి హెల్ప్‌తో ఈ జర్నీ చాలా స్మూత్‌గా జరిగింది. **ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో బోల్డ్ అండ్ హానెస్ట్, అదే సమయంలో బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఇది నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగానే ఉంటుంది. **నిరూపించుకోవడానికి ఎలాంటి ఛాలెంజ్ ఎదుర్కొంటారు?** రియల్లీ ఇది నైస్ ఛాలెంజ్. నాన్న ఇమేజ్‌ని ఒక గౌరవంగానే భావిస్తాను కానీ అది ఎప్పుడూ ఒత్తిడిగా తీసుకోను. **ఇది మల్టీ స్టార్ సినిమా కదా.. ముగ్గురు హీరోలతో మీ జర్నీ ఎలా ఉండేది?** ఇది రియల్లీ వెరీ ఫన్ ఎక్స్పీరియన్స్. మనోజ్ నాకు తెలుసు. ఆయన నన్ను సెట్‌లో చూసి ఇక్కడ ఏం చేస్తున్నావ్ అని అడిగారు. తర్వాత ఈ సినిమాలోని నటిస్తున్నానని చెప్పాను. అది రియల్లీ ఫన్ మూమెంట్. **మ్యూజిక్ గురించి?** శ్రీ చరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్‌కి అద్భుతంగా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆ పాట కూడా చాలా వండర్ఫుల్‌గా ఉండబోతుంది. **మీరు తెలుగు సినిమాలు చూస్తుంటారా? మీ ఫేవరేట్ మూవీ?** చూస్తాను. నా ఫేవరెట్ మూవీ మగధీర. ఎందుకంటే నేను ఫస్ట్ థియేటర్లో చూసిన తెలుగు సినిమా అది. అలా రాజమౌళికి రామ్ చరణ్‌కి నేను బిగ్ ఫ్యాన్‌గా మారిపోయాను.



# 'ఫ్రైడే' నుంచి సాంగ్ రిలీజ్

దియా రాజ్, ఇనయ సుల్తానా, రిహానా, వికాస్ వశిష్ట, రోహిత్ బొడ్డపాటి హీరో హీరోయిన్స్‌గా నటించిన చిత్రం ఫ్రైడే. ఈచిత్రాన్ని శ్రీ గణేష్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద కేసనకుర్తి శ్రీనివాస్ నిర్మించారు. ఈ సినిమాను డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఈశ్వర్ బాబు ధూళిపూడి తెరకెక్కించారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఫ్రై డే నుంచి వచ్చిన పోస్టర్లు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. తాజాగా మదర్స్ డే సందర్భంగా అమ్మ ప్రేమను చాటే పాటను రిలీజ్ చేశారు. అమ్మ అంటూ సాగే ఈ పాటను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత రిలీజ్ చేశారు. అనంతరం ఈ పాటను చూసి చిత్రయూనిట్‌ను అభినందించారు. అమ్మ ప్రేమను చాటి చెప్పేలా ఎంతో అందంగా పాటను చిత్రీకరించారని ప్రశంసించారు. చిత్రయూనిట్ కు ఆమె ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పాటను స్నిగ్ధ నయని ఆలపించారు. మధు కిరణ్ సాహిత్యం ప్రతీ ఒక్కరి మనసుల్ని కదిలించేలా ఉంది. ప్రజ్వల్ క్రిష్ బాణీ ప్రతీ ఒక్కరి హృదయాన్ని తాకేలా ఉంది. ప్రస్తుతం ఈ పాట మదర్స్ డే స్పెషల్‌గా నెట్టింట్లో వైరల్ అయ్యేలా ఉంది. సాంగ్ లాంచ్ అనంతరం నిర్మాత కేసనకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, డైరెక్టర్ ఈశ్వర్ బాబు వల్లే ఈ ఫ్రై డే చిత్రాన్ని నిర్మించాను. ఆయన చెప్పిన కథ నాకు చాలా కనెక్ట్ అయింది. నేను ఎదిగి ప్రయోజకుడ్ని అయ్యే టైంకి మా అమ్మ గారు చనిపోయారు. నా ఎదుగుదలను మా అమ్మ చూడలేదు. ఇక ఈశ్వర్ చెప్పిన కథ నా మనసుకు తాకింది. మదర్స్ డే సందర్భంగా అమ్మ పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు. డైరెక్టర్ ఈశ్వర్ బాబు మాట్లాడుతూ, ఫ్రై డే సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. పహల్గాం అటాక్ తరువాత నా మనసు కదిలిపోయింది. నాకు సామాజిక బాధ్యత ఉంది. గతంలో నేను గాడ్సే మీద సినిమా తీశాను. ఈ ఫ్రై డే చిత్రంలో మదర్ సెంటిమెంట్ ఎక్కువగా ఉంటుంది. మదర్స్ డే సందర్భంగా అమ్మ పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాను చూసిన తరువాత ప్రతీ తల్లి తన కొడుకుని ఓ ఛత్రపతి శివాజీలా, మహా రాణా ప్రతాప్ సింగ్‌లా పెంచుతారు. పోరాడే శక్తిని అమ్మ మాత్రమే ఇస్తుంది అని అన్నారు. హీరో రోహిత్ మాట్లాడుతూ, స్నిగ్ధ పాడిన అమ్మ పాట నన్ను కదిలించింది. ఈ కథను ఈశ్వర్ చెప్పినప్పుడు కాస్త షాక్ అయ్యాను. ఈ మూవీలో ప్రతీ సీన్ ఎంగేజింగ్‌గా ఉంటుంది. అమ్మలం దరికీ హ్యాపీ మదర్స్ డే. చిన్నప్పటి నుంచీ నా ప్రతీ అడుగులో మా అమ్మ తోడుగా ఉండేవారు అని అన్నారు. దియా రాజ్ మాట్లాడుతూ, స్నిగ్ధ ప్రాణం పెట్టి అమ్మ పాటను అద్భుతంగా పాడింది. నాకు ఈ చిత్రంలో ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా అందరినీ కెమెరామెన్ అందంగా చూపించారు. నాకు ఈ చిత్రంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. రిహాన మాట్లాడుతూ, ఫ్రై డే సినిమా గురించి ఇప్పుడే ఎక్కువగా చెప్పలేను. స్నిగ్ధ పాడిన అమ్మ పాట అందరినీ కదిలిస్తుంది. నాకు ఈ చిత్రంతో మంచి టీం దొరికింది.



# ఆర్‌ఎస్ నాయుడు సర్వైవల్ యాక్షన్ డ్రామా

కంటెంట్ బేస్డ్ సినిమాలు, భారీ స్థాయిలో మాస్ ఎంటర్టైనర్లు రూపొందించడంలో ప్రత్యేకత కలిగిన క్రేజీ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నవదళపతి సుధీర్ బాబు హీరోగా తమ 51వ ప్రొడక్షన్‌ను అనౌన్స్ చేసింది. ఈ చిత్రానికి ఆర్‌ఎస్ నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. పిఎంఎఫ్ఎక్స్ఎస్ చిత్రాన్ని విజినరీ నిర్మాతలు టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడంలో మంచి పేరు తెచ్చుకున్న సుధీర్ బాబు, ప్రతిసారి కొత్తదనం కోసం వినూత్నమైన కథలను ఎంచుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు అదే ధోరణిలో ఈ కొత్త ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సినిమా అధికారికంగా సుధీర్ బాబు పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేశారు. అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఇందులో సుధీర్ బాబు షర్ట్ లెస్‌గా, సాలిడ్ ఫిజిక్‌తో ఇంటెన్స్ లుక్‌లో కనిపించారు. మెట్లపై మృతదేహాలు పడిపోతుండగా, ఆయన ఒక చేతిలో ఆయుధాన్ని పట్టుకుని పైకెత్తుతూ కనిపించడం చాలా క్యూరియాసిటీని పెంచింది. పిఎంఎఫ్ఎక్స్ఎస్ సర్వైవల్ థ్రిల్లర్‌గా రూపొందించబడుతోంది. పోస్టర్‌లోనే ఉత్కంఠను పెంచుతూ, ఇంటెన్స్ మూడ్‌ను సెట్ చేసింది. ఈపాత్ర కోసం మరోసారి సుధీర్ బాబు తన ఫిజిక్‌ని మేకోవర్ చేస్తూ, కండలు తిరిగిన మాచో లుక్‌లో మారిపోయారు. బలమైన యాక్షన్ పాత్ర కోసం ఆయన బీస్ట్ మోడ్‌లోకి వెళ్ళారు. మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ డీటెయిల్స్ మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: నవదళపతి సుధీర్ బాబు.



# వేసవి సమస్యలకు చెక్ ..



చెమట, డీ హైడ్రేషన్.. వేసవిలో ఈ సమస్యలు తప్పవు. ఇక వీటికి తోడు ట్యాన్, సన్‌బర్న్, చెమట కాయలు.. ఇలాంటి సమస్యల జాబితాకు అంతుండదు. మరి వీటికి పరిష్కారం.

**కలబందతో..** సమస్య ఉన్న ప్రాంతంలో కలబంద గుజ్జుని నేరుగా అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత రోజ్‌వాటర్‌తో కాసేపు మృదువుగా రుద్దుకోవాలి. అనంతరం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకి రెండుసార్లు చొప్పున వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా చెమటకాయలు, సన్‌బర్న్.. వంటివి సునాయాసంగా తగ్గుముఖం పడతాయి. అలాగే ట్యానింగ్ సమస్య నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

**టీ ట్రీ ఆయిల్‌తో...** వేసవిలో తలెత్తే చర్మ సంబంధిత సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు సమర్థంగా ఉపకరించే వాటిలో టీ నట్రీ ఆయిల్ కూడా ఒకటి. చెమటకాయలు ఎక్కువగా వచ్చి ఎర్రగా మారినప్పుడు, మంట, దురద వంటివి అధికంగా ఉన్నప్పుడు టీ ట్రీ ఆయిల్‌లో ముంచిన దూదితో వాటిపై మృదువుగా అద్దుకోవడం వల్ల కాస్త ఉపశమనం లభించే అవకాశాలుంటాయి. అలాగే దీనిని ఉపయోగించడం ద్వారా సన్బర్న్, ట్యానింగ్.. వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందచ్చు.

**ఈ ప్యాక్‌లు కూడా..**

★. సమస్య ఉన్న ప్రాంతంలో తేనె రాసి కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి.

★. గుప్పెడు వేపాకులు తీసుకొని తగినన్ని నీళ్ల జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమన్నా సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేయాలి.

★ రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో సమస్య ఉన్న ప్రాంతంలో రోజుకి 2 లేదా 3 సార్లు మృదువుగా రుద్దుకోవాలి.

★. పుచ్చకాయ గుజ్జు లేదా రసాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.

★. కర్పూరాన్ని పౌడర్‌గా చేసి అందులో కాస్త వేప ఆకు వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి 3 నుంచి 5 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత కడిగేసుకోవాలి.



ఈ చిట్కాలన్నీ వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యలకు సులభంగా చెక్ పెట్టడమే కాదు.. చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఎండాకాలంలో ఈ చిట్కాలు పాటించడంతో పాటు వీలైనంత ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగడం ద్వారా డీహైడ్రేషన్ సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మెరిసేలా చేయచ్చు.

# వేల పెళ్లి సంబంధాలు కుదిర్చి..



'పెళ్లిళ్ల స్వర్గంలో నిశ్చయమవుతాయంటారు.. వాటిని ఈ భూమ్మీద నా చేతులతో జరిపించే బాధ్యతను ఆ దేవుడు నాకు అప్పగించడం గొప్ప వరం!' అని చెప్పారు డాక్టర్ ప్రియా షా. గత 34 ఏళ్లుగా మ్యాట్రిమోనీ సేవలందిస్తున్న ఆమె.. ఇప్పటి వరకు సుమారు 12 వేలకు పైగా వివాహాలు వారిలో సామాన్యులే కాదు.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. ఈ దేశంలోనే అత్యుత్తమ మ్యాచ్‌మేకర్‌గా గుర్తింపు పొందిన ప్రియ.. ప్రపంచవ్యాప్తంగా జంటల్ని వివాహంతో ఒక్కటి చేసారు. ఇప్పుడు వారంతా పిల్ల పాపలతో సుఖంగా జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. 'పెళ్లనేది రెండు మనసుల్ని ముడివేసే వేడుకే కాదు. కుటుంబాలను ఏకం చేసే అద్భుత క్రతువు' అంటూ ఈతరం జంటలకు వివాహం వివరిస్తున్న ప్రియ.. అసలు ఈ రంగంలోకి ఎలా వచ్చారో తెలుసుకుందాం ...

**ఆ స్వేచ్ఛ నివ్వాలని...!** ప్రియది ముంబయిలో స్థిరపడిన గుజరాతీ కుటుంబం. ఆ రోజుల్లో వాళ్ల కుటుంబంలో అమ్మాయిలకు చిన్న వయసులోనే పెళ్లి చేసేవారట! ఒకవేళ పైచదువులు చదవాలన్నా అత్తమామలు, భర్త ఇష్టంతో పెళ్లయ్యాక చదువుకునేలా కట్టుబాట్లు ఉండేవట! ప్రియ కూడా ఇలాంటి ఆంక్షల మధ్యే పెరిగారు. ఇరవయ్యేళ్లు నిండక ముందే వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. అది కూడా తన తల్లిదండ్రులు చూసి నిశ్చయించిన సంబంధమే! ఎందుకంటే ఆ రోజుల్లో అమ్మాయిలకు తనకు నచ్చిన వరుడిని ఎంచుకునే స్వేచ్ఛ కూడా లేదు. కానీ అదృష్టవశాత్తూ ప్రియను పువ్వుల్లో పెట్టి చూసుకునే భర్త దొరకడంతో ఆమె జీవితం సంతోషమయమైంది. నేను అదృష్టవంతురాలినో లేదంటే మా అమ్మానాన్నలే నాకు తగిన సంబంధం ఊరు నాకు తెలియదు కానీ.. నా వైవాహిక జీవితం సక్సెసైంది. అలాగని అందరమ్మాయిలకూ ఈ అదృష్టం ఉండచ్చు.. ఉండక పోవచ్చు. కొన్నిసార్లు తల్లిదండ్రులు తెచ్చిన సంబంధమైనా విఫలమవ్వవచ్చు.. లేదంటే అమ్మాయికి అబ్బాయి నచ్చకపోవచ్చు. అయితే అబ్బాయిలకు ఎలాగైతే తమకు నచ్చే, నప్పే భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ ఉందో.. అమ్మాయిలకు ఈ స్వేచ్ఛను అందించాలనిపించింది. అప్పుడే వివాహ బంధం సంతోషమయం, శాశ్వతమవుతుంది: ఈ ఆలోచనే 1991లో 'ప్రియా షా ది మ్యాచ్ మేకర్ పేరుతో మ్యారేజ్ బ్యూరో ప్రారంభించేలా చేసింది..అని అంటున్నారు ప్రియ.

**మూడు తరాల గురించి తెలుసుకున్నాకే..!**

అమెరికాలో 'మ్యారేజ్ కన్సల్టెన్సీ' వేదిక ఏ, పీహెచ్ఎ పూర్తిచేసిన ప్రియ.. పరిచయం ద్వారా ప్రతి ఒక్కరికీ అన్ని విధాలా తగిన సంబంధం చూడాలన్న పెట్టుకున్నారు. ఈ ఆశిస్తున్న జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్న జంటలు, వారి కోసం ప్రత్యేక పరిచయ వేదికలను ఏర్పాటు చేయడం మొదలు.. ప్రేమ వివాహాలను అంగీకారంతో జరిపించేలా వారి కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్స్ నిర్వహించారు. మ్యారేజెస్.. లవ్ కమ్‌అరేంజ్డ్ మ్యారేజెస్‌గా మార్చేవారు. పెళ్లంటే చేసుకోబోయే మనసులు కలిస్తే సరిపోదు.. వాళ్ల కుటుంబాలు దగ్గిర మా వివాహ వేదికలు ఉపయోగపడుతున్నాయి. అంతేకాదు.. ఆ తమకు వియ్యమందే వారి కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకోవాలన్న ఆరాటం ఉంటుంది. నల్లగా ఉన్నామని.. అందుకే తమకు పెళ్లి కావట్లేదంటూ నా దగ్గర పెళ్లిళ్ల స్వర్గంలో నిశ్చయమవుతాయంటారు పెద్దలు దీన్ని నేను బలంగా నమ్ముతాను. మన కోసం మనకు అన్ని విధాలా సరిపోయే భాగస్వామి కచ్చితంగా ఎక్కడో ఓ చోట ఉంటారన్నది నా విశ్వాసం! వాళ్లకూ ఇదే చెప్తా. అలాంటి వారందరినీ ఒక దగ్గరికి చేర్చి వివాహ పరిచయ వేదికను ఏర్పాటుచేస్తాం. ఈ జన్మలో నాకు పెళ్లే కాదన్న నిరాశలో ఉన్నవారెందరో మా వివాహ పరిచయ వేదికల ద్వారా సంబంధాలు కుదిరి ఇప్పుడు సంతోషంగా వైవాహిక జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అన్నట్లు.. నేను వరకట్నానికీ వ్యతిరేకిని. అందుకే నేను కుదిర్చే సంబంధాలలో కట్నానికి ప్రాధాన్యమివ్వను. డబ్బు కంటే వ్యక్తుల మధ్య గౌరవమర్యాదలే అనుబంధాల్ని శాశ్వతం చేస్తాయని నా నమ్మకం'! అంటే తన సేవల గురించి చెబుతున్నారామె.



**వేల జంటల్ని ఒక్కటి చేసి..!** తన 34 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో సామాన్యుల దగ్గర్నుంచి సెలబ్రిటీల వరకు.. స్వదేశీయులు మొదలు విదేశీయుల దాకా ఎంతోమందికి తగిన సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేశారు ప్రియ. వీరిలో పలువురు బాలీవుడ్ ప్రముఖులే కాదు.. డాక్టర్లు, ఇంజినీర్లు, ఎంబీఏ పట్టభద్రులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు, వ్యాపారవేత్తలూ ఉన్నారు. ఇలా ఇప్పటివరకు తన వివాహ పరిచయ వేదిక ద్వారా దేశవిదేశాల్లో ప్రియ సుమారు 12 వేలకు పైగా పెళ్లిళ్లు చేశారట. ఇక వధూవరులకు నచ్చిన, నప్పిన సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేసి చేతులు దులుపుకోవట్లేదామె.. వారికి పెళ్లికి ముందు కౌన్సెలింగ్ ఇవ్వడం, పెళ్లి తర్వాత అనుబంధం దృఢమవ్వాలంటే పాటించాల్సిన చిట్కాలు, గొడవల ఎఅపార్థాలిస్తే వాటిని పరిష్కరించడం.. ఇలా ఆయా జంటలకు కమిట్మెంట్ పాఠాలు నేర్పుతున్నారు ప్రియ. అందుకే తాను జరిపిన వివాహాల్లో దాదాపు అన్నీ విజయవంతమైనవే అంటారామె. ప్రస్తుతం వారంతా హాయిగా కాపురం చేసుకుంటూ పిల్లపాపలతో సంతోషంగా గడుపుతున్నారంటారు ప్రియ. తరాలు మారుతున్న వివాహాలకు సంబంధించి నేటి యువత ఆలోచన ధోరణి మారుతోంది. డేటింగ్, సహజీవనం.. వంటి పాశ్చాత్య పోకడల ప్రభావం మన దగ్గర పెరిగింది. వీటి మూలంగా చాలామంది విషయంలో నూరేళ్ల దాంపత్య జీవితం మూన్నాళ్ల ముచ్చటవుతోంది. అలా జరగకుండా ఈ తరం జంటలకు పెళ్లి గొప్పతనాన్ని, కమిట్మెంట్ ప్రాముఖ్యతనూ వివాహ పరిచయ వేదికలోనే ప్ర సెషన్లు ఏర్పాటుచేసి వివరిస్తున్నాం. ఇది కూడా ఈ తరంలో మేం జరిపిస్తోన్న వివాహాలు శాశ్వతమవడానికి ఓ కారణం. ఏదైతేనేం.. స్వరంగంలో నిశ్చయమైన పెళ్లిళ్లను భూమిపై జరిపించే బాధ్యతను ఆ భగవంతుడు నా చేతుల్లో పెట్టడం నా అదృష్టం..' అంటూ తరాల్ని బట్ట మారుతోన్న తమ సేవల గురించి చెబుతున్నారీ మహిళా మ్యాచ్ మేకర్. మూడు దశాబ్దాలకు పైగా తన వివాహ సేవలతో దేశంలోనే అత్యుత్తమ మ్యాచ్ మేకర్‌గా ఎదిగిన ప్రియ. ప్రపంచవ్యాప్తంగానూ పాపులారిటీ సంపాదించారు. పలు ప్రతిష్టాత్మక అవార్డులూ సొంతంచేసుకున్నారు. అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు, 'నారీ రత్న అవార్డు' వంటివెన్నో ఆమె ఖాతాలో చేరాయి. ఇక మరోవైపు 'ది మ్యారేజోస్ ఆఫ్ ఇండియా' పేరుతో ప్రత్యేక పత్రికను సైతం నడుపుతున్నారామె.

# సెలవుల్లో పిల్లలకు నైపుణ్యాలు

వేసవి సెలవుల్లో పిల్లలంతా అల్లరే అల్లరి. ఆట, పాటలతో ఇల్లంతా సందడిగా చేస్తారు. ఆ వినోదానికి విజ్ఞానాన్నీ జోడించాలంటున్నారు నిపుణులు. ఈ సెలవుల్లో వారికి కొన్ని పాఠాలు నేర్పిద్దామిలా..

ఈ రోజుల్లో స్వీయ రక్షణ చాలా ముఖ్యం. ఆడపిల్లలకైతే మరీనూ, ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఘటనలు ఎదురవుతాయో తెలీక స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేదాకా గుమ్మం బయట కాపలా ఉండాల్సి వస్తోంది. తమని తాము రక్షించుకునే విధంగా పిల్లల్ని ఇప్పటి నుంచే తీర్చిదిద్దాలి. మంచి, చెడులకు వ్యత్యాసాన్ని చెబుతూ శారీరకంగా, మానసికంగా వాళ్లని శక్తిమంతంగా చేసే మార్షల్ ఆర్ట్స్ క్లాసుల్లో చేర్చాలి.

★ పోటీ ప్రపంచంలో తమని తాము నిరూపించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి వస్తోంది. అందుకే మీ పిల్లలకు మక్కువ ఉన్న రంగాల్లో రాణించే విధంగా అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రయత్నించండి.

★ సెలవుల్ల కూడా తరగతులు, చదువు అంటే పిల్లలకు బోర్ కొట్టేస్తుంది. ఆటా కాకుండా మీరేం నేర్పించాలనుకున్నా ఒక టాస్క్‌లా ఇచ్చి అది పూర్తిచేసిన వారికి బహుమతులు ఇవ్వండి. వారిలో నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది.



★ సమ్మర్ క్యాంపులకు పంపే ఏర్పాట్లు చేయండి. దీనివల్ల కొత్తవారిని కలవడం, మాటాడటం, మసలుకోవడం వంటివి నేర్చుకుంటారు తెలియని వాళ్లతో పిల్లల్ని ఎలా పంపుతాం. అని భయపడితే అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు పంపండి.

## చెలి చిట్కా

మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది.

# పిండి వదలట్లేదా?



ఒకప్పుడు ఉత్తరాది ఆహార పుటల వాట్లలో భాగమైన రోటీ, పరాఠాలు ఇప్పుడు దక్షిణాదిన కూడా ప్రాచుర్యం పొందాయి. రోజువారీ ఆహారంలో భాగమయ్యాయి. అయితే, ఇందుకోసం పిండిని సిద్ధం చేయడం, తరవాత చేతులకు పట్టనదాన్ని వదిలించుకోవడం మాత్రం కష్టమే.

1. పిండి సరిగ్గా కలిపితేనే రోటీలు మెత్తగా వస్తాయి. ఎక్కువ సమయం తాజాగానూ ఉంటాయి. అయితే, నీళ్లతో తడపడం వల్ల.. అందులోని గ్లూటెన్ పిండిని జిగురుగా మారుస్తుంది. దీంతో అది వేళ్లకు అంటుకుని ఓ పట్టాన వదలదు. నీళ్లతో కడిగినా పూర్తిగా శుభ్రంకాదు. ఇలాంటప్పుడు కాస్త పొడి పిండిని చల్లి నలిపితే సరి.

2. చేతుల్ని నేరుగా నీళ్లతో కడగితే పిండి త్వరగా వదలకపోవచ్చు. ముందు కాస్త నూనె లేదా నెయ్యి రాసుకుని శుభ్రం చేసుకోండి. చన్నీళ్లకు బదులు గోరువెచ్చని నీళ్ల వాడితే మరీ మంచిది.

3. గోధుమ పిండి చేతులకు బాగా అతుక్కుంటే.. సెనగపిండిలో కొద్దిగా నీళ్ల పోసి కలిపిన మిశ్రమంతో రుద్దండి. వినడానికి కొత్తగా ఉన్నా.. ఇది సులువుగా వదిలిస్తుంది. ఉప్పు నీళ్ల కూడా బాగా పనిచేస్తాయి.

# గాజుని సులువుగా మెరిపిద్దాం !

ఆరోగ్య స్పృహ, అలంకరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటి తో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలిపోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి.



✪ గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్,లేదా కుచ్చుల నబ్రష్‌తో శుభ్రపరిస్తే సరి.

✪ గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగిస్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడతాయి.

✪ కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి. బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు. ✪ గాజు పాత్రల్ని ఓసారి వేణ్నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహారపదార్థాలు,తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవుతాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచుకోవచ్చు.

# మరకల్ని వదిలించే లాండ్రీ పాడ్స్



పాపాయి గౌనుపై ఇంకు, చీరపై నూనె.. ఇలా దుస్తులపై రకరకాల మరకలు పడుతుంటాయి. ఇవి మామూలు డిటర్జెంట్‌తో వదిలిపోవు. అలాగని పదే పదే ఉదికితే మృదుత్వాన్ని కోల్పోతాయి. చివరికి డ్రైవాష్‌కి ఇస్తేనే కానీ పని అవ్వదు. మీకూ ఇలాంటి పరిస్థితులు ఎదరయ్యాయా? ఇక, ఇబ్బంది అక్కర్లేదు. సులువుగా మరకల్ని వదిలించే లాండ్రీ పాడ్స్ వచ్చేశాయి. స్టెయిన్ రిమూవర్, సాఫ్ట్‌నర్‌లూ, డిటర్జెంట్ సొల్యూషన్ అన్నీ కలగలిపి తయారు చేసిన వీటిని నీళ్లల్లో వేస్తే చాలు కరిగిపోతాయి. దుస్తులూ సులువుగా శుభ్రపడతాయి. మృదుత్వాన్నీ కోల్పోవు. పెద్ద పెద్ద కంపెనీలూ ఇప్పుడీ పద్ధతిని ఫాలో అవుతున్నాయి. మంచి ఆలోచనే కదూ మరి ఈ మల్టీపర్పస్ పాడ్స్‌ని మీరూ ప్రయత్నించి చూడండి.

# "మాటే మంత్రము "

బ్రహ్మ నుండి శబ్దం ఉద్భవించింది. బ్రహ్మమే శబ్దము. అదే నాదము. మన ము రోజూ మాట్లాడే మాటల శబ్దాలు మనపైన, ప్రకృతిపైన ప్రభావం చూపు తాయి. అవే శబ్దాలు వేద మంత్రాలకు సంబంధించినవైతే మరింత గాఢమైన ప్రభావాన్ని చూపుతాయి. అశుద్ధమైన మాటలు వినడం, చెడు దృశ్యాలు చూడటం వంటివి మనసుపై చెడు ప్రభావం చూపుతాయి. ప్రియమైన మాటలు మాట్లాడితే సకల ప్రాణులూ ఆనందిస్తాయి. ఎప్పుడూ హిత, మిత, స్మిత, సత్య వచనాలే పలకాలి. వినయ పూర్వక సత్య వచనాలు పలకడం వలన బంధువులు, స్నేహితులు దగ్గర అవుతారు. అలా మాట్లాడగలిగే వారు సంఘంలో రాణిస్తారు. తైత్తిరీయారణ్యకం లో " మనో వాక్కాయ కర్మాణి శుధ్యన్తామ్ " అని చెప్పబడింది. మనస్సు, మాట, పనులను (త్రికరణములు) పరిశుద్ధంగా ఉంచుకోవాలి. ఇతరుల మనసులు గాయ పరుస్తూ, బాధించేలా మాట్లాడకూడదు. అలా చేయడం కూడా హింసే అన్నారు గాంధీజీ. మాట్లాడ కలిగే శక్తి ఉంది కదా అని దుర్భాషలాడ రాదు. చెడు మాటలు మాట్లాడుతూ వాక్శక్తిని దుర్వినియోగం చేయరాదు. అలా మాట్లాడితే ముందు నోరు, తద్వారా, మనస్సు మైల పడతాయి. కనుక చక్కగా, జనరంజకంగా మాట్లాడటం సాధనచేయాలి. " మధుర భాషణమున మర్యాద ప్రాప్తించు " అన్నారు పెద్దలు. మంచి మాట ఆభరణమే కాదు, దివ్య శక్తి కూడా! దానిని మనం మితంగా, జాగ్రత్తగా వినియోగించాలి. రఘువంశపు రాజు లందరూ "సత్యాయ మిత భాషిణాం" అని కాళిదాస మహాకవి అన్నారు. అం టే సత్య సంరక్షణార్థం ఆ రాజులు మిత భాషిత్వాన్ని పాటించారని అర్థం. అనాయాసంగా అబద్ధాలు, బూతులు మాట్లాడుతూ ఉండే స్త్రీ పురుషులు మానసికంగా వైఫల్యం చెందుతారు.


-గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

ఆధ్యాత్మికం

# తోతాపురి మామిడి పచ్చడి

**కావాల్సినవి :** తోతాపురి పచ్చి మామిడికాయ-ఒకటి, అల్లం-చిన్నముక్క, పచ్చిమిర్చి-నాలుగు, నువ్వులు-రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు-తగినంత, తాలింపు కోసం, జీలకర్ర, ఆవాలు-అర టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ :** మామిడికాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. అల్లం ముక్కను శుభ్రంగా కడిగి తురమాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి వేయించాలి. తర్వాత మామిడిముక్కలు, ఉప్పు వేసి మరికాసేపు వేయించాలి. మామిడి ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించి చల్లార్చాలి. నువ్వులను నూనె లేకుండా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఉడికించిన మామిడిముక్కలు, అల్లం తురుములో నువ్వులు వేసి మిక్సీ జార్‌లో మెత్తగా పేస్టు చేయాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీల్లోకి బాగుంటుంది.



# తినేముందు నీళ్లలో నానబెట్టాలి!

మామిడి పండ్లను చూస్తే క్షణమైనా ఆగలేం.. వాటి రుచిని ఆస్వాదించే దాకా మనసు మనసులో ఉండదు. అయితే ఆ ఆతృతే



వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ పండ్లను తినే ముందు కాసేపు నీళ్లలో నానబెట్టడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.

మరి, అవేంటో తెలుసుకుందాం..

ఎంతసేపు నానబెట్టాలి ?

.. 'ఎ', 'సి', 'ఇ', 'కె', 'బి', విటమిన్లతో పాటు ఫోలేట్.. వంటి పోషకాలు మిళితమై ఉన్న మామిడి పండ్లు రుచిలోనేకాదు ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే ! ముఖ్యంగా చర్మం, జుట్టు సంరక్షణ విషయాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అయితే ఈ ప్రయోజనాలన్నీ చూకూరాలంటే తినే ముందు వాటిని 1-2 గంటల పాటు నీటిలో నానబెట్టడం మంచిదంటున్నారు. ఒకవేళ వెంటనే తినాలనుకునే వారు కనీసం పావుగంట పాటైనా నీటిలో నానబెట్టాలట!

**చలువ చేస్తుంది ! ...** వేసవిలో తప్ప ఇతర సీజన్లలో దొరకవని కొందమంది అమితంగా వీటిని లాగించేస్తుంటారు. దీనివల్ల శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తవుతుంది. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు, ముఖంపై మొటిమలు.. వంటివి తలెత్తుతాయి. ఈ సమస్యలను దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీళ్లలో నానబెట్టాలి. తద్వారా పండ్ల నుంచి శరీరంలో వేడి ఉత్పత్తి చేసే గుణాలు తొలగిపోతాయంటున్నారు నిపుణులు.

**రసాయనాలు తొలగాలంటే...**

మామిడి పండ్లు త్వరగా పండడానికి వివిధ రకాల రసాయనాలు ఉపయోగిస్తారన్న విషయం తెలిసిందే. ఇలా వాడిని రసాయనాలు పండు తొక్కపై చేరతాయి. అది గమనించకుండా వాటిని ఆదరాబాదరాగా శుభ్రం చేసుకొని తీసుకుంటే.. ఆరోగ్యానికే ప్రమాదం! తద్వారా వివిధ ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీటిలో నానబెట్టడమొక్కటే మార్గం! తద్వారా పండు తొక్కకు అంటుకున్న రసాయనాలు తొలగిపోతాయి.

**బరువూ తగ్గచ్చు!...** మామిడి పండ్లలో ఉండే ఫైటోకెమికల్స్, బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు కణాలు కొవ్వు సంబంధిత జన్యువులపై ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలో మామిడి పండ్లను నీటిలో నానబెట్టడం వల్ల ఈ సమ్మేళనాల గాఢత తగ్గి, శరీరానికి హానికరమైన కొవ్వుని కరిగించడంలో తోడ్పడుతాయి. తద్వారా బరువూ అదుపులో ఉంచుకోవచ్చు.



ఆరోగ్యాన్నీ కాపాడుకోవచ్చు. అయితే బరువు తగ్గాలంటే మాత్రం పండ్లను షేక్స్, స్మూతీస్ రూపంలో కాకుండా నేరుగా తినడమే మంచిదంటున్నారు నిపుణులు.

## జర్మనీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ టోర్నీలో..
# విజేతగా ఇంగ్లండ్ స్టార్ హ్యారీ

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక జర్మనీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ లీగ్ బుండెస్ లీగ్‌లో హ్యారీ కేన్ తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. 2024-25 బుండెస్ లీగ్ సీజన్‌లో బాయెర్న్ మ్యూనిక్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) జట్టును విజేతగా నిలబెట్టాడు. ఏకంగా ఆరుసార్లు కెరీర్‌లో మేజర్ ట్రోఫీలు సాధించే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయిన హ్యారీ ఏడో ప్రయ త్నంలో విజయవం తమయ్యాడు. ఈ క్రమంలో తన కెరీర్ లో లోటుగా ఉన్న మేజర్ ట్రోఫీని అందుకున్నాడు. బెర్లిన్‌లో సోమవారం బొరుసియా మొంచెన్‌గ్లాడ్‌బాచ్ క్లబ్‌తో జరిగిన 33వ లీగ్ మ్యాచ్‌లో మాన్యుయేల్ నెయుర్ సారథ్యంలోని బాయెర్న్ మ్యూనిక్ జట్టు 2-0 గోల్స్ తేడాతో గెలిచింది. తద్వారా ఈ సీజన్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే బాయెర్న్ మ్యానిక్ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి బుండెస్ లీగ్ టైటిల్‌ను హస్తగతం చేసుకుంది. మ్యూనిక్ జట్టుకు హ్యారీ కేన్ 31వ నిముషంలో, మైకేల్ ఒలిస్ 90వ నిముషంలో ఒక్కో గోల్ అందించారు. ఈ సీజనులో 30 మ్యాచ్‌లు ఆడిన హ్యారీ కేన్ 25 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా సీజన్‌లోని నామమాత్రపు చివరి మ్యాచ్ ఈ నెల 17న హాఫెన్‌హీమ్ జట్టుతో బాయెర్న్ మ్యానిక్ టీం తలపడుతుంది.



ఇక మొత్తం 18 జట్లు ఇంటా, బయట పద్ధతిలో బుండెస్ లీగ్‌లో పోటీపడుతున్నాయి. ఒక్కో జట్టు 34 మ్యాచ్‌లు ఆడుతుంది. 33 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న బాయెర్న్ మ్యానిక్‌జట్టు 24 విజయాలు సాధించింది.7 మ్యాచ్‌లను డ్రా చేసుకుని, 2 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 95గోల్స్ సాధించి, 32 గోల్స్‌ను సమర్పించుకుంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 79 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను ఖరారు చేసుకుంది.

## ఆసియా బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్‌కు త్రుటిలో చేజారిన పతకాలు

**న్యూఢిల్లీ:** ఆసియా వ్యక్తిగత చెస్ ఛాంపియన్‌షిప్ బ్లిట్జ్ విభాగంలో భారత్‌కు త్రుటిలో రెండు కాంస్య పతకాలు చేజారాయి. పురుషుల విభాగంలో తమిళనాడు గ్రాండ్ మాస్టర్ మరళీ కార్తికేయన్, మహిళల విభాగంలో ఒడిశా అమ్మాయి పద్మిని రౌత్ నాలుగో స్థానంలో నిలిచి కాంస్య పతకాలను కోల్పోయారు. నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత కార్తికేయన్ ఏడు పాయింట్లతో మరో ముగ్గురితో కలిసి ఉమ్మడిగా నాలుగో స్థానంలో నిలిచాడు. దాంతో మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించారు. రష్యాకు చెందిన రుడిక్ మకారియన్ మూడో స్థానంతో పాటు, కాంస్య పతకం ఖరారైంది. కార్తికేయన్‌కు నాలుగో స్థానం, భారత్‌కు చెందిన మరో ప్లేయర్ నీలాశ్ సాహాకు ఐదో స్థానం, చైనాకు చెందిన జియాంగ్ హోవోచెన్‌కు ఆరో స్థానం లభించాయి. పురుషుల విభాగంలో మొత్తం 111 మంది ప్లేయర్లు పోటీపడగా, 8 పాయింట్లతో రష్యాకు చెందిన 15 ఏళ్ల ఇవాన్ జెమ్లియాన్‌స్కి విజేతగా అవతరించాడు. ఇరాన్‌కు చెందిన 15 ఏళ్ల సినా మొవాహెద్ 7.5 పాయింట్లతో రజతాన్ని దక్కించుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత పద్మిని రౌత్, చైనాకు చెందిన యుజిన్ సాంగ్, కజకిస్తాన్‌కు చెందిన ఎల్నాజ్ కలియాక్‌మెత్ ఏడు పాయింట్లతో సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. దాంతో మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా కాంస్య పతకాన్ని ఖరారు చేయగా, అది యుజిన్ సాంగ్‌కు లభించింది. పద్మిని నాలుగో స్థానంలో, ఎల్నాజ్ ఐదో స్థానంలో నిలిచారు. 7.5 పాయింట్లతో కజికిస్తాకు చెందిన అలువా నుర్మాన్, రష్యాకు చెందని వాలెంటీనా గునీనా సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంక్‌లను వర్గీకరించగా, నుర్మాన్‌కు స్వర్ణం, గునీనాకు రజతం లభించాయి.



# టెస్టులకు గుడ్ బై
## రోహిత్ బాటలోనే విరాట్

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇంగ్లండ్ టూర్‌కు ముందు టెస్టులకు కింగ్ కోహ్లీ రిటైర్మెంట్‌తో షాక్ ఇచ్చాడు. రోహిత్ శర్మ బాటలోనే టెస్టు క్రికెట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించాడు స్టార్ క్రికెటర్ కోహ్లీ. ఈమేరకు ఇన్‌స్టాలో సోమవారం సుదీర్ఘ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో భారతదేశం తరపున అత్య ధిక పరుగులు చేసిన నాల్గవ ఆటగాడిగా కోహ్లీ రిటైర్ అయ్యాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవి డ్, సునీల్ గవాస్కర్ తర్వాత టెస్టుల్లో అత్యధిక పరు గులు చేసింది కోహ్లీనే. ఇంగ్లాండ్ పర్యటనకు తన ను ఎంపిక చేయొద్ద ని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)కి ముందుగానే సమాచారమిచ్చిన కోహ్లీ తాజాగా తన రిటైర్మెంట్‌ను అధికారికంగా ప్రకటించాడు. ఈ సమయంలో రిటైర్మెంట్ వద్దని బీసీసీఐ వారించినప్పటికీ కోహ్లీ వాటిని పట్టించుకోలేదు. 2011లో భారతదేశం వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన రెండు నెలల తర్వాత, అతను జమైకాలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇక 2025 జనవరిలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నూతన సంవత్సర టెస్ట్ సందర్భంగా అతను ఈ ఫార్మాట్‌లో చివరిసారిగా కనిపించాడు. 123 టెస్టుల్లో కోహ్లీ 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించాడు. వాటిలో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు - 254 నాటౌట్. 2019లో దక్షిణాఫ్రికాతో పుణెలోని మహారాష్ట్ర క్రికెట్‌అసోసియేషన్ స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో ఈ అత్యుత్తమ ప్రదర్శనచేశాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నాడు.

**ప్రేమతో సైనింగ్ ఆఫ్**

టెస్ట్ క్రికెట్‌లో నేను తొలిసారి బ్యాగీ బ్లూ దుస్తులు ధరించి 14ఏళ్లు అయింది. నిజాయితీగా చెప్పాలంటే, ఈ ఫార్మాట్ నన్ను ఈ ప్రయాణంలో తీసుకెళ్తుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. ఇది నన్ను పరీకించింది. తీర్చిదిద్దింది. జీవితాంతం నేను పాటించాల్సిన పాఠాలు నేర్పింది. తెల్లని దుస్తుల్లో ఆడటంలో ఏదో లోతైన విషయం దాగుంది. నిశ్శబ్దమైన ఆనందం, సుదీర్ఘమైన రోజులు, ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉండిపోతాయి. అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక అయిన విషయం కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చాను. ఆశించిన దాని కంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో ఈ ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నా. ఈ గేమ్ నేను మైదానంలో ఆడిన నా తోటి ప్లేయర్లు, ఈ ప్రయాణాన్ని నేను చూడటానికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రేమతో ఇక 269, సైనింగ్ ఆఫ్" అని కోహ్లీ తన పోస్టులో రాసుకొచ్చాడు.

# ఐపిఎల్ హిస్టరీలో చెత్త రికార్డ్స్
## ముందే నిష్క్రమించిన నాలుగు జట్లు.. జాబితాలో చెన్నై, ముంబయి, బెంగళూరు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. 12 మ్యాచ్‌ల్లో ఏకంగా 9 ఓడి, 3 మ్యాచ్‌ల్లో నెగ్గి 6 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. ఫలితంగా సీజన్ 18నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా చెత్త రికార్డ్ మూటుగట్టుకుంది. అయితే టోర్నీ నుంచి అందరికంటే ముందే నిష్క్రమించడం చెన్నైకు ఇది రెండోసారి. 2020లో తొలిసారి ఈ చెత్త రికార్డ్ నమోదు చేసింది. మరి ఇప్పటి వరకు ఐపీఎల్ హిస్టరీలో టోర్నీ నుంచి తొలుత పలు జట్టు నిష్క్రమించాయి. దక్కన్ ఛార్జర్స్ 2008 నుంచి 2012 సీజన్‌లలో ఐపీఎల్‌లో పాల్గొంది. ఇందులో 2008, 2011, 2012లో మొదటగానే ఎలిమినేట్ అయ్యింది. పుణె వారియర్స్ ఇండియా కేవలం మూడు సీజన్లలో 2011, 2012, 2013 లోనే ఆడింది. ప్రతి సీజన్‌లోనూ లీగ్ స్టేజీలోనే తొలి సారిగా వైదొలిగిన టీమ్‌ల జాబితాలో చోటు సంపాదించుకుంది. ఇక దిల్లీ క్యాపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలుచుకోలేదు. కానీ చరిత్రలో మూడుసార్లు తొలుత నిష్క్రమించిన జట్టుగా నిలిచింది. 2014లో 14 మ్యాచ్‌ల్లో కేవలం రెండే నెగ్గి లీగ్ టేబుల్‌లో అట్టడుగున నిలిచి అందరి కంటే మొదటగా నిష్క్రమించింది. 2018లో 5 మ్యాచ్‌ల్లో, 2023లో కూడా 5 మ్యాచ్ ల్లోనే గెలిచి ఇంటిబాట పట్టింది. పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకూ రెండుసార్లు టోర్నీ నుంచి తొలుత నిష్క్రమించింది. 2010లో ఆడిన 14మ్యాచ్‌లలో నాలుగు మాత్రమే నెగ్గి పదింట్లో నిరాశపరిచింది. లీగ్ టేబుల్‌లో చివరి స్థానంలో నిలిచి టోర్నీ నుంచి ఇంటిబాట పట్టింది. 2015లో 14 మ్యాచ్‌లకు కేవంల 3 మ్యాచ్‌లలో విజయం సాధించి పాయింట్స్ టేబుల్‌లో చివరి స్థానంలో నిలిచి మొదటగా వైదొలిగింది. అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒక్కసారి కూడా టైటిల్ గెలవకపోవడం గమనార్హం. ఆర్సీబీ ఇప్పటివరకూ రెండు సార్లు లీగ్ నుంచి తొలుత వైదొలిగింది. 2017లో ఆడిన 14 మ్యాచ్‌లలో 3 మాత్రమే నెగ్గి పదింట్లో ఓడి ఒక మ్యాచ్ టై చేసుకుని ఇంటిబాట పట్టింది. 2019లో 5 మ్యాచ్ లలో గెలిచి 8 మ్యాచ్ లలో నిరాశపరిచి మొదటగా నిష్క్రమించింది. ముంబయి ఇండియన్స్ ఇప్పటి వరకూ 2013, 2015, 2017, 2019, 2020లో టైటిల్ కైవసం చేసుకుంది. అయితే రెండుసార్లు లీగ్ నుంచి మొదటగా ఎలిమినేట్ అయ్యింది. 2022లో ఆడిన 14 మ్యాచ్‌లలో నాలుగింట్లో మాత్రమే విజయం సాధించింది. 2024 లోనూ నాలుగే నెగ్గి 10 మ్యాచ్‌లలో ఓటమి చెంది లీగ్ నుంచి తొలుతగా బయటకు వచ్చింది. కోల్‌కతా నైట్ రైడర్స్ 3సార్లు (2012, 2014, 2024) టైటిల్ గెలుచుకుంది. ఒక్కసారి మాత్రమే లీగ్‌లో తొలుతగా వైదొలిగింది. 2009లో టీమ్ ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం మూడునెగ్గి, 10 ఓటమిపాలై మొదటగా నిష్క్రమించింది. కాగా 2013లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చింది. వచ్చిన మూడేళ్లకే 2016లో ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత ఆశించిన స్థాయిలో రాణించలేదు. 2021 ఐపీఎల్ సీజన్‌లో 14మ్యాచ్‌లలో 3 మాత్రమే నెగ్గి 11 విఫలమైంది. దీంతో లీగ్ నుంచి నిష్క్రమించిన తొలి టీమ్‌గా నిలిచింది.



## మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో.. భారత్ షూటర్స్ చెనాయ్, సబీర కంచుమోత

**న్యూఢిల్లీ:** ఐఎస్‌ఎస్‌ఎఫ్ షాట్‌గన్ వరల్డ్ కప్-2025లో భారత షూటర్లు సత్తా చాటారు. కినన్ చెనాయ్, సబీరా హ్యారిస్‌లు పతకంతో మెరిశారు. నికోసియా వేదికగా జరుగుతున్న మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అదరగొట్టి కంచు మోతో మోగించారు. మూడో స్థానం కోసం తుర్కియే షూటర్లతో పోటీ పడిన ఈ జోడీ అద్భుత ప్రదర్శనతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 34వ స్థానంలో నిలిచిన భారత ద్వయం అసమాన ప్రతిభాపాటవాలతో పతకం కొల్లగొట్టడం విశేషం. ఐఎస్ఎస్‌ఎఫ్ షాట్‌గన్ వరల్డ్ కప్ మిక్సడ్ పోటీల క్వాలిఫికేషన్‌లో నిరాశపరిచిన కినన్, సబీరలు ఆ తర్వాత పుంజుకున్నారు. టీమ్ విభాగంలో 142 పాయింట్లు సాధించి 34వ స్థానం సాధించారు. మూడో స్థానం కోసం తుర్కియే ద్వయం తొల్గా టన్సర్, పెలిన్ కయాపై 34-33తో విజయం సాధించారు. అగ్రస్థానంలో నిలిచిన చైనా బంగారు పతకం గెలవగా, పోలాండ్ షూటర్లు సిల్వర్ సాధించారు. భారత్‌కు చెందిన శార్దూల్ విమాన్, కిర్తీ గుప్తాలు 137 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచారు.


# రూ.16 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, మే 12:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. అమెరికా చైనా వాణిజ్య చర్చలు, రష్యా ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలు ఇందుకు తోడయ్యాయి. దీంతో మన సూచీలు ఆకాశమే హద్దుగా పైకెగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకు పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. ఇన్వెస్టర్లు సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ సెన్సెక్స్ ఆరంభంలోనే 80,803.80 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవి చూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు కూడా 4 శాతం మేర రాణించాయి.



# అప్పుల్లో తమిళనాడు టాప్..

**న్యూఢిల్లీ, మే 12:** దేశంలోని రాష్ట్రాల్లో ఏటికేడు అప్పులు పెరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు భవిష్యత్తులో తమకు ఉపయోగపడేలా స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పనకు అప్పులను వాడుతున్నాయి. ఇంకొన్ని రాష్ట్రాల్లో వేతనాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు వంటి వాటికోసం వీటిని వినియోగిస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల్లో తమిళనాడు మొదటి స్థానంలో ఉందని ఇటీవల ఆర్‌బిఐ నివేదిక తెలిపింది. మధ్య మొత్తం తమిళనాడు రుణాలు రూ.1.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బలమైన ఆర్థిక వ్యూహం, వృద్ధి ఆధారిత పెట్టుబడుల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తూ తమిళనాడు రాష్ట్రం పెట్టుబడులను సమీకరిస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. గత కొన్నేళ్లుగా అప్పుల్లో తమిళనాడు నిలకడగా ముందంజలో ఉంది. సంవత్సరాలవారీగా అప్పులు వివరాలు ఇలా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.87,977 కోట్లు, 2022, 2023 ఆర్థిక సంవత్సరాల్లో రూ.87వేల కోట్లు, 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.13 లక్షల కోట్లు, 2025 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2024 నుంచి 2025 ఫిబ్రవరి వరకు రూ.1.01 లక్షల కోట్లు. తమిళనాడు తర్వాత 2025 ఆర్థిక సంవత్సరంలో మహారాష్ట్ర రూ.99వేల కోట్ల అప్పుతో రెండో స్థానంలో నిలిచింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026 ఆర్థిక సంవత్సరానికి మూలధన వ్యయంలో 22శాతం పెరుగుదలను రాష్ట్రం బడ్జెట్లో ప్రతిపాదించింది. ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థికవృద్ధికి బలమైన నిబద్ధతను సూచిస్తుంది. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన 28.7శాతంలోపు దాని డెట్-జిఎన్‌డిపి నిష్పత్తి 26.43శాతంగా ఉంది. ఇది ఆర్థిక స్థిరత్వం, సుస్థిరతను నిర్ధారిస్తుంది.





# భారత్ వృద్ధి 6.5శాతం: సిఐఐ

**న్యూఢిల్లీ, మే 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 6.5శాతం వృద్ధి చెందుతుందని పరిశ్రమల సంఘం సిఐఐ అంచనా వేసింది. భౌగోళిక రాజకీయ సమస్యల వల్ల కొంత ప్రభావం ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధిని కొనసాగగలదని కూడా సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి అన్నారు. పెరుగుతున్న వాణిజ్య సవాళ్ల నేపథ్యంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవ డానికి దేశం కీలక వాణిజ్య భాగస్వాములతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను కొనసాగించాలని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంధనం, రవాణా, లోహాలు, రసాయనాలు, ఆతిథ్యం వంటి రంగాలలో ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు పెట్టుబడులకు కొంత అవరోధం ఏర్పడవచ్చు. ఇది స్వల్పకాలమే, ఆ తర్వాత పరిస్థితులు సాధారణంగా మారతాయని సంజీవ్ పూరి వివరించారు. ఈ కారణంగా దేశ ఆర్థిక వృద్ధి అంచనాను 6.5శాతంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆర్‌బిఐ వడ్డీరేట్లు తగ్గించింది. ద్రవ్యోల్బణం క్రమంగా దిగివస్తోంది. తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితి పెంచింది. దీని వల్ల వినియోగం గణనీయంగా పెరుగుతుంది. దీనికి తోడు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రీమియం స్కూటర్లపై టివిఎస్ ఫోకస్!

**ముంబై, మే 12:** దేశీయ స్కూటర్ల మార్కెట్ అంతకంతకూ విస్తరిస్తోంది. ప్రస్తుతానికి 110, 125 సీసీ సెగ్మెంట్‌దే హవా. ఇందులో హోండా యాక్టివా, టీవీఎస్ జుపిటర్, సుజుకీ యాక్సెస్ వంటివి సత్తా చాటుతున్నాయి. తనదైన స్పోర్టీ లుక్‌తో టీవీఎస్‌కు చెందిన ఎన్‌టార్క్ కూడా కుర్రకారును ఆకట్టుకుంటోంది. మరోవైపు ప్రీమియం, పెర్ఫార్మెన్స్ స్కూటర్లకు ఆదరణ పెరుగుతోంది. దీనిపై టీవీఎస్ దృష్టి పెట్టింది. ఎన్‌టార్క్ రూపంలో 150 సీసీ సెగ్మెంట్‌లోకి ప్రవేశించాలని చూస్తోంది. ప్రస్తుతం ప్రీమియం స్కూటర్ల సెగ్మెంట్‌లో యమహా ఏరోక్స్ 155, హీరో మోటోకార్ప్ జూమ్ 160, ఆప్రిలియా 160 సీసీ మోడళ్లు అందు బాటులో ఉన్నాయి. యమహా మొత్తం సేల్స్‌లో ఏరోక్స్ 155వాటా 45 శాతం మాత్రమే. హీరో మోటోకార్ప్ మొత్తం అమ్మకాల్లో జూమ్ వాటా కూడా అంతంత మాత్రమే. కానీ, కుర్రకారు అంచనాలు పెరుగుతున్నాయి. తదనుగుణంగా ప్రీమియం స్కూటర్లకు డిమాండ్ పెరగబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా ఎన్‌టార్క్‌ను 150 సీసీలో తీసుకొచ్చేందుకు సన్నద్ధం అవుతోంది.



# 32 విమానాశ్రయాలు ఓపెన్

**న్యూఢిల్లీ, మే 12:** భారత్‌పాక్ నడుమ ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 32 విమానాశ్రయాలను మే 15 వరకు మూసివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తొలగిపోవడంతో విమానాశ్రయాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. తొలుత ఈనెల 15 వరకు వాటిని మూసి వేయాలని భావించినప్పటికీ పరిస్థితులు మెరుగుపడటంతో వాటిని తెరిచినట్లు అధికారులు వెల్లడించారు. పౌర విమానయాన కార్యకలాపాలు వెంటనే అందుబాటులోకి వస్తాయని.. ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విమానాల సేవలు, వివరాలకు సంబంధించిన ఇతర విషయాలు తెలుసుకోవడానికి ప్రయాణికులు ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్‌లను పర్యవేక్షించాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సూచించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని వివిధ ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో సరిహద్దులకు దగ్గరగా ఉన్న దాడులు జరిగేందుకు అవకాశమున్న చండీగఢ్, శ్రీనగర్, అమృత్‌సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పటియాలా, శిమ్లా, ధర్మశాల, భఠిండా, జైసల్మేర్, జోధ్‌పుర్, లేహ్, బికనేర్, పఠాన్‌కోట్, జమ్మూ, జామ్‌నగర్, రాజ్‌కోట్, భుజ్ తదితర విమానాశ్రయాలను మూసివేస్తున్నట్లు పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. ఇటీవల ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో సరిహద్దు ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో ఈ సేవలను తిరిగి పునరుద్ధరించింది.



# వాణిజ్యం

## టారిఫ్ వార్‌కు విరామం..

**వాషింగ్టన్, మే 12:** పరస్పర ప్రతీకార సుంకాల ప్రకటనలతో ప్రపంచ దేశాలకు, స్టాక్ మార్కెట్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన అమెరికా, చైనా ఓ అవగాహనకు వచ్చాయి. పోటాపోటీగా విధించుకున్న టారిఫ్‌లను తాత్కాలికంగా తగ్గించేందుకు నిర్ణయించాయి. ఇరుదేశాలు 90 రోజుల పాటు తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గించుకుంటాయని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన వాణిజ్య చర్చల్లో భాగంగా ఈ నిర్ణయం వెలువడింది. వివిధ భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రతిగా ఆ దేశం కూడా టారిఫ్ వార్‌కు దిగింది. దీంతో ట్రంప్ చైనా ఉత్పత్తులపై అమెరికా తన టారిఫ్‌లను 145 శాతానికి పెంచగా.. చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. ఆర్థిక మాంద్యం భయాలు తలెత్తాయి. ఈ క్రమంలో అమెరికా, చైనా ప్రతినిధులు స్విట్జర్లాండ్ వేదికగా జరిపిన వాణిజ్య చర్చల్లో టారిఫ్‌లను తాత్కాలికంగా వాయిదా వేసేందుకు నిర్ణయించారు. ఇందులోభాగంగా అమెరికా దిగుమతులపై చైనా తన సుంకాలను 115 శాతం అంటే 125 శాతం నుంచి 10 శాతానికి తగ్గించనుంది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా తన సుంకాలను 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గిస్తుంది. 90 రోజుల పాటు ఈ టారిఫ్‌లు అమల్లో ఉండేలా ఇరుదేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.